




# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

PEN POWER TELUGU DAILY

ప్రశ్నించడం మన హక్కు



సంపుటి : 11 సంచిక : 234 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం గురువారం 1 మే 2025 వెల : 5/-రూ॥

VOLUME :11 ISSUE : 234 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM THU 1 MAY 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Visakhapatnam, Kakinada, Circulated by Srikakulam, Vizianagaram, Eluru, Vijayawada, Guntur, Prakasam, Nelloru, Chittur, YSR Kadapa, Kurnool, Anantapur


## కాంక్రీట్ గోడ కట్టాల్సిన చోట

# తూతూమంత్రంగా కట్టారు

### సింహాచలం బాధితులకు జగన్ పరామర్శ, సర్కారుపై ధ్వజం

- సింహాచలంలో గోడ కూలిన ఘటనపై మాజీ సీఎం జగన్ స్పందన
- ప్రభుత్వ నిర్లక్ష్యం, నాణ్యతలేని నిర్మాణం వల్లే దుర్ఘటన అని ఆరోపణ
- బాధిత కుటుంబాలకు పరామర్శ
- రూ. 25 లక్షల పరిహారం సరిపోదని, పెంచాలని డిమాండ్
- గత ఘటనలను ప్రస్తావిస్తూ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు




**పెన్ పవర్ డెస్క్:**సింహాచలంలో జరిగిన ప్రమాదంపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. బుధవారం ఆయన విశాఖపట్నం జిల్లా సింహాచలంలో గోడ కూలి మరణిం చిన వారి కుటుంబాలను పరామర్శించారు. ఈ సందర్భం గా ప్రస్తుత ప్రభుత్వ తీరుపై, ముఖ్యంగా చందనోత్సవం ఏర్పాట్లపై ఆయన తీవ్ర విమర్శలు గుప్పించారు. పర్యటన అనంతరం మీడియాతో మాట్లాడిన జగన్, ఈ దురదృష్టకర సంఘటనలో ఏడుగురు ప్రాణాలు కోల్పోవ డం, అందులోనూ ఒకే కుటుంబానికి చెందిన నలుగురు ఉండటం అత్యంత బాధాకరమని అన్నారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. లక్షలాది మంది భక్తులు వస్తారని తెలిసినా, ప్రభుత్వం చందనోత్సవానికి కనీస ఏర్పాట్లు చేయడంలో విఫలమైందని, భక్తులకు సౌకర్యాలు కూడా కల్పించలేదని ఆయన ఆరోపించారు. ప్రమాదానికి కారణమైన గోడ నిర్మాణంపై జగన్ పలు ప్రశ్నలు లేవనెత్తారు. కేవలం ఆరు రోజుల క్రితం నిర్మాణం ప్రారంభించి, రెండు రోజుల క్రితమే పూర్తి చేసిన పది అడుగుల ఎత్తు, డెబ్బై అడుగుల పొడవున్న ఈ గోడ నిర్మాణానికి కనీసం టెండర్లు కూడా పిలవలేదని ఆరోపించారు. కాంక్రీట్‌తో నిర్మించాల్సిన గోడను ఫ్లైయాష్ ఇటుకలతో నాణ్యత లేకుండా కట్టారని విమర్శించారు. వర్షం పడుతుందని తెలిసి కూడా, కొత్తగా కట్టిన ఆ గోడ పక్కనే క్యూలైన్లు ఏర్పాటు చేయడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని అన్నారు. "చందనోత్సవం ఎప్పుడు జరుగుతుందో ప్రభుత్వానికి తెలియదా? తెలిసి కూడా ఎందుకు ముందస్తు జాగ్రత్తలు తీసుకోలేదు? " అని జగన్ ప్రశ్నించారు. చంద్రబాబు ప్రభుత్వ హయాంలో ఆలయాల్లో ఇలాంటి దారుణాలు జరగడం దురదృష్టకరమని జగన్ వ్యాఖ్యానించారు. గతంలో తిరుపతిలో వైకుంఠ ఏకాదశి నాడు జరిగిన తోపులాటలో ఆరుగురు మరణించారని, తిరుమల లడ్డూ ప్రసాదంపై రాజకీయ లబ్ధి కోసం తప్పుడు ప్రచారం చేశారని, గోశాలలో గోవులు మరణించాయని, కాశినాయన గుడిని కూల్చివేశారని, శ్రీకూర్మం ఆలయంలో తాబేళ్లు మృతి చెందాయని, గోదావరి పుష్కరాల్లో 29 మంది మరణించారని ఆయన గుర్తు చేశారు. ఇన్ని సంఘటనలు జరుగుతున్నా బాధ్యులపై చర్యలు తీసుకోవడం లేదని, ఎందుకంటే అన్నింటిలోనూ చంద్రబాబు పాత్ర ఉందని, అందుకే ప్రజల దృష్టి మరల్చే రాజకీయాలు చేస్తున్నారని జగన్ ఆరోపించారు. ఈ ఘటనలో కూడా తమపై నిందలు వేసే ప్రయత్నం చేశారని, కానీ గోడ తమ హయాంలో కాకుండా రెండు రోజుల క్రితమే కట్టిందని తేలిపోయిందని అన్నారు. ప్రభుత్వం ప్రకటించిన రూ. 25 లక్షల పరిహారం సరిపోదని, అది కూడా తాను వస్తున్నానని తెలిసి మొక్కుబడిగా ప్రకటించారని జగన్ విమర్శించారు. ప్రభుత్వ తప్పిదం స్పష్టంగా కనిపిస్తున్నందున పరిహారాన్ని

వివరాలు 2లో..

## అమరావతి పునఃప్రారంభానికి ప్రధాని మోదీ శంకుస్థాపన

- మే 2న జరిగే ఈ కార్యక్రమానికి అందరూ తరలి రావాలని సీఎం పిలుపు
- పోలవరం ప్రాజెక్టును 2027 నాటికి పూర్తి చేస్తామన్న చంద్రబాబునాయుడు
- టీడీపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, నేతలు, బూత్‌స్థాయి కార్యకర్తలతో టెలీకాన్ఫరెన్స్



**పెన్ పవర్ డెస్క్:**ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణ పనుల పునఃప్రారంభానికి ముహూర్తం ఖరారైంది. మే 2వ తేదీన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అమరావతిలో పర్యటించి రూ. 49,040 కోట్ల విలువైన పనులకు శంకుస్థాపన చేయనున్నారని ముఖ్యమంత్రి తెలిపారు. ఈ కార్యక్రమానికి టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. టీడీపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, నేతలు, బూత్‌స్థాయి కార్యకర్తలతో ముఖ్యమంత్రి టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్రంలో డీఆర్డీవో, డీపీఐఐటీ, ఎన్‌హెచ్ఏఐ, రైల్వేలకు సంబంధించిన మరో రూ. 57,962 కోట్ల విలువైన ప్రాజెక్టులకు కూడా ప్రధాని శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తారని సీఎం వివరించారు. గత ప్రభుత్వంలో విధ్వంసానికి గురైన రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తామని ఇచ్చిన హామీ మేరకు, ప్రజలు కూటమికి అఖండ విజయాన్ని అందించారని గుర్తుచేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో పది నెలల్లోనే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామన్నారు.

వివరాలు 2లో..

### దేవినేని కుమారుడి వివాహం..

## హాజరైన తెలంగాణ సీఎం, మంత్రి లోకేశ్, ప్రముఖులు



**పెన్ పవర్ డెస్క్:**టీడీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు కుమారుడు నిహార్ పెళ్లి వేడుక అంగరంగ వైభవంగా జరిగింది. కంకిపాడులో జరిగిన ఈ వివాహ వేడుకకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి నారా లోకేశ్, నారా భువనేశ్వరి, మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు,

వివరాలు 2లో..

## చంద్రబాబు ఎప్పుడు అధికారంలోకి వచ్చిన ప్రజలకి మరణాలు తప్పవు

- చంద్రబాబుపై మరోసారి విమర్శలు గుప్పించిన లక్ష్మీపార్వతి
- దేవుడి పేరుతో అన్యాయాలు చేస్తున్నారని లక్ష్మీపార్వతి మండిపాటు
- సింహాచలం ఘటన బాధాకరమని వ్యాఖ్య
- బాధితులకు కోటి చెప్పున పరిహారం ఇవ్వాలని డిమాండ్



**పెన్ పవర్ డెస్క్:**సింహాచలం దేవస్థానంలో జరిగిన ఘటన అత్యంత బాధాకరమని, దేవుడి పేరుతో జరుగుతున్న పరిణామాలు చూస్తుంటే కొందరి పాపాలు పరాకాష్టకు చేరుకున్నా యనిపిస్తోందని వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి లక్ష్మీపార్వతి వ్యాఖ్యానించారు. తాడేపల్లిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. చంద్రబాబు ఎప్పుడు అధికారంలోకి వచ్చినా ఇలాంటి అపశృతులు, బాధాకర సంఘటనలు చోటుచేసుకుంటున్నాయని ఆమె అన్నారు. చంద్రబాబు తనను తాను

వివరాలు 2లో..

## పవన్ కల్యాణ్ ఇప్పుడు ప్రాయశ్చిత్త దీక్ష చేయాలి




- సింహాచలం ఆలయం వద్ద ఏడుగురి మృతి ప్రభుత్వ వైఫల్యమేనన్న వెల్లంపల్లి
- చందనోత్సవ ఏర్పాట్లపై నిర్లక్ష్యం వహించారని మండిపాటు
- మంత్రులు అక్కడే ఉన్నా ఏర్పాట్లను పట్టించుకోలేదని విమర్శ

**పెన్ పవర్ డెస్క్:**సింహాచలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి చందనోత్సవంలో గోడ కూలి ఏడుగురు భక్తులు మరణించడం ప్రభుత్వ వైఫల్యం వల్లే జరిగిందని వైసీపీ నేత, మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ ఆరోపించారు. హైదరాబాద్‌లోని తన నివాసంలో మీడియాతో మాట్లాడిన ఆయన,

వివరాలు 2లో..

## నేను చావాలని కొంతమంది కోరుకుంటున్నారు: జనసేన ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్

- నేను చనిపోవాలని నాతో పాటు ఉంటున్న కొందరు నాయకులు కోరుకుంటున్నారు: జనసేన ఎమ్మెల్యే బొలిశెట్టి సంచలన వ్యాఖ్యలు
- నేను పోతే ఉపఎన్నిక వస్తుందని ఆశపడుతున్నారని బొలిశెట్టి మండిపాటు
- కూటమిలోని మూడు పార్టీలు ఇచ్చిన మ్యాండేట్ తోనే తాను గెలిచానని వ్యాఖ్య
- టీడీపీలో తాను ఏ ఒక్కరిని ఇబ్బంది పెట్టలేదన్న జనసేన ఎమ్మెల్యే



**పెన్ పవర్ డెస్క్:**జనసేన ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను చనిపోవాలని కొంతమంది కోరుకుంటున్నారని అన్నారు. తాను చనిపోతే బాగుండని.. తనతో ఉన్నవాళ్లే కోరుకుంటున్నారని అన్నారు బొలిశెట్టి. ఉపఎన్నికలు వస్తే కొంతమంది ఎమ్మెల్యే కావాలని అనుకుంటున్నారని అన్నారు. తాను చనిపోయాక ఎమ్మెల్యే కావాలని అనుకుంటే పర్లేదు కానీ.. బతికుండగానే చనిపోవాలని కోరుకోవడం ఏంటని

వివరాలు 2లో..

## ఏపీసీసీ కార్యాలయంపై కోడిగుడ్లతో దాడి... షర్మిలకు వ్యతిరేకంగా నినాదాలు

- పహల్గామ్ ఉగ్రదాడి అనంతరం మోదీపై షర్మిల విమర్శలు
- విజయవాడలోని కాంగ్రెస్ కార్యాలయం ముట్టడికి బీజేపీ శ్రేణుల యత్నం
- బీజేపీ, కాంగ్రెస్ శ్రేణుల మధ్య వాగ్వాదం



**పెన్ పవర్ డెస్క్:**విజయవాడలోని కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయం వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఇటీవల జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడి ఘటనపై కేంద్ర ప్రభుత్వాన్ని, ప్రధానమంత్రి

వివరాలు 2లో..

## గోడ కూలుతుందని ఎవరూ అనుకోలేదు... బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటాం



- సింహాచలం ఆలయం వద్ద గోడకూలి ఏడుగురి మృతి
- తాము దర్శనం చేసుకుని వచ్చాక గోడ కూలిన ప్రమాదం గురించి తెలిసిందన్న అనిత
- అర్ధరాత్రి వర్షం పడుతున్న సమయంలో కూడా తాము ఇక్కడే ఉన్నామని వెల్లడి

వివరాలు 2లో..

**పెన్ పవర్ డెస్క్:**సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి వారి చందనోత్సవం సందర్భంగా తీవ్ర విషాదం చోటుచేసుకుంది. ఆలయ ప్రాంగణంలో గోడ కూలిన దుర్ఘటనలో ఏడుగురు భక్తులు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా స్పందించింది. హోంమంత్రి వంగలపూడి

## హైదరాబాద్ లో మిస్ వరల్డ్ పోటీలు... స్త్రీ జన్మను అపవిత్రం చేయొద్దన్న సీపీఐ నారాయణ

- హైదరాబాద్‌లో అందాల పోటీల నిర్వహణపై నారాయణ మండిపాటు
- స్త్రీ జాతిని అవమానిస్తున్నారని ఆగ్రహం
- మహిళల స్వయం ఉపాధిని ప్రోత్సహించాలని ప్రభుత్వానికి సూచన

**పెన్ పవర్ డెస్క్:**తెలంగాణ ప్రభుత్వం హైదరాబాద్‌లో అందాల పోటీలు నిర్వహించనుండటంపై సీపీఐ నేత నారాయణ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. తిరుపతి జిల్లా గూడూరులో తన మేనకోడలికి చెందిన ఓ వాణిజ్య సంస్థ ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఆయన, ఈ విషయంపై మాట్లాడుతూ ముఖ్యమంత్రి



వివరాలు 2లో..

## జనాభా లెక్కల్లోనే

# కులగణన

### కేంద్రం సంచలన నిర్ణయం..

- కులగణనపై కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం
- వచ్చే జనాభా లెక్కల్లో కులగణన చేయాలని కేంద్రం నిర్ణయం
- కేంద్ర కేబినెట్ భేటీ అనంతరం ప్రకటన
- వివరాలు వెల్లడించిన మంత్రి అశ్వినీ వైష్ణవ్
- కాంగ్రెస్ సర్వేల్లో పారదర్శకత లోపించిందని విమర్శ




వివరాలు 2లో..

# ఎడిటర్ వ్యూ

# అయ్యయ్యో అప్పన్న మమ్మల్ని క్షమించు

## సింహాచలం గోడ కూలిన ఘటన

## భక్తి మార్గంలో భద్రతా విఫలం!

## వివరణాత్మక విశ్లేషణ -ప్రత్యేక నివేదిక

**ఘటన నేపథ్యం:**

శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి చందనోత్సవం విశాఖపట్నం జిల్లా సింహాచల క్షేత్రంలో అత్యంత భక్తిశ్రద్ధలతో జరిగే ప్రధాన ఉత్సవం. వేలాది మంది భక్తులు ఈ ప్రత్యేక సందర్భంలో స్వామివారి నిజరూప దర్శనం కోసం వస్తారు. ప్రతి సంవత్సరం భద్రతా ఏర్పాట్లు, క్యూలైన్లు, తాత్కాలిక షెడ్లు ఏర్పాటవుతాయి. కానీ ఈ ఏడాది ఘోరమైన ప్రమాదం చోటు చేసుకుంది. మంగళవారం అర్ధరాత్రి సమయంలో క్యూలైన్‌పై ఉన్న సిమెంట్ గోడ కూలి ఎనిమిది మంది భక్తులు ప్రాణాలు కోల్పోగా, పలువురు గాయపడ్డారు.

**వర్షం మాత్రమే కారణమా?**

అధికారులు వర్షం కారణంగా గోడ కూలిందని తెలిపారు. అయితే ఇది వాస్తవిక స్పష్టతను ఇవ్వని వివరణ. ఓ ఆలయం వద్ద వేలాది మంది సమకూరే సందర్భంలో, తాత్కాలిక నిర్మాణాలపై గట్టి పర్యవేక్షణ ఉండాలి. గోడ కూలిన ప్రాంతం షాపింగ్ కాంప్లెక్స్ సమీపంలోని రూ.300 టికెట్ క్యూలైన్. ఇది అర్ధరాత్రి కురిసిన వర్షానికి ఎందుకు తట్టుకోలేకపోయింది? నిర్మాణ నాణ్యతపై అనుమానాలు నెలకొన్నాయి. ఈ గోడలు తాత్కాలిక నిర్మాణమా? లేక శాశ్వత భద్రతా గోడలుగా రూపొందించబడిందా? దీనిపై ఇప్పటికీ స్పష్టత లేదు.

**భద్రతా విభాగాల మధ్య సమన్వయం లోపించిందా?**

ఈ తరహా ఉత్సవాల సమయంలో ఆర్టీసీ, పోలీస్, ఫైర్ సర్వీస్, వైద్య, దేవాదాయ శాఖల మధ్య సమన్వయం అత్యవసరం. కానీ ఈ ఘటనలో స్పష్టంగా కనిపించిందేమంటే ః సమన్వయ లోపం. ముందు జాగ్రత్త చర్యలు తీసుకోకుండా, భారీ వర్ష సూచనలు ఉన్నప్పటికీ అనేక విభాగాలు నిర్లక్ష్యంగా వ్యవహరించాయని విమర్శలు వస్తున్నాయి. క్యూలైన్లు భద్రంగా ఉన్నాయా? తాత్కాలిక షెడ్లు నీరు మింగేలా ఉన్నాయా? దీనిపై ముందస్తు తనిఖీలు జరిగాయా? అన్నదిపై స్పష్టత లేదంటే, అది యంత్రాంగ వైఫల్యం అని స్పష్టమవుతుంది.

**నిర్మాణాల వెనుక రాజకీయ ప్రాబల్యం?**

ఈ ఘటనలో మరొక కీలక కోణం ః నిర్మాణాల నాణ్యత. ఆలయ పరిసరాల్లోని సదుపాయాల పనులు టెండర్లు, కాంట్రాక్టుల ఆధారంగా జరిగే సమయం. రాజకీయ మద్దతుతో కొన్ని కంపెనీలు నిబంధనలకు విరుద్ధంగా పనులు చేపడుతున్నాయన్న ఆరోపణలు ఉన్నాయి. ఈ గోడ నిర్మాణం ఎప్పుడు జరిగిందో, ఎవరిచ్చిన టెండర్‌లో జరిగిందో.... ఇప్పటిదాకా అధికార నివేదికల్లో స్పష్టంగా వెల్లడించలేదు. దీనిపై స్వతంత్ర విచారణ జరగాల్సిన అవసరం ఉంది.

**ప్రభుత్వ చర్యలు - స్పందన సరిపోతుందా?**

హోంమంత్రి వంగలపూడి అనిత, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్పందిస్తూ సంఘటనను విచారించారు. బాధిత కుటుంబాలకు సానుభూతి తెలియజేశారు. కానీ కేవలం స్పందన సరిపోదు. దీన్ని దృష్టిలో పెట్టుకొని:

అన్ని పుణ్యక్షేత్రాలలో భద్రతా ప్రణాళికలపై సమీక్ష అవసరం

తాత్కాలిక నిర్మాణాలపై నాణ్యత తనిఖీలు తప్పనిసరి చేయాలి..

భద్రతా ప్రమాణాలు పాటించని కాంట్రాక్టర్లపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలి

ఉత్సవాల ముందు పబ్లిక్ సేఫ్టీ ఆడిట్ విధిగా అమలు చేయాలి

**సింహాచలం దుర్ఘటన - భక్తి మీద భారం వేసిన నిస్సహాయత :**

ఈ ఘటన మనకు తేటతెల్లం చేసిన నిజం ఏమిటంటే ః భక్తుల శ్రద్ధకు పాలకులు, అధికారులు తగిన గౌరవం ఇవ్వడం లేదు. ఆధ్యాత్మిక కార్యక్రమాల పేరుతో భారీ సమాహారాలు జరుగుతున్నా, భద్రత విషయంలో నిర్లక్ష్యం ప్రాణాల నష్టానికి దారితీస్తోంది. ప్రతి భక్తుడి జీవితం విలువైనది. ఒక్క అపశ్రుతి సమస్త ఉత్సవం దుఃఖకరంగా మిగలేలా చేస్తుంది.

**చివరిగా :** సింహాచలం ఘటన అత్యంత దురదృష్టకరం. కానీ ఇది ఒక హెచ్చరిక. ఇప్పుడు అయినా ప్రభుత్వ యంత్రాంగం నిద్రలేచి, భద్రతా వ్యవస్థను పునఃపరిశీలించాలి. ప్రాణనష్టం జరిగిన తర్వాత స్పందించడంకంటే, ప్రాణాలు పోకుండా ముందే చర్యలు తీసుకోవడమే నిజమైన పాలన పరిపక్వతకు అద్దం పడుతుంది.

## గోడ కూలుతుందని ఎవరూ అనుకోలేదు... బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటాం

- మొదటి పేజీ తరువాయి

అనిత స్వయంగా సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలను పర్యవేక్షించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉన్నతస్థాయి విచారణకు ఆదేశించడంతో పాటు మృతుల కుటుంబాలకు భారీ పరిహారాన్ని ప్రకటించారు. సహాయక చర్యలను దగ్గరుండి పర్యవేక్షించిన అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు. ఈ దురదృష్టకర సంఘటనలో ఏడుగురు మరణించారని, వారిలో నలుగురు పురుషులు, ముగ్గురు మహిళలు ఉన్నారని ఆమె తెలిపారు. గాయపడిన వారికి మెరుగైన వైద్య చికిత్స అందించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. చందనోత్సవానికి భక్తులు భారీ సంఖ్యలో వస్తారని ముందుగానే అంచనా వేసి, అందుకు తగిన ఏర్పాట్లు చేశామని, తాను కూడా రెండు రోజుల క్రితం ఏర్పాట్లను పరిశీలించానని అనిత చెప్పారు. "ఇది ఊహించని ఘటన. గోడ కూలుతుందని ఎవరూ ఊహించలేదు. అర్ధరాత్రి వర్షం పడుతున్న సమయంలో మేం కూడా ఇక్కడే ఉన్నాం, దర్శనం చేసుకుని బయటకు వచ్చాక ప్రమాదం గురించి తెలిసింది. వెంటనే ఇక్కడికి చేరుకుని సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నాం. సహాయక చర్యల్లో ఎలాంటి జాప్యం జరగలేదు" అని తెలిపారు. గోడ కూలిన ఘటనకు దారితీసిన కారణాలపై సమగ్ర విచారణ జరుపుతామని హోంమంత్రి స్పష్టం చేశారు. కూలిన గోడ నిర్మాణం ఎప్పుడు జరిగింది? కాంట్రాక్టర్ ఎవరు? నిర్మాణంలో నాణ్యత లోపాలున్నాయా? అనే కోణాల్లో దర్యాప్తు ఉంటుందన్నారు. ఈ ఘటనను ప్రభుత్వం చాలా సీరియస్‌గా తీసుకుందని, విచారణలో బాధ్యులుగా తేలిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు. మరోవైపు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సింహాచలం ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తక్షణమే అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించి పరిస్థితిని సమీక్షించారు. గోడ కూలిన ఘటనపై లోతైన విచారణ జరిపేందుకు ముగ్గురు సభ్యులతో కూడిన కమిటీని ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మృతుల కుటుంబాలకు ముఖ్యమంత్రి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మరణించిన వారి కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ. 25 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా అందించాలని ప్రకటించారు. ప్రమాదంలో గాయపడిన వారికి రూ. 3 లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందించాలని ఆదేశించారు. అంతేకాకుండా, బాధితుల కుటుంబాల్లో అర్హులైన వారికి దేవాదాయ శాఖ పరిధిలోని ఆలయాల్లో ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో ఉద్యోగావకాశాలు కల్పించాలని సీఎం చంద్రబాబు అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వం బాధితులకు అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు.

# కార్మిక హక్కుల కోసం సాగిన పోరాట ఫలితం: మే డే

**2025 నాటి థీమ్: "సురక్షితమైన, ఆరోగ్యకరమైన పనికి అనుకూల వాతావరణం"**

మే 1, అంతర్జాతీయ కార్మిక దినోత్సవం, ప్రపంచవ్యాప్తంగా కార్మికుల పోరాటాలను, విజయాలను, మరియు వారి హక్కుల సాధనకు జరిగిన ఉద్యమాలను స్మరించుకునే ప్రత్యేకమైన రోజు. ఈ ఏడాది థీమ్, డిజిటలైజేషన్ మరియు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) వంటి ఆధునిక సాంకేతికతల ప్రభావాన్ని, పని ప్రదేశాల్లో భద్రత మరియు ఆరోగ్యంపై విశ్లేషిస్తుంది.

**మే డే చరిత్ర - పోరాటం నుండి గుర్తింపు వరకు:**

1886 మే 1న అమెరికాలో కార్మికులు ఎనిమిది గంటల పని దినం కోసం పెద్ద ఎత్తున ఉద్యమం చేపట్టారు. చికాగోలోని 'హేమార్కెట్ స్క్వేర్' లో జరిగిన నిరసన హింసాత్మకంగా మారి పలువురు కార్మికులు ప్రాణాలు కోల్పోయారు. ఈ సంఘటన ఆధారంగా 1889లో అంతర్జాతీయ సోషలిస్టు కాన్ఫరెన్స్, మే 1న 'అంతర్జాతీయ కార్మిక దినోత్సవం'గా ప్రకటించింది.

**అంతు లేని శ్రమదోపిడి నుంచి ఐక్యతకు**

పారిశ్రామిక విప్లవం అనంతరం కార్మికుల జీవితాలు శ్రమభారంతో నిండిపోయాయి. వారు అతి తక్కువ వేతనానికి అత్యధిక పనివేళలు నిర్వహించాల్సిన పరిస్థితిలోకి నెట్టివేయబడ్డారు."మహిళలు, పిల్లలు" దోపిడీకి గురయ్యారు. ఆరోగ్యానికి హానికరమైన పరిస్థితుల్లో, తక్కువ వేతనాలకు ఎక్కువ గంటల పని చేయాల్సి వచ్చేది. 1845లో 16 గంటల పని గంటలను 10కి తగ్గించాలన్న డిమాండ్‌తో మహిళా కార్మికులు మొదటి సమ్మె చేపట్టారు. ఈ దశలో న్యూయార్క్ 1857లో బట్టల మిల్లుల్లో పనిచేసే మహిళలు సమ్మె చేసి విజయాన్ని సాధించారు. 1908లో, 15 వేలమంది మహిళలు సమాన వేతనం, తక్కువ పనిగంటలు, ఓటుహక్కు కోసం ప్రదర్శన చేపట్టారు. ఇది 1911లో మొదటి అంతర్జాతీయ మహిళా దినోత్సవానికి దారి తీసింది.

**అంతర్జాతీయ ఐక్యత - వర్కింగ్ మెన్స్ అసోసియేషన్:**

1864లో లండన్‌లో కార్మిక ప్రతినిధులు 'ఇంటర్నేషనల్ వర్కింగ్ మెన్స్ అసోసియేషన్'ను స్థాపించారు. కార్ల్ మార్క్స్ నేతృత్వంలోని ఈ సంఘం కార్మికుల హక్కులకు అంతర్జాతీయ స్థాయిలో వేదికగా మారింది.

**భారతదేశంలో మే డే ప్రవేశం**

భారతదేశంలో మే డేకు ప్రాముఖ్యత 1923లో మొదలైంది. అప్పటి నుంచి కార్మిక సంఘాలు, వామపక్ష పార్టీలు ఈ దినాన్ని ఉద్యమాల వేదికగా ఉపయోగించుకుంటున్నాయి. ట్రేడ్ యూనియన్ల పోరాటాలు ప్రధానంగా వేతనాల పెంపు, పని పరిస్థితుల మెరుగుదల, హక్కుల కోసం సాగుతూనే ఉన్నాయి.

భారతదేశంలో ఈ దినోత్సవం 1923లో చెన్నైలో మొదటిసారిగా జరుపబడింది.

**భారతదేశంలో అంబేద్కర్ పాత్ర:**

డా. బి.ఆర్. అంబేద్కర్ 1936లో కార్మికుల కోసమే ప్రత్యేకంగా 'ఇండిపెండెంట్ లేబర్ పార్టీ' స్థాపించారు. ఈ పార్టీ 1937లో జరిగిన ఎన్నికల్లో 14 స్థానాల్లో విజయం సాధించి కార్మికుల సమస్యలపై విస్తృతంగా పోరాటం చేసింది.




**పనిగంటలు ఎందుకు తగ్గించారంటే:**

1942 నవంబర్ 27న, ఢిల్లీలో తన అధ్యక్షతన నిర్వహించిన నాలుగో భారత కార్మిక సదస్సులో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తొలిసారి పనిగంటలను 12 నుంచి 8కి తగ్గించాలని ప్రతిపాదించారు. ఈ అంశం మీద 1945 నవంబర్ 27, 28 తేదీల్లో జరిగిన ఏడవ కార్మిక సదస్సులో సమగ్రంగా చర్చించగా, వారానికి 48 గంటల పని విధానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించారు.

ఈ సదస్సులో కేంద్ర, ప్రొవిన్షియల్ ప్రభుత్వాలు, యాజమాన్య సంఘాలు, కార్మిక సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. అధిక పనిగంటలు కార్మికుల వ్యక్తిగత జీవితానికి తీవ్రమైన భారం కలిగిస్తున్నాయని, శారీరక, మానసిక శ్రమ పెరుగుతోందని కార్మిక శాఖ తమ మెమోరాండంలో స్పష్టంచేసింది. వ్యక్తిగత అభివృద్ధికి, కుటుంబ జీవనానికి అవసరమైన సమయాన్ని కార్మికులకు కల్పించాల్సిన అవసరాన్ని హైలైట్ చేశారు.

రెండో ప్రపంచ యుద్ధ సమయంలో కార్మికులు తీవ్రమైన ఒత్తిడికి లోనైన నేపథ్యంలో, వారి శ్రామిక హక్కులను పరిరక్షించేందుకు ఇదే సరైన సమయమని భావించారు. తక్కువ పనిగంటల అమలుతో ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయని సూచించారు. పనిగంటలు తగ్గించినా, వేతనాల్లో తగ్గింపులు చేయరాదని, అంతేగాక డి.ఏ. (దినసరి భత్యం) కూడా ధరల తగ్గదల జరిగితే తప్ప తగ్గించరాదని మెమోరాండంలో స్పష్టం చేశారు.

**పని హక్కుల ఫ్రేమ్‌వర్క్‌లో ఐఎల్ఓ పాత్ర:**

కార్మికుల హక్కులు, భద్రత, ఆరోగ్యం, శ్రేయస్సు పరిరక్షణకు అంతర్జాతీయ స్థాయిలో మార్గదర్శకుడిగా వ్యవహరిస్తున్న సంస్థగా అంతర్జాతీయ కార్మిక సంస్థ (ఐఎల్ఓ ) నిలుస్తోంది. ఈ సంస్థ ప్రాథమికంగా సమానత్వం, స్వచ్ఛంద సమాఖ్య స్వేచ్ఛ, శ్రామిక హింస నుండి రక్షణ వంటి మూల సూత్రాల ఆధారంగా పని హక్కుల ఫ్రేమ్‌వర్క్‌ను నిర్మిస్తోంది.

గత ఏడాది జూన్ 2024లో జరిగిన అంతర్జాతీయ కార్మిక సదస్సు లో, ఐఎల్ఓ తన ప్రాథమిక పనినీతి సూత్రాల్లో కీలకమైన అంశాన్ని చేర్చింది "సురక్షితమైన మరియు ఆరోగ్యకరమైన పని వాతావరణం". ఈ నిర్ణయం ప్రపంచవ్యాప్తంగా కార్మిక హక్కులకు గణనీయమైన మైలురాయిగా నిలిచింది.

ఈ పరిణామం ద్వారా, పనివాతావరణం తగిన రక్షణ కల్పించేది కాకుండా, అది ఉద్యోగుల ఆరోగ్యాన్ని, మానసిక స్థితిని కూడా ప్రభావితం చేస్తుందని ఐఎల్ఓ స్పష్టంచేసింది. శ్రమపై ఆధారపడి ఉండే రంగాలలో ముఖ్యంగా నిర్మాణం, మైనింగ్, వ్యవసాయం వంటి విభాగాలలో ఈ ప్రమాణాలను మరింత కఠినంగా అమలు చేయాల్సిన అవసరం ఉన్నట్లు సూచించింది.

ఈ నేపథ్యంలో, 2025 మే డే థీమ్ "సురక్షితమైన, ఆరోగ్యకరమైన పనికి అనుకూల వాతావరణం" ఐఎల్ఓ తీర్మానానికి అనుగుణంగా, ప్రపంచవ్యాప్తంగా కార్మికుల సంక్షేమానికి, హక్కుల పరిరక్షణకు మరింత దృష్టిని తీసుకువచ్చింది.

**2025 థీమ్ డిజిటలైజేషన్ %ం% ఏఐప్రభావం:**

ఈ ఏడాది ఐఎల్ఓ (ఇంటర్నేషనల్ లేబర్ ఆర్గనైజేషన్) థీమ్: "సురక్షితమైన, ఆరోగ్యకరమైన పని వాతావరణం". ఇందులో డిజిటలైజేషన్, ఏఐ, రోబోటిక్స్, అన్మ్యాన్డ్ ఏరియల్ వెహికల్స్ (యుఏవి లు) వంటి సాంకేతికతలు ఎలా పని ప్రదేశాల్లో భద్రత మరియు ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తున్నాయో విశ్లేషిస్తున్నారు. బిగ్ డేటా, స్మార్ట్ సిస్టమ్స్, మరియు ఆటోమేషన్ వలన ఉద్యోగుల పని పద్ధతులు మారుతున్నాయి. వీటిని సానుకూల దృక్పథంతో ఉపయోగిస్తే కార్మికులకు సురక్షితమైన పని వాతావరణాన్ని అందించవచ్చని భావిస్తున్నారు.

**భవిష్యత్ దిశ - ప్రభుత్వాల, యాజమాన్యాల బాధ్యత:**

విధానపరంగా, ప్రభుత్వాలు, యజమానులు, కార్మిక సంఘాలు కలిసి ఈ సాంకేతిక యుగంలో ఉద్యోగ భద్రత, ఆరోగ్య పరిరక్షణకు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది. మైనింగ్, నిర్మాణం, వ్యవసాయ రంగాల్లో మరింత దృష్టి అవసరం.

**మే డే ఒక రోజు కాదు, ఒక ఉద్యమం:**

ప్రపంచంలోని అనేక దేశాల్లో మే డే రోజున ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థలు మూసివేస్తారు. ర్యాలీలు, ప్రదర్శనలు, నిరసనలు నిర్వహిస్తారు. ఇది కేవలం సెలవు దినం కాదు - ఇది కార్మికుల హక్కుల చిహ్నం, వారి శ్రమకు గౌరవ సూచకం.



ప్రొఫెసర్ శ్రీగౌరి కోసూరి,
సవిత స్కూల్ ఆఫ్ లా,
సవిత యూనివర్సిటీ, చెన్నై

# అమరావతి పునఃప్రారంభానికి ప్రధాని మోదీ శంకుస్థాపన

- మొదటి పేజీ తరువాయి

పోలవరం ప్రాజెక్టును 2027 నాటికి పూర్తి చేస్తామని, విశాఖలో టీసీఎస్, వేగంగా నిర్మిస్తున్న భోగాపురం విమానాశ్రయం, శ్రీసిటీలో ఎల్జీ కంపెనీ రూ.5 వేల కోట్ల పెట్టుబడి వంటివి రాష్ట్ర అభివృద్ధికి దోహదపడతాయని సీఎం పేర్కొన్నారు. అన్ని ప్రాంతాల సమగ్రాభివృద్ధే ఎన్డీఏ లక్ష్యమని, స్వర్ణాంధ్ర విజన్-2047తో ముందుకు వెళ్తున్నామని తెలిపారు.

గత ప్రభుత్వం మూడు రాజధానుల పేరుతో అమరావతిని నిర్వీర్యం చేసిందని, రైతుల త్యాగాలను వృథా చేసిందని విమర్శించారు. ప్రపంచ బ్యాంకు, ఏడీబీల సహకారంతో, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా, ఇతర రాష్ట్రాల ప్రజలు తమ రాజధానుల గురించి గర్వంగా చెప్పుకున్నట్టే "మా అమరావతి" అని ప్రతి ఆంధ్రుడు గర్వపడేలా రాజధానిని నిర్మిస్తామని హామీ ఇచ్చారు. రాజధాని నిర్మాణం ద్వారా వచ్చే ఆదాయంతో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు చేపడతామన్నారు.

కార్యకర్తలే పార్టీకి మూలస్తంభాలని, వారిని అన్ని విధాలా గుర్తిస్తామని, నామినేటెడ్ పదవుల భర్తీ ప్రక్రియ కొనసాగుతోందని సీఎం భరోసా ఇచ్చారు. వచ్చే నెలలో అన్నదాత, తల్లికి వందనం పథకాలు ప్రారంభిస్తామని ప్రకటించారు.

**సింహాచలం ఘటనపై ముఖ్యమంత్రి దిగ్భ్రాంతి**

సింహాచలంలో ప్రహరీ గోడ కూలి ఏడుగురు భక్తులు మరణించడం అత్యంత బాధాకరమని ముఖ్యమంత్రి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తాను సంఘటనా స్థలానికి వెళ్లే భక్తుల దర్శనాలకు అంతరాయం కలుగుతుందని స్థానిక నేతలు సూచించడంతో అమరావతి నుంచే పరిస్థితిని సమీక్షించినట్లు తెలిపారు. మంత్రులు సంఘటనా స్థలానికి వెళ్లి బాధితుల కుటుంబాలను పరామర్శించారని, ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారని చెప్పారు. తాను ఉదయం నుంచి ఇతర కార్యక్రమాలు రద్దు చేసుకుని ఘటన అనంతర పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించినట్లు ముఖ్యమంత్రి వివరించారు.

# పవన్ కళ్యాణ్ ఇప్పుడు ప్రాయశ్చిత్త దీక్ష చేయాలి

- మొదటి పేజీ తరువాయి

ఈ దుర్ఘటనకు కూటమి ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని విమర్శించారు. చందనోత్సవానికి లక్షలాదిగా భక్తులు వస్తారని తెలిసినా, ప్రభుత్వం సరైన ఏర్పాట్లు చేయడంలో ఉదాసీనంగా వ్యవహరించిందని వెల్లంపల్లి అన్నారు. నాసిరకం పనుల వల్లే ఈ ప్రమాదం జరిగిందన్నారు. సమీక్షా సమావేశాల్లో పాసుల పంపిణీపై చర్చించారే తప్ప, భక్తుల భద్రత, సౌకర్యాలపై దృష్టి పెట్టలేదని ఆరోపించారు. మంత్రులు అక్కడే ఉన్నా ఏర్పాట్లను పట్టించుకోలేదని, కనీసం టాయిలెట్ సౌకర్యం కూడా కల్పించకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని అన్నారు.

గతంలో తిరుపతిలో జరిగిన తొక్కిసలాటను ప్రస్తావిస్తూ, వరుస ఘటనలు జరుగుతున్నా ప్రభుత్వం బాధ్యత తీసుకోవడం లేదని విమర్శించారు.

డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఇప్పుడు ప్రాయశ్చిత్త దీక్ష చేయాలని డిమాండ్ చేశారు. ఆలయాల్లో జరుగుతున్న అపచారాలపై మాట్లాడాలని కోరారు. ఘటనలపై కమిటీలు వేసి చేతులు దులుపుకోవడం సరికాదని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని వెల్లంపల్లి శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భక్తుల మనోభావాలతో కూటమి ప్రభుత్వం ఆటలాడొద్దని హెచ్చరించారు.

# ఏపీసీసీ కార్యాలయంపై కోడిగుడ్లతో దాడి... షర్మిలకు వ్యతిరేకంగా నినాదాలు

- మొదటి పేజీ తరువాయి

నరేంద్ర మోదీని ఉద్దేశించి ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో పార్టీ కార్యాలయాన్ని బీజేపీ శ్రేణులు ముట్టడించే ప్రయత్నం చేశాయి. షర్మిల వ్యాఖ్యలను నిరసిస్తూ బీజేపీ నేతలు, కార్యకర్తలు ఆమెకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ప్రధాని మోదీపై చేసిన వ్యాఖ్యలకు వెంటనే క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు.

దీనికి ప్రతిగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కూడా బీజేపీకి వ్యతిరేకంగా నినాదాలు చేయడంతో ఇరువర్గాల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. ఈ క్రమంలో కొందరు బీజేపీ కార్యకర్తలు కాంగ్రెస్ కార్యాలయంపై కోడిగుడ్లతో దాడి చేశారు. పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారుతుండటంతో పోలీసులు వెంటనే జోక్యం చేసుకున్నారు. ఇరువర్గాలను చెదరగొట్టారు. కార్యాలయంలోకి వెళ్లేందుకు ప్రయత్నించిన కొందరు బీజేపీ కార్యకర్తలను అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు సకాలంలో స్పందించడంతో పరిస్థితి అదుపులోకి వచ్చింది.

పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో షర్మిల మాట్లాడుతూ... దేశ నిఘా వ్యవస్థల ప్రధాని మోదీ కోసం పనిచేస్తున్నాయని, ఈ దాడికి బాధ్యత వహిస్తూ ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా తమ పదవులకు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

## కాంక్రీట్ గోడ కట్టాల్సిన చోట తూతూమంత్రంగా కట్టారు

- మొదటి పేజీ తరువాయి

గణనీయంగా పెంచాలని డిమాండ్ చేశారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే బాధిత కుటుంబాలను అన్ని విధాలా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. కేవలం పరిహారం ప్రకటించడమే కాకుండా, ఈ దుర్ఘటనకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటేనే భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కావని ప్రభుత్వానికి హితవు పలికారు.

## జనాభా లెక్కల్లోనే కులగణన

- మొదటి పేజీ తరువాయి

పెన్ పవర్ డెస్క్‌భారతదేశంలో జనం ఎంత మంది.. ఆ జనంలో ఏ కులం వాళ్లు ఎంత మంది ఉన్నారు.. ఈ విషయాలు అన్నింటినీ త్వరలోనే తేల్చేస్తామని ప్రకటించారు కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్. 2025, ఏప్రిల్ 30వ తేదీ మధ్యాహ్నం.. ఢిల్లీలో ప్రధాని మోదీ అధ్యక్షతన జరిగిన రాజకీయ వ్యవహారాల కేంద్ర కమిటీ లో ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారా యన. త్వరలోనే జనాభా లెక్కలు జరగబోతుందని.. అందులోనే కుల గణన కూడా చేయనున్నట్లు స్పష్టం చేశారాయన. కమిటీ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు స్పష్టం చేశారాయన.బుధవారం ( ఏప్రిల్ 30 ) జరిగిన క్యాబినెట్ భేటీలో ఈ మేరకు సంచలన నిర్ణయం తీసుకుంది కేంద్ర ప్రభుత్వం.. దేశవ్యాప్తంగా కులగణన చేపట్టాలంటూ సుదీర్ఘ కాలంగా కాంగ్రెస్ చేస్తున్న డిమాండ్ కు ఎట్టకేలకు ఓకే చెప్పింది కేంద్ర ప్రభుత్వం. కులగణన పేరుతో పలు రాష్ట్రాల్లో కాంగ్రెస్ సర్వే చేయించిందని.. ఆయా రాష్ట్రాల సర్వేల్లో పారదర్శకత లేదని అన్నారు కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ అన్నారు. కులాల అసలు సంఖ్య జనాభా లెక్కల్లో తేలుతుందని అన్నారు. భారతదేశంలో చివరిసారిగా 2011లో జనాభా లెక్కలు తీశారు. ఆ తర్వాత పదేళ్లకు అంటే.. 2021లో మళ్లీ జన గణన జరగాల్సి ఉంది. ఆ సమయంలో కరోనా రావటంతో వాయిదా వేశారు. 2025లో జనాభా లెక్కలు లెక్కించాల్సి ఉంది. ఈ క్రమంలోనే జనాభా లెక్కల్లోనే కుల గణన చేపట్టాలని.. ఏ కులం వాళ్లు ఎంత మంది ఉన్నారో తేల్చాలని డిమాండ్ చేస్తూ.. కొన్నాళ్లుగా కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తూ వస్తుంది. కాంగ్రెస్ డిమాండ్ కు అనుగుణంగా.. కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్న తెలంగాణ రాష్ట్రంలో ఇటీవలే కుల గణన చేపట్టారు. ఈ రిపోర్ట్ ఆమోదించాలని కేంద్రానికి పంపించారు. దేశ వ్యాప్తంగా జన గణనతోపాటు.. కుల గణన చేపట్టాలన్న కాంగ్రెస్ డిమాండ్ కు.. ఇప్పుడు కేంద్రం ఓకే చెప్పింది. జన గణన ఎప్పుడు చేపడితే అప్పుడు.. అదే డేటాలో.. కుల గణన కూడా ఉంటుందని వెల్లడించింది కేంద్ర ప్రభుత్వం.

## దేవినేని కుమారుడి వివాహం.. హాజరైన తెలంగాణ సీఎం, మంత్రి లోకేశ్, ప్రముఖులు

- మొదటి పేజీ తరువాయి

సుప్రీంకోర్టు విశ్రాంత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణతో పాటు ఏపీ, తెలంగాణకు చెందిన పలువురు ముఖ్య నేతలు హాజర య్యారు. ఇక, తెలంగాణ సీఎంగా బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారి విజయవాడ వెళ్లిన సీఎం రేవంత్‌కు హెలిప్యాడ్ వద్ద ఏపీ మంత్రులు పయ్యావుల కేశవ్, నిమ్మల రామానాయుడు, బీసీ జనార్దన్ రెడ్డి స్వాగతం పలికారు. మంత్రి లోకేశ్, సీఎం రేవంత్ రెడ్డి కలిసి వివాహ వేదిక వద్దకు చేరుకుని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# అకాల వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలి



కురుపాం /పార్వతీపురం,పెన్ పవర్, ఏప్రిల్ 30 : అకాల వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ తెలిపారు. వాతావరణ శాఖ విడుదల చేసిన సూచనల మేరకు జిల్లా అధికారులతో బుధవారం టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. రానున్న మూడు రోజులలో భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని, గాలులు 60 కిలోమీటర్ల వేగంతో వేస్తాయని వాతావరణ శాఖ సూచనలు చేసిందన్నారు. ఈ మేరకు సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. రైతులు అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు. భారీ వర్షాలు కారణంగా ఆకస్మికంగా వరదలు సంభవించే ప్రదేశాలు గుర్తించి అటువంటి ప్రదేశాల వద్ద అప్రమత్తం చేయాలని ఆయన ఆదేశించారు. రహదారులు, కల్వర్టు పైనుండి నీరు పారే చోట్ల మరింత అప్రమత్తంగా ఉండాలని ఆయన స్పష్టం చేశారు. తాగునీరు కలుషితం కాకుండా చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. గ్రామాల్లో పారిశుధ్యం పాటించాలని, వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. వైద్య ఆరోగ్య శాఖ గ్రామాల్లో వైద్య పరిస్థితుల పట్ల పూర్తి శ్రద్ధ వహించాలని ఆయన చెప్పారు.

పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం | మన్యం | విజయనగరం | విశాఖపట్నం | అనకాపల్లి | అల్లూరి జిల్లా

# వ్యవసాయ అనుబంధ రంగాల్లో 15 శాతం వృద్ధి లక్ష్యం పనిచేయాలని పిలుపు



జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమర్



**పాడేరు,పెన్ పవర్ ఏప్రిల్ 30.** వ్యవసాయ అనుబంధ రంగాల్లో 15 శాతం వృద్ధి సాధించడమే లక్ష్యంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్ పేర్కొన్నారు.బుధ వారం స్వర్ణాంధ్రా ప్రణాళికలపై కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్సు హాలులో వ్యవసాయ శాఖ, ఉద్యానవన,సెరీకల్చర్,పశు సంవర్ధక శాఖ పరిశ్రమల శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ అనుబంధ రంగాల్లో గణనీయమైన వృద్ధి సాధించాలన్నారు. వ్యవసాయం,ఉద్యానవన సాగును విస్తరించాలన్నారు. మండలాన్ని యూనిట్ గా తీసుకుని కార్యచరణ ప్రణాళికలు రూపొందించాలని అన్నారు.మండల స్థాయిలోను,ఐ.టి.డి.ఏ పరిధిలోను,జిల్లా స్థాయిలోను వర్క్షాపులు నిర్వహించాలన్నారు. పదిహేను శాతం వృద్ధి సాధించడానికి ఎటువంటి ప్రణాళికలు తయారు చేసారో పూర్తి సమాచారంతోఏ వర్క్షాపులకు అధికారులు హాజరు కావాలన్నారు.కోల్డ్ సోటరేజ్ పెడితే ప్రయోజనం ఉంటుందా లేదా.?ఎక్కడ కోల్డ్ స్టోరేజీ పెట్టాలి అనే అంశాలపై అవగాహన ఉండాలన్నారు. ఈ సమావేశంలో రంప చోడవరం పి.ఓ కె.సింహచలం పర్బువల్ ను,అసిస్టెంట్ కలెక్టర్ కసల చిరంజీవి నాగ వెంకట్ సాహిత్ ఐ.టి.డి.ఏ సహాయ ప్రాజెక్టు అధికారి ఎం.వేంకటేశ్వరరావు,జిల్లా వ్యవసాయాధికారి ఎస్.బి. ఎస్.సంద్,జిల్లా ఉద్యానవన అధికారి పి.రమేష్ కుమార్ రావు,జిల్లా సెరికల్చర్ అధికారి అప్పారావు,జిల్లా పరిశ్రమల అధికారి రవి శంకర్,సిపి ఓ ఎస్ ఎస్ ఆర్ కె పట్నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాల సమాచారం 1972 కు అందించండి..






**కురుపాం/ పార్వతిపురం, పెన్ పవర్, ఏప్రిల్ 30,** జిల్లాలో మాదక ద్రవ్యాల సమాచారం ఉంటే 1972 టోల్ ఫ్రీ నెంబర్ కు అందించాలని జాయింట్ కలెక్టర్ ఎస్ ఎస్ శోభిక అన్నారు. జిల్లా స్థాయి మాదకద్రవ్యాల నియంత్రణ కమిటీ సమావేశం కలెక్టర్ కార్యాలయంలో బుధవారం జరిగింది. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ మాదకద్రవ్యాలు పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలన్నారు. మాదకద్రవ్యాల సమాచారం ఎవరి దగ్గర ఏ రూపంలో ఉన్న అందించాలని, మాదకద్రవ్యాల నియంత్రణకు సహకరించాలని ఆమె కోరారు. యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని ఆమె పిలుపు నిచ్చారు.

పోలీస్ సూపరింటెండెంట్ ఎస్ వి మాధవ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో గంజాయి భారీన పడకుండా పునరావాస కేంద్రం ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లాలో పోలీస్ స్టేషన్ లకు మాదక ద్రవ్యాల తనిఖీ కిట్లను అందజేశామని, శిక్షణ కార్యక్రమం కూడా ఏర్పాటు చేశామని తెలిపారు జిల్లాలో 394 ఈగల్ క్లబ్బులను పాఠశాలలో ఏర్పాటు చేశామని ఆయన చెప్పారు. డ్రోన్ల ద్వారా పర్యవేక్షణ పక్కాగా చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. వాహనాల తనిఖీ సమయంలో రవాణాశాఖ అధికారులు అన్ని కోణాల్లోనూ తనిఖీలు నిర్వహించాలని సూచించారు.

సహాయ ఎక్సైజ్ సూపరింటెండెంట్ జీవన్ కిషోర్ మాట్లాడుతూ నవోదయ 2.0 క్రింద అవగాహన కార్యక్రమాలను పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నామన్నారు. అంతర్రాష్ట్ర తనిఖీల్లో భాగంగా రాయగడ, కోరాపుట్ జిల్లా అధికారులతో సమన్వయం చేసుకుంటూ సంయుక్తంగా దాడులు నిర్వహిస్తున్నామని చెప్పారు. జిల్లాలో 137 గ్రామాలను సారా ప్రభావిత గ్రామాలుగా గుర్తించామని అన్నారు.

ఈ సమావేశంలో డి ఎస్పీ ఎం రాంబాబు, జిల్లా విద్యా శాఖ అధికారి ఎం ఇ రమా జ్యోతి, జిల్లా బిసి సంక్షేమ సాధికారిత అధికారి ఇ అప్పన్న, జిల్లా డ్రగ్స్ కంట్రోల్ అధికారి ఆషా, దివ్యాంగుల శాఖ సహాయ సంచాలకులు కవిత, రవాణా శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించి, ఓదార్చి ధైర్యం చెప్పిన మాజీ సీ.ఎం.జగన్ మోహన్ రెడ్డి





**బిమిలి, పెన్ పవర్, ఏప్రిల్ 30** :సింహాచలం చందనోత్సవంలో గోడ కూలి మరణించిన వారి కుటుంబ సభ్యులను వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు,మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి పరామర్శించారు. మధురవాడ సమీపంలోని చంద్రంపాలెం గ్రామానికి చెందిన ఉమామహేష్, శైలజ భౌతికకాయాలను సందర్శించి నివాళులు అర్పించారు.మృతుల కుటుంబాలను ఓదార్చి.. వారికి ధైర్యం చెప్పిన జగన్ మోహన్ రెడ్డి.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ ,ఉత్తరాంధ్ర రీజినల్ కోఆర్డినేటర్ ,మాజీ మంత్రివర్యులు కురసాల కన్న బాబు,మాజీ మంత్రి అనకాపల్లి జిల్లా పార్టీ అధ్యక్షులు గుడివాడ అమర్నాథ్ , శాసనమండలి సభ్యురాలు మరియు వైఎస్ ఆర్సిపి రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు వరుదు కళ్యాణి ,విజయనగరం జిల్లా పరిషత్తు చైర్ పర్సన్ మరియు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ, జిల్లా పార్టీ అధ్యక్షులు మజ్జి శ్రీనువాసురా వుచిన్న శ్రీను,ఎమ్మెల్సీ డా.కుంభారవిబాబు ,విశాఖ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర ,విశాఖపట్నం జిల్లా పార్టీ అధ్యక్షులు, ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె రాజు,ఎమ్మెల్సీలు,మాజీ ఎమ్మెల్యేలు, సమన్వ య కర్తలు,ఇతర ప్రజా ప్రతినిధులుతో కలసి పాల్గొన్న వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ విశాఖప ట్నం మహిళా విభాగం అధ్యక్షురాలు పేడాడ రమణికుమారి

# శ్రీనివాస కళ్యాణం కి పెళ్లిరాట కొలహలం



**చోడవరం, పెన్ పవర్ ఏప్రిల్ 30,** చోడవరం కోపరేటివ్ కాలనీలో ఉన్నశ్రీ ఆపదహర శ్రీనివాస క్షేత్రంలో ఈనెల 8వతేదీ నాడు జరుగబోయే వార్షిక కళ్యాణోత్సవాలకు సంబంధించి బుధవారం పెండ్లిరాట కార్యక్రమం ఘనంగా జరిగింది. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ముహూర్తపురాటవేశారు. ఆలయ చైర్మన్ వింజమూరి శంకర్ దంపతులు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు జలుమూరి కాశీరాజు, పార్థు, విస్సు, దక్షిణామూర్తి, దాచేపల్లి గుప్తా, భూలక్ష్మి, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దేవరపల్లి వెంకట అప్పారావు, సకురు కోటేశ్వరరావు, పప్పు శ్రీను, ఉపాధ్యాయుల శ్రీనివాస్, బొట్టా నర్సింగరావు, ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎలకా మల్లిబాబు, ఆలయ ప్రధాన అర్చకులు శాంతారాం, వాసు, స్థానిక ప్రముఖులు శ్రీవారి సేవకులు పాల్గొన్నారు.

# యూట్యూబ్ ఛానల్ ముసుగులో దోపిడి









- విశాఖలో 'ట్రూత్ న్యూస్' ముఠా అరెస్ట్
- ఈ ముఠా నిర్మాణంలో ఉన్న భవనాలు, చికెన్ షాపుల వేస్ట్ తీసుకెళ్ళే వాహనాలు, వ్యభిచార గృహాలే టార్గెట్

**క్రైమ్ బ్యూరో పెన్ పవర్, విశాఖపట్నం, ఏప్రిల్ 30:** ప్రజలకు సమాచారాన్ని చేరవేసే బాధ్యత గల మీడియా వేదికను, కొంతమంది దుర్వినియోగం చేయడంలో వెనుకాడటం లేదు. తాజాగా విశాఖలో 'ట్రూత్ న్యూస్' అనే యూట్యూబ్ ఛానల్ ముసుగులో ఓ ముఠా సాగించిన దందాలు ప్రజలను షాక్‌కు గురిచేశాయి. ప్రజా సమస్యలను ఎత్తిచూపించే ఛానల్ అని చెప్పుకుంటూ బెదిరింపులకు పాల్పడి, డబ్బులు వసూలు చేసిన వీరి వ్యవహారంపై పోలీసులు కేసు నమోదు చేశారు.

**ఘటనల క్రమం ఇలా :**

చోడవరంకు చెందిన చప్పా మోహన్ కృష్ణ అలియాస్ కిట్టు, ముడు సంవత్సరాల క్రితం విశాఖ నగరంలో ఓ ఆఫీసు కూడా ప్రారంభించి, విశాఖకు చెందిన వానపల్లె శ్రీనివాస్ అలియాస్ దుబాయ్ శ్రీను, ఇంకో ఇద్దరూ కలిసి 'ట్రూత్ న్యూస్' పేరుతో యూట్యూబ్ ఛానల్‌ను నడుపుతూ నేరచర్యలకు పాల్పడుతుండేవారని. విలేకరుల సమావేశం సమయంలో పోలీస్ అధికారి తెలిపారు. మొదట్లో వీరు సామాన్యంగా వార్తలు అందించేవారిగా కనిపించినా, తర్వాత అలవాటుగా వివిధ వ్యాపారస్థలాలు, హెూటళ్ల వద్దకు వెళ్లి "అన్నా మీ దగ్గర అనుమతులున్నాయా?", "ఇది వ్యభిచార స్థలం అంటూ ఓ స్టోరీ చేసి వీడియోలు, మా ఛానల్లో వేస్తే మీ పరువు పోతుంది..." అంటూ బెదిరింపులు ప్రారంభించారు.

**వాహనాలపై దాడులు -పోలీస్ సైరన్ల వినియోగం:**

వీరి దందా ఇక్కడితో ఆగలేదు. గ్యాంగ్‌లోని సభ్యులు పోలీస్ సైరన్లు అమర్చిన కారులో తిరుగుతూ రాత్రిళ్లు వాహనాలను అడ్డుకుంటూ దోపిడీకి దిగుతుండేవారు. 'ట్రూత్ న్యూస్' చానల్‌కు సంబంధించిన విలేకరులమని చెబుతూ వాహనాలను ఆపి వాహన డ్రైవర్లను బెదిరించి డబ్బులు డిమాండ్ చేసేవారు.

ఒక సందర్భంలో, యలమంచిలి ప్రాంతానికి చెందిన ఓ వ్యాన్ డ్రైవర్ వాహనంతో వెళ్తున్న సమయంలో వీరు కారుతో వచ్చి వాహనాన్ని అడ్డగించారు. "మీ వాహనంలో అనుమతిలేని సరుకు ఉందంటూ" బూతులు తిడుతూ, బెదిరింపులు దిగి, రూ.15,000 డిమాండ్ చేశారు. డ్రైవర్ డబ్బు ఇవ్వలేని పరిస్థితిలో ఉండగా, అతని సెల్‌ఫోన్‌ను బలవంతంగా తీసుకెళ్లారు.

**అక్రమ వసూళ్లు – వ్యభిచార గృహాల వద్ద హంగామా:**

వీరి ముఠా కొన్ని హెూటళ్లు, వ్యభిచార స్థలాల వద్దకి వెళ్లి వీడియోలు తీసి, వాటిని 'ప్రోమో'లుగా మార్చి సోషల్ మీడియాలో పెడతామని బెదిరించి డబ్బులు వసూలు చేసేవారు. ఎంత అడిగితే అంత ఇవ్వకపోతే "ఒకసారి ఈ వీడియో సోషల్ మీడియా లో వెళ్తే మీ దుకాణం మూసుకోవాల్సిందే!" అంటూ భయపెట్టే కార్యక్రమాలు నడిపించారు.

**బాధితుడి ధైర్యంతో వెలుగులోకి వచ్చిన నిజాలు:**

ఈ పరిణామాలపై బాధితులలో ఒకరు ధైర్యంగా ముందుకు వచ్చారు. తన సెల్‌ఫోన్‌ను బలవంతంగా ఎత్తుకెళ్లిన ఘటనపై యలమంచిలి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు విచారణ ప్రారంభించి గ్యాంగ్ అకృత్యాలను ఒక్కొక్కటిగా వెలికితీశారు.

**పోలీసులు కేసు నమోదు:**

ఫిర్యాదు ఆధారంగా చప్పా మోహన్ కృష్ణ అలియాస్ కిట్టు, వానపల్లె శ్రీనివాస్ అలియాస్ దుబాయ్ శ్రీను సహా నలుగురిపై పోలీసులు కేసులు నమోదు చేశారు. వారి వాహనాల్లోని పోలీస్ సైరన్లు, మూడు వీడియోల కాపీలు, డబ్బుల లావాదేవీల ఆధారాలు స్వాధీనం చేసుకున్నారు.

**పోలీసుల హెచ్చరిక:**

ఈ నేపథ్యంలో పోలీసులు ప్రజలను అప్రమత్తం చేస్తూ %-% "ఒకవేళ మీడియా పేరు చెప్పి ఎవరైనా డబ్బులు డిమాండ్ చేస్తే, అలాంటి వారి వివరాలను వెంటనే పోలీసులకు తెలియజేయాలి" అని సూచించారు. అలాగే, నకిలీ మీడియా వ్యక్తులపై కూడా ప్రత్యేక నిఘా ఉంచామని తెలిపారు.

# హుకుంపేట తాసిల్దార్ కే జయప్రకాష్ పదవీ విరమణ.




**హుకుంపేట పెన్ పవర్ ఏప్రిల్ 30.** హుకుంపేట తాసిల్దార్ కే జయప్రకాష్. పదవి విరమణ. కార్యక్రమం. స్థానిక.ఎమ్మార్వో కార్యాలయంలో. డిప్యూటీ తాసిల్దార్. కృష్ణారావు. ఆధ్వర్యంలో .ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. తాసిల్దార్ కే జయప్రకాష్.
39 సంవత్సరాలు ప్రజలకు సుదీర్ఘ సేవలు అందించారు అని. పేర్కొన్నారు. అరుకు నియోజకవర్గంలో. అనంతగిరి మండలం మూడు సంవత్సరములు. ముంచిగపుట్టు. మండలంలో రెండు సంవత్సరాలు. అరకు వ్యాలీ లో ఐదు సంవత్సరాలు. మరియు హుకుంపేటలో గతకాలంగా. ప్రజలకు. సేవలు అందించారని. ప్రజల మరియు అధికారులు మన్ననలు. పొందారుఅని. ఆయన అన్నారు. మొదటిగా టైపిస్ట్ గా. ఉద్యోగంలో చేరి అంచే అంచెలుగా. తాసిల్దారుగా. పదోన్నతి పొందారని. ఆయన అన్నారు. ఆయన. ఎక్కువ కాలం ఏజెన్సీ ప్రాంతంలో ఉద్యోగ బాధ్యతలు నిర్వహించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో. గ్రామ ప్రజలు మరియు రెవెన్యూ అధికారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## చింతపల్లి ఆర్ ఐటిఐ ప్రవేశాలకుదరఖాస్తులుఆహ్వానం

ప్రిన్సిపల్ శ్రీనివాస చారి



**చింతపల్లి పెన్ పవర్ ఏప్రిల్ 30:-** .ప్రభుత్వ ఆర్ఐటిఐ చింతపల్లి లో మొదటి విడత ప్రవేశాలకు దరఖాస్తులు ఆన్ లైన్ ద్వారా ఆహ్వానిస్తున్నట్లు ఆర్ ఐ టి ఐ ప్రిన్సిపాల్ శ్రీనివాసచారి ఒక ప్రకటనలో పేర్కొన్నారు, చింతపల్లి ఐటిఐ నందు ఎలక్ట్రీషియన్ -40, మెకానిక్ మోటార్ వెహికల్ -24, ఫిట్టర్ -20, వెల్డర్ -40, ప్లంబర్ -24, వుడ్ వర్క్ టెక్నీషియన్ -24, స్టెనోగ్రాఫర్ -24 సీట్లు ఉన్నాయని ఆసక్తి కలవారు %ఊఱ.ఖజూ.ప్రశీజ.ఱఅ% నందు మే 24 లోపల దరఖాస్తులు చేసుకోవాలని , దరఖాస్తు చేసిన వారు ఎదైనా సమీప ప్రభుత్వ ఐటిఐలలో పని దినాలలో ఒరిజినల్ ధ్రువపత్రాలు తీసుకొని వెళ్ళి మే 26 లోపల వెరిఫికేషన్ చేయించుకోవాలి అన్నారు, కౌన్సెలింగ్ జూన్ మొదటివారం లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మరిన్ని వివరాలకు 9866108607,949437783 సంప్రదించాలి అన్నారు.

## బోరు పనులను ప్రారంభించిన సర్పంచ్ వనపల కాసులమ్మ



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఏప్రిల్ 30:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం వంచుల పంచాయతీ వంచుల కొత్తవీధి మరియు తీములగుంట గ్రామంలో జల జీవన్ మిషన్ ద్వారా మంజూరైన సౌర విద్యుత్ ద్వారా వినియోగించే మంచినీటి పథకానికి సంబంధించి రెండు గ్రామాలలో బోరు పనులను స్థానిక సర్పంచ్ వనపల కాసులమ్మ కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు.ఈ బోర్లు ఏర్పాటు చేయటం వలన గ్రామంలో మంచినీటి సమస్య పరిష్కారం అయ్యే అవకాశం ఉందని గ్రామస్తులు ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు పోత్తూరు గంగరాజు,వార్డు సభ్యులు వంతల చిలకమ్మ, వైసిపి నాయకులు రాజేష్, గ్రామస్తులు చిన్నబ్బాయి, చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

## మావోయిస్టుల కదలికల నేపథ్యంలో ముమ్మర తనిఖీలు చేస్తున్నా ఎస్ ఐ షణ్ముఖరావు



**జి. మాడుగుల :పెన్ పవర్: అల్లూరి సీతారామరాజు జిల్లా:( ఏప్రిల్ 30)**
జి. మాడుగుల మండలంలో మావోయిస్టుల కదలికల నేపథ్యంలో ఎస్సై షణ్ముఖరావు వారి సిబ్బందితో కలిపి వాహనాలను మరియు రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి వాహన చోదకులకు సూచనలు ఇవ్వడం జరుగుతున్నది అలాగే వాహన రికార్డులు క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు రికార్డ్ లేని వాహనాలు తిరిగితే తప్పకుండా సీజ్ చేస్తానని చెప్పారు ఈ కార్యక్రమంలో ఎస్సై షణ్ముఖరావు వారు సిబ్బంది పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ సభ్యత్వాల ఐడి కార్డులు పంపిణీ




**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఏప్రిల్ 30:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం జీకే వీధి పంచాయతీలో పాడేరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి ఆదేశాల మేరకు ఎంపీటీసీ పసుపులేటి నాగమణి బూత్ ఇన్చార్జిలు, ఇతర సీనియర్ నాయకులతో కలిసి తెలుగుదేశం పార్టీ సభ్యత్వం ఐడి కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ నాగమణి మాట్లాడుతూ పార్టీ సభ్యత్వం తీసుకున్న వారికి పార్టీ బీమా సౌకర్యం కల్పించిందని అన్నారు. అలాగే ఇన్చార్జి గిడ్డి ఈశ్వరి మరియు కూటమి నేతలు ప్రభుత్వం సహకారంతో మండలంలో నెలకొన్న పలు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు బాలయ్య, బూత్ ఇన్చార్జీలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జీవో నెంబర్ 3కు ప్రత్యమ్యాయం త్వరితగతిన చూపించాలి



**ఆదివాసి నిరుద్యోగుల కోసం స్పెషల్ డీఎస్సి నోటిఫికేషన్ ఇవ్వాలి**
**టిడిపి గ్రీవెన్స్ లో రాష్ట్ర అధ్యక్షుడికి వినతిపత్రం**

**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/గూడెం కొత్తవీధి,పెన్ పవర్,ఏప్రిల్ 30:** ఎన్నికల సమయంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అరకులో నిర్వహించిన రా కదలిరా ఎన్నికల సభలో జీవో నెంబర్ మూడును పునరుద్ధరిస్తామని ఇచ్చిన హామీని నెరవేర్చాలని, లేదా త్వరత గతిన ప్రత్యమ్యాయం చూపాలని, గిరిజన నిరుద్యోగ యువతకు స్పెషల్ డీఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వాలని కోరుతూ జనసేన పార్టీ పాడేరు అసెంబ్లీ అరకు పార్లమెంట్ నియోజకవర్గం ఇంచార్జ్ డాక్టర్ వంపూరు గంగులయ్య మంగళగిరిలో తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ లో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ కు వినతి పత్రం అందజేశారు. ఈ వినతి పత్రంపై పల్లా శ్రీనివాస్ సానుకూలంగా స్పందించారని మానవ వనరులు మరియు ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి సమస్యను తీసుకుని వెళ్తామని ఆయన హామీ ఇచ్చారని గంగులయ్య తెలిపారు. ఈ సందర్భంగా గంగులయ్య మాట్లాడుతూ గిరిజన నిరుద్యోగ యువతకు కల్పతరువుగా ఉండే జీవో నెంబర్ మూడును కొందరు స్వార్ధపరులు సుప్రీంకోర్టును ఆశ్రయిస్తే దానిని కొట్టి వేసిందని, దీన్ని సవాలు చేస్తూ వైసీపీ ప్రభుత్వం పిటిషన్ కూడా వేయకపోవడంతో గిరిజన నిరుద్యోగ యువత ఇబ్బందుల్లో పడ్డారని అన్నారు. వైసిపి ప్రభుత్వం రిట్ పిటిషన్ వేయకుండా నిర్లక్ష్యం చేసిందని అన్నారు. కనీసం గిరిజన హక్కులు ఉల్లంఘనకు గురవుతుందని తెలిసిన ఎస్టి కమిషన్ గాని ఎస్టీ కమిషన్ సభ్యులు గానీ ఐదేళ్లపాటు దాని ఊసు ఎత్తలేదని అన్నారు. నాడు ఎస్టీ కమిషన్ సభ్యులుగా ఉన్న వ్యక్తులే నేడు శాసనసభ్యులుగా ఉండి కూటమి ప్రభుత్వం ఏదో గిరిజన యువతకు మోసం చేసింది అన్నట్లు నానాయాగి చేస్తుండటం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. నిజంగానే వైసిపి ప్రజాప్రతినిధులకు జీవో నెంబర్ మూడు అమలుపట్ల చిత్తశుద్ధి ఉంటే కనీసం ఒక్క రోజైనా అసెంబ్లీకి వెళ్లి ఈ అంశంపై ప్రస్తావించే వారిని అన్నారు. వైసిపి వారు ఆనాడైనా సరే చట్టసభలలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపించే వారిని తెలిపారు.వారు అధికారంలో ఉన్నప్పుడు కోర్టులోను వాదించలేదు చట్టసభల్లో కూడా తీర్మానం చేయకపోవడం దుర్మార్గం అన్నారు. వారు చేసిన నిర్లక్ష్యానికి గాను నేడు గిరిజన నిరుద్యోగ యువత నష్టపోతుందన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం గతంలో అధికారంలో ఉన్నప్పుడు 2017లో డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చారని, ఏటా జాబ్ క్యాలెండర్ రిలీజ్ చేస్తాం డీఎస్సీ రిలీజ్ చేస్తామని హామీలు ఇచ్చిన జగన్ ప్రభుత్వం తన ఐదేళ్ల పదవి కాలంలో ఒక్క నోటిఫికేషన్ కూడా ఇవ్వకపోవడం దుర్మార్గం అన్నారు. కూటమి ప్రభుత్వం మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేస్తే దాన్ని నిలుపుదల చేయాలని డిమాండ్ చేయటం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. డీఎస్సీ నోటిఫికేషన్ కూడా వైసిపి నాయకులు రాజకీయం చేయటం హాస్యాస్పదంగా ఉందన్నారు. జీవో నెంబర్ 3 పునరుద్ధరణ, స్పెషల్ డీఎస్సి కోసం తాము ప్రభుత్వంలో చేస్తున్న పోరాటానికి ప్రతిఫలం లభిస్తుందని, త్వరలోనే దీనికి సంబంధించిన తీపి కబురు వినే అవకాశం ఉందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దీనిపై ప్రత్యేక దృష్టి సారించారని, కచ్చితంగా ఆలోచన చేయటము, త్వరితగతిన జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఆదివాసి నిరుద్యోగ యువత ఆశలు నెరవేర్చేలా జీవో నెంబర్ 3 పునరుద్ధరణ లేదా ప్రత్యామ్యాయం సాధించే దిశగా అంతా ఐక్యంగా కృషి చేద్దామని పిలుపునిచ్చారు.

## చట్టాలు హక్కులు పరిరక్షించుకుందాం.

- మండలం కమిటీ వీసా ఎన్నికలు
- పిసా కమిటీ మండల ఉపాధ్యక్షుడు రామకృష్ణ.




**చింతపల్లిపెన్ పవర్ ఏప్రిల్ 30 :-**ఐదవ షెడ్యూల్ ఏరియాలో గిరిజనులకు రాజ్యాంగం కల్పించిన చట్టాలు, హక్కులను పరిరక్షించడమే లక్ష్యంగా వీసా కమిటీ పని చేస్తుందని పీసా కమిటీ మండల ఉపాధ్యక్షుడు డి రామకృష్ణ అన్నారు. పీసా కమిటీ మండల సమావేశం బుధవారం చింతపల్లిలో నిర్వహించారు. ఈ సందర్భంగా పిసా మండల కమిటీ ఎన్నిక జరిగింది. ఈ ఎన్నికలో మండల ఉపాధ్యక్షుడిగా డి రామకృష్ణ, గౌరవ అధ్యక్షునిగా సాగిన వెంకటరమణ, ఎం వెంకటరమణ, ఎస్ రామారావు, జి నాగేశ్వరరావు తదితరులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ అయిదవ షెడ్యూల్ ప్రాంతంలో గిరిజనులకు రాజ్యాంగం కల్పించిన చట్టాలు, హక్కులను సమిష్టిగా పరిరక్షించు కుందామన్నారు. అనంతరం మన్య ప్రాంతంలో నెలకొన్న అనేక సమస్యల పరిష్కారానికై స్థానిక తహసిల్దార్, మండల పరిషత్ కార్యాలయాలలో ఆయా శాఖల అధికారులకు వినతి పత్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని పంచాయతీలకు చెందిన పీసా కమిటీ ఉపాధ్యక్షులు పాల్గొన్నారు.

## మే డే రోజు పనికి రెట్టింపు వేతనం..

**కురుపాం / పార్వతీపురం,పెన్ పవర్, ఏప్రిల్ 30 :** ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని ప్రతీ సంవత్సరం మే 1 జరుపుకోవడం అనవాయితీ వస్తోందని విజయనగరం జిల్లా ఉప కార్మిక కమిషనర్ ఎస్ డి వి ప్రసాద రావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆ రోజు కార్మికులకు ప్రభుత్వం సెలవు ప్రకటించడం జరిగిందన్నారు. ప్రపంచ కార్మిక దినోత్సవ రోజున ఎవరైనా యజమాని కార్మికునితో పని చేయించుకుంటే, అందుకు బదులుగా ఏదో ఒక పని రోజున ఆ కార్మికునికి సెలవు ఇవ్వాలని సూచించారు. కార్మిక దినోత్సవం రోజు పని చేయించుకున్నందుకు ఆరోజుకు రెట్టింపు వేతనాన్ని ఆ కార్మికునికి చెల్లించాల్సి ఉంటుందని ఆయన ఆ ప్రకటనలో తెలిపారు.

## మండల కార్యాలంలో అత్యవసర సమావేశం.



**గుమ్మలక్ష్మిపురం.ఏప్రిల్ 30.పెన్ పవర్.**మండలం లో గల మండల పరిషత్ కార్యాలయం లో.జిల్లా కలెక్టర్ మరియు జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు. బుధవారం నాడు ఎం.పీ.డీ.వో.మరియు. తాసిల్దార్ ఆధ్వర్యంలో సచివాలయం సిబ్బంది మరియు అంగన్వాడి సూపర్వైజర్స్.మహిళా పోలీసులు. వెల్ఫేర్ అసిస్టెంట్స్ .వీ.ఆర్.ఏ లు. పంచాయతీ కార్యదర్శిల తో అత్యవసర సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మార్వో నిమ్మక శేఖర్ మాట్లాడుతూ. %ూ% నుండి 6 సంవత్సరాల గల ఈ.కే.వై.సీ చేయని పిల్లలు మన మండలం లో 277 మంది ఉన్నారని.వీరందరికీ లేట్ జనన దృవ పత్రములు మంజూరు కొరకు. సంబంధిత సిబ్బంది. సచివాలయంలో అప్లికేషన్స్ పెట్టించాలని.ఆయన సూచించారు.అలాగే
ఎం.పీ.డీ.వో.సల్మానరాజ్ మాట్లాడుతూ.మండలం లో ఉన్న 277మంది పిల్లలకు రేపటి నుండి మే రెండొవ తారీఖు లోగ ఎల్.అర్. బి.ఎస్.కు సచివాలయం లో దరఖాస్తు చేయించాలని. మే 18వ తేది నాటికీ 277మంది పిల్లకు లేటు ధ్రువపత్రాలు జారిచేసి. మే 31 తేది నాటికల్లా ఈ.కే.వై.సీ తప్పనిసరిగా పూర్తి చేయాలని సిబంది కు. ఎంపీడీఓ ఆదేశాలు జారీ చేశారు.

## నేడు ఎన్.టి.ఆర్.భరోసా పింఛన్లు పంపిణీ..

డి.ఆర్.డి.ఏ పీడీ ఎం.సుధారాణి వెల్లడి..

**కురుపాం / పార్వతీపురం,పెన్ పవర్, ఏప్రిల్ 30 :** జిల్లావ్యాప్తంగా నేడు ఎన్.టి.ఆర్. భరోసా పింఛన్లు పంపిణీ జరుగుతుందని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ పథక సంచాలకులు ఎం.సుధారాణి తెలిపారు. ఈ మేరకు బుధవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. పేదల సేవలో భాగంగా జిల్లాలోని 1,39,752 మందికి రూ.59.72 కోట్ల నిధులను పంపిణీ చేయడం జరుగుతుందని ఆమె చెప్పారు. ఒకటవ తేదీ ఉదయం 6.30 గం.లకు పింఛన్ల పంపిణీ ప్రారంభం అవుతుందని తెలిపారు. మొదటి రోజునే శత శాతం పింఛన్లు పంపిణీకి చర్యలు చేపట్టాలని ఆమె సంబంధిత అధికారులను కోరారు. కురుపాం మండలంలో 6,750 పింఛన్లకు గాను రూ.28.44 లక్షలు, పాలకొండలో 7,204 (రూ.29.89 లక్షలు), మక్కువ 8,270 (రూ.36.45 లక్షలు), సీతానగరం 11,100 (రూ.47.28 లక్షలు), పార్వతీపురం (అర్బన్) 5,400 (రూ.23.79 లక్షలు), పార్వతీపురం 10,675 (రూ.46.13 లక్షలు), సీతంపేట 7,884 (రూ.32.97 లక్షలు), భామిని 6,846 (రూ.29.30 లక్షలు), జియ్యమ్మ వలన 8,759 (రూ.37.52 లక్షలు), గుమ్మలక్ష్మీపురం 6,495 (రూ.26.95 లక్షలు), సాలూరు 8,217 (రూ.35.10 లక్షలు),బలిజిపేట 10,615 (రూ.45.93 లక్షలు), గరుగుబిల్లి 8,022 (రూ.33.76 లక్షలు), పాలకొండ (అర్బన్) 3,349 (రూ.14.37 లక్షలు), పాచిపెంట 6,663 (రూ.28.22 లక్షలు), వీరఘట్టం 9,613 (రూ.41.23 లక్షలు), సాలూరు (అర్బన్) 5,632 (రూ.24.38 లక్షలు), కొమరాడ 8,258 (రూ.35.52 లక్షలు) పంపిణీ కానుందని ఆమె ఆ ప్రకటనలో వెల్లడించారు. మండల ప్రత్యేక అధికారులు పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని స్వయంగా పర్యవేక్షించి నివేదికను కలెక్టరు కార్యాలయానికి అందజేయాలని ఆమె తెలిపారు. పబ్లిక్ పర్సెప్షన్ లో జిల్లా ముందంజలో ఉండేలా అధికారులు కృషి చేయాలని ఆమె ఆ ప్రకటనలో వివరించారు.

# అంగన్వాడి నియామకాలపై దర్యాప్తు చేయండి





- జిల్లా ఇన్చార్జ్ కలెక్టర్/జాయింట్ కలెక్టర్ ను కోరిన కాంగ్రెస్ పార్టీ నాయకులు
- తనకి అన్యాయం జరిగిందంటూ కాంగ్రెస్ పార్టీ నాయకులను ఆశ్రయించిన బాధితురాలు
- ధన బలం, రాజకీయ బలం ఉన్నవారికి, విలేకరి కుటుంబ సభ్యులకు కాకుండా అర్హులైన పేదవారికి న్యాయం జరగాలన్న భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ నాయకులు...

**కురుపాం / పార్వతీపురం: పెన్ పవర్, ఏప్రిల్ -30,** ఇటీవల జిల్లాలో జరిగిన అంగన్వాడీ నియామకాలపై దర్యాప్తు చేయాలని భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరారు. బుధవారం కాంగ్రెస్ పార్టీ పార్వతీపురం మన్యం జిల్లా ఓబీసీ చైర్మన్ వంగల దాలి నాయుడు, నియోజకవర్గ ఇన్చార్జ్ సిరిసిపల్లి సాయి శ్రీనివాస్, సాలూరు నియోజకవర్గం ఇంచార్జ్ గేదెల రామకృష్ణ, జిల్లా నాయకులు కోల కిరణ్ కుమార్, మండల అధ్యక్షులు తీళ్ల గౌరీ శంకరరావు తదితరులు పార్వతీపురం మన్యం జిల్లా ఇన్చార్జ్ కలెక్టర్/ జాయింట్ కలెక్టర్ ఎస్ ఎస్ శోభికను కలిసి ఇటీవల నియామకాలు జరిగిన అంగన్వాడి ఉద్యోగాలపై చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్వతీపురం మండలం, బాల గుడబ గ్రామానికి చెందిన చింతల ఉషారాణి అనే బాధితురాలు అంగన్వాడి నియామకాలలో తనకు అన్యాయం జరిగిందంటూ తమ కాంగ్రెస్ పార్టీని ఆశ్రయించిందన్నారు. హెల్పర్ ఉద్యోగానికి ఆమె దరఖాస్తు చేసుకోగా, రోస్టర్ పాయింట్ల ప్రకారం, విద్యార్హత ప్రకారం ఆమెకు అర్హతలు ఉన్నప్పటికీ, వేరే వ్యక్తికి ఉద్యోగం కేటాయించారని, తనకు అన్యాయం జరిగిందంటూ, అంగన్వాడి ఉద్యోగి నియామకాల్లో లక్షలు చేతులు మారినట్లు గ్రామంలో చర్చ జరుగుతోందని ఆరోపిస్తూ... తనకు సాయం చేయాలంటూ కాంగ్రెస్ పార్టీని ఆశ్రయించిందన్నారు. ఈ నేపథ్యంలో అంగన్వాడి నియామకాలపై దర్యాప్తు నిర్వహించాలని కోరారు. గతంలో జరిగిన విద్యా, వైద్య శాఖల్లో, రేషన్ డీలర్ల నియామకాలలో ఆరోపణలు వచ్చినట్లు గుర్తు చేశారు. వాటిని బట్టి చూస్తే అంగన్వాడీ నియామకాల్లో కూడా అవకతవకలు జరిగి ఉండొచ్చని తాము అనుమానిస్తున్నామన్నారు. కాబట్టి అంగన్వాడి నియామకాలపై దర్యాప్తు నిర్వహించి బాధితురాలకు న్యాయం చేయాలన్నారు. అర్హులైన పేదవారికి ఉద్యోగాలు దక్కాలే తప్ప, అంగ బలం, అర్థ బలం, రాజకీయ బలం ఉన్నవారికి , నాయకులు ఇచ్చిన పేర్లకు ఉద్యోగాలు కట్టబెట్టే పద్ధతి సరికాదన్నారు. అలా జరిగితే నోటిఫికేషన్లు ఇంటర్వ్యూలు ఇవన్నీ అనవసరమన్నారు. జిల్లాలో పాలన ఆరోపణలకు లోనవుతుందన్నారు. జిల్లాలో అర్హులకు దక్కాల్సిన ఉద్యోగాలు ధన బలం, రాజకీయ బలం ఉన్న నాయకులు, ఓ పత్రిక విలేఖరి కుటుంబ సభ్యులకు దక్కుతున్నాయన్నారు. దీన్ని జిల్లా ప్రజలు గమనిస్తున్నారన్నారు. అధికారులు అర్హులకు న్యాయం చేయాలన్నారు. ఈ సందర్భంగా బాధితురాలు కింతలి ఉషారాణి జాయింట్ కలెక్టర్ తో మాట్లాడుతూ తనకు తల్లిదండ్రులు, భర్త లేరని, ఉన్న ఇద్దరు పిల్లల్లో ఒకరు మానసిక వికలాంగుడని కుటుంబ పోషణ కష్టంగా ఉందని వాపోయారు. రోస్టర్ పాయింట్ల ప్రకారం తనకు 80 మార్కులు వస్తాయని, అన్ని అర్హతలు ఉన్న తనకు ఉద్యోగం ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ విషయమై దర్యాప్తు నిర్వహించడం జరుగుతుందని ఇన్చార్జి జిల్లా కలెక్టర్ / జాయింట్ కలెక్టర్ ఎస్ఎస్ శోభిక హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం తమ పార్టీ ఇంచార్జ్ బత్తిన మోహన్ రావు ఆదేశాల మేరకు నిర్వహించడం జరిగిందన్నారు.

## పంచాయతీ కార్యదర్శులతో ఎంపీడీవో సమీక్షా సమావేశం



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, ఏప్రిల్ 30:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండల ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఈనెల 29వ తారీఖున పెట్టిన వీడియో కాన్ఫరెన్స్ అంశాలపై జిల్లా పరిషత్ సీఈఓ పంచాయతీ సెక్రటరీలతో సమావేశం ఏర్పాటు చేసి మినిట్స్ పంపించాలని ఆదేశాలు ఇవ్వడంతో ఎంపీడీవో ఉమామహేశ్వరరావు ఈ సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. అలాగే ఒకటవ తేదీన పెన్షన్లు సక్రమంగా పంపిణీ చేయాలని, నూరు శాతం పెన్షన్ల పంపిణీకి చర్యలు చేపట్టాలని సూచించారు. అలాగే మరణ ధ్రువీకరణ పత్రాలు, మనమిత్ర ప్రోగ్రెస్ మీద వాటిలో ఏర్పడుతున్న సాంకేతిక సమస్యలపై చర్చించారు. అలాగే ఈ శ్రమ్ రిజిస్ట్రేషన్, ఆధార్ కార్డుల నమోదు,ఈ కేవైసీ, ఇతర ప్రభుత్వ పథకాలపై సమీక్షించారు. అలాగే గ్రామాలలో స్ప్రేయింగ్ సక్రమంగా చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఈవో పి ఆర్ డి పాపారావు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## 'జి.సి.సి అరకు వ్యాలీ కాఫీ' ఫ్రాంచై జీ ఔట్‌లెట్లు

- అరకు కాఫీ బ్రాండ్ గుర్తింపును రాష్ట్రవ్యాప్తంగా బలోపేతం
- గిరిజన్ కోఆపరేటివ్ కార్పొరేషన్ విశాఖపట్నం




**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్,విశాఖపట్నం, ఏప్రిల్ 30 :**సంస్థ సామర్థ్యం, ఉద్యోగుల అభివృద్ధికి ప్రగతిమయ చర్యలు ఇటీవలి సమీక్ష సమావే శంలో, గిరిజన్ కోఆపరేటివ్ కార్పొరేషన్ జి.సి.సి ఛైర్మన్, వైస్ ఛైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ కార్పొరేషన్ నిర్వహణ సామర్థ్యాన్ని పెంపొం దించేందుకు చేపట్టిన అనేక ప్రగతిశీల సంస్కర ణలను సమీ క్షించి, వాటిని అభినందించా రు.జూనియర్ అసిస్టెంట్ స్థాయి నుండి సీనియర్ అసిస్టెంట్ స్థాయికి, అలాగే సీనియర్ అసిస్టెంట్ నుండి జూనియర్ మేనేజర్ స్థాయికి ప్రమోషన్లు అమ లు చేయబడ్డాయి. ఫీల్డ్ స్థాయిలో మేనేజీరియల్ పోస్టుల్లో నెలకొన్న ఖాళీలను భర్తీ చేస్తూ,సంస్థ పనితీరును సమర్థవంతంగా మార్చే దిశగా ఇది కీలకమైన అడుగు.ఒక నెలలోపు సీనియర్ మేనేజర్ ఖాళీలను పూర్తిగా భర్తీ చేయాలని కార్పొరేషన్ సంకల్పించింది.ఆపరేషనల్ సామర్థ్యాన్ని పెంచే క్రమంలో, కంప్యూటర్ ఆపరేటర్లు మరియు కొన్ని కార్యనిర్వాహక పోస్టులను ఔట్‌సోర్సింగ్ ద్వారా నియమించా రు. ఈ చర్యలు ఫీల్డ్ మరియు హెడ్ ఆఫీస్ స్థాయిల్లో మద్దతు వ్యవస్థను బలోపేతం చేస్తా యి.ఇప్పటికే పనిచేస్తున్న ఉద్యోగులకు ప్రమోష న్లు ఇవ్వడమేగాక, డిపార్ట్‌మెంట్ల పనితీరు మెరు గుపర్చేలా కేస్ వర్కర్ల నియామక ప్రక్రియ కొన సాగుతోంది. జి.సి.సి అరకు వ్యాలీ కాఫీ' ఫ్రాంచై జీ ఔట్‌లెట్లు రాష్ట్రవ్యాప్తంగా స్థాపించేందుకు సంబంధిత షరతులు, నిబంధనలను ఖరారు చేశారు. ఈ చర్య గిరిజన ఉత్పత్తుల మార్కెట్ పరిధిని విస్తరించి, ఉపాధి అవకాశాలను పెంచు తుందనే నమ్మకంతో ముందుకెళ్తోంది. అదే సమయంలో అరకు కాఫీ బ్రాండ్ గుర్తింపును రాష్ట్రవ్యాప్తంగా బలోపేతం చేస్తుంది.

## రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్, చోడవరం ఎమ్మెల్యే ని మర్యాదపూర్వకంగా కలిసిన కోట్ని బాలాజీ





**చోడవరం పెన్ పవర్ ఏప్రిల్ 30 :**ఉమ్మడి విశాఖ జిల్లా డిసిఎం ఎస్ ( డిస్ట్రిక్ట్ కోఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీస్) చైర్మన్ గా నియమితులైన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కోట్ని బాలాజీ,చోడవరం నియోజకవర్గం ఎమ్మెల్యే ని, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్,అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బత్తుల తాతయ్య బాబు ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు.

# సింహాద్రి అప్పన్న చందనోత్సవంలో విషాదం









**గోడ కూలి 7 మంది భక్తులు మృతి**

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం ఏప్రిల్ 30:** విశాఖపట్నం సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనృసింహ స్వామి దేవస్థానంలో చందనోత్సవం సందర్భంగా ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. భక్తుల రద్దీ మధ్య రాత్రి కురిసిన భారీ వర్షాలకు ఒక సిమెంట్ గోడ కూలిపోవడంతో ఏడుగురు భక్తులు మృతిచెందారు. స్వామివారి నిజరూప దర్శనానికి విచ్చేసిన భక్తులపై గోడ కూలింది.ప్రమాద స్థలానికి వెంటనే చేరుకున్న ఎన్డీఆర్ఎఫ్ బృందాలు, అధికారులు సహాయక చర్యలు ప్రారంభించాయి. గాయపడ్డవారిని ఆసుపత్రికి తరలించారు. అత్యంత విషాదకరమైన ఘటన ఒకే కుటుంబానికి చెందిన నలుగురు మృతి చెందడం కంటతడి పెట్టించింది.

## స్థల సేకరణకై తహసిల్దార్ ఆధ్వర్యంలో గ్రామసభ



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఏప్రిల్ 30:**అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం చౌడురాయిలో తోకరాయి గ్రామానికి అవసరమైన భూమి స్వాధీనం కోసం మండల తహసీల్దార్ టి రామకృష్ణ ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించారు.గ్రామ పెద్దలు, భూమి యజమానులు, పంచాయితీ సెక్రటరీ, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు. గత ఏడాది వరదల వల్ల భూస్థలనం జరిగి రాళ్ళు, బండలు ఇళ్లపై పడటంతో తోకరాయి మరియు దారకొండ పంచాయితీల ప్రజలు భయాందోళనకు గురయ్యారు. దీనితో ప్రభుత్వం వారికి భద్రమైన ప్రాంతంలో గృహాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. చూడబడిన స్థలం చౌడరాయి పంచాయితీలో గుమ్మి రేవుల వారికి చెందినది. జిల్లా కలెక్టర్ ఇటీవలే ఈ గ్రామాలను సందర్శించారు. అయితే గత సంఘటనల ప్రభావంతో రైతులు భూమిని ఇవ్వడంలో ఆలస్యం చేస్తున్నారు. గ్రామ సభలో మహిళలు, పురుషులు, పిల్లలు, పెద్దలు హాజరయ్యారు.

## :మూడు రకాలుగా నష్ట పోయిన జీడీ రైతులు



**కురుపాం, పెన్ పవర్,ఏప్రిల్ -30,**ఈ ఏడాది జీడీ రైతులు మూడు రకాలుగా నష్ట పోయారని గిరిజన సంక్షేమ సంఘం ఉత్తరాంధ్ర ప్రధాన కార్యదర్శి పాలక రంజిత్ కుమార్ అన్నారు.
ఈ మేరకు బుధవారం గుమ్మ లక్ష్మి పురంలో ఒక ప్రకటన విడుదల చేసారు.
ఈ సందర్బంగా రంజిత్ కుమార్ మాట్లాడుతూ.
ఈ ఏడాది
జీడీ రైతు ఆశించిన స్థాయిలో పంట దిగుబడి రాక, పండిన పంట సకాలంలో అధికారులు కొనుగోలు చేయక, రాష్ట్ర ప్రభుత్వం జీడీ రైతుకు మేలు చేసే ఆలోచన, నిర్ణయాలు చేయక ఇలా మూడురకాలుగా జీడీ రైతులు, ప్రాధానంగా గిరిజనులు నష్ట పోయారని రంజిత్ కుమార్ వివరించారు.
ఇప్పటికైనా జీడీ రైతుకు, జీడీ సాగు చేసిన గిరిజన రైతులకు ఆదుకునే విధంగా రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా కలెక్టర్, ఐ టీ డి ఏ, పి ఓ లు చర్యలు తీసుకోవాలని రంజిత్ కుమార్ డిమాండ్ చేసారు.

## పవిత్రమైన సింహాచలంలో ఇలాంటి సంఘటన చాలా దురదృష్టకరం మంత్రి నాదెండ్ల మనోహర్





**విశాఖ దక్షిణం, పెన్ పవర్, ఏప్రిల్ 30 :**సింహాచలం క్షేత్రం ఆవరణలో గోడ కూలి గాయ పడిన వారి కుటుంబాలను పరామర్శించిన మంత్రి నాదెండ్ల మనోహర్, మెరుగైన చికిత్స అందిస్తామని, అండగా ఉంటామని భరోసా ఇచ్చిన మంత్రి నాదెండ్ల మనోహర్ పవిత్రమైన సింహాచలంలో ఇలాంటి సంఘటన చాలా దురదృష్టకరం ఉదయం నుంచి చంద్రబాబు పవన్ కళ్యాణ్ అన్ని విధాల ఆదుకునేలాగా సమీక్షలు జరిపారు.వీరి మరణం వాళ్ళ కుటుంబాలకి తీరని లోటు ఏడుగురులో ఇద్దరు జనసేన క్రియాశీలక కార్యకర్తలు చనిపోవడం పార్టీకి బాధ కలిగించింది.మా అందరి తరపున వాళ్ళ కుటుం బాలకి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తు న్నాం. ఈ సంఘటనపై పూర్తి విచారణ జరిపిస్తున్నాం. బాధితులకు జనసేన పార్టీ, ముఖ్యమం త్రి పవన్ కళ్యాణ్ అండగా ఉంటారు.ప్రభుత్వం తరుపున అన్ని రకాలుగా అండగా ఉంటామని, బాధిత కుటుంబాలని హామీ ఇచ్చి, ధైర్యం చెప్పారు..
పరామర్శించిన వారిలో హెూం శాఖ మంత్రి వంగలపూడి అనిత ఎమ్మెల్యే లు పంచకర్ల రమేష్ బాబు లోకం నాగ మాధవి ఉన్నారు

## తాటిచెట్టు పైనుండి పడిన వ్యక్తి కి తీవ్రగాయాలు.



**వంగర పెన్ పవర్ఏప్రిల్ 30:** తాటిచెట్టు మీద నుండి నేల మీద పడి వ్యక్తికిగాయాలయ్యాయి. మండలంలో అరసాడ గ్రామానికి చెందిన దవర సింగ్ పైడయ్య కొద్ది రోజుల నుండి తాటికాయలు అమ్ముకుని జీవనం సాగిస్తున్నాడు. బుధవారం ఉదయం 11 గంటల ప్రాంతంలో గ్రామం దగ్గరలో ఉన్న పొలాల్లోకి వెళ్లి తాటికాయలు కోసం తాటి చెట్టు ఎక్కగా, తాటికాయలు వేలాడుతుంది మోగు కమ్మ పైకి వెళదామ నుకున్న క్రమంలో చేతు
లో ఉన్న గెల ఒక్కసారి జారి పడిపోవడంతో క్రింద పడిపోయాడు. దీంతో అతని ఎడమ చేయి బుజము దగ్గర జాయింట్ కు తీవ్ర గాయమైంది.కుడిపక్క ఉన్న ఎముకలు విరిగాయని వైద్యులు చెబుతున్నారు. ఇంట్లో కష్టపడిన మనిషికి ప్రమాదం జరగడంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీర వుతున్నారు. ప్రభుత్వం ఆదుకోవాలని కుటుంబ సభ్యులు వేడుకుంటున్నారు.

# ఘోర ప్రమాదంపై తీవ్ర ఆవేదన వ్యక్తం విశాఖ ఎం.పీ. భరత్

- బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం.
- బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటాం విశాఖ ఎం.పీ భరత్



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, ఏప్రిల్ 30** :సింహాచలం దేవస్థానంలో బుధవారం చోటు చేసుకున్న ఘోర ప్రమాదంపై విశాఖ ఎం.పీ. భరత్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషాద ఘటనలో ప్రాణాలు కోల్పోయిన భక్తుల కుటుం బాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. వారి పట్ల రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ ఘటనపై త్రిసభ్య కమిటీ ద్వారా సమగ్రంగా దర్యాప్తు జరుపుతున్నట్లు వెల్లడించారు. గాయ పడిన భక్తులకు మెరుగైన వైద్య సేవలు అందించేలా తక్షణ చర్యలు చేపట్టినట్టు తెలిపారు. సహాయ కార్యక్రమాలు వేగంగా కొనసాగుతున్నాయని చెప్పారు. దుర్ఘటనకు గల నిర్దిష్ట కారణాలను తెలుసుకునేందుకు ప్రభుత్వం ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేసిందని ఎంపీ తెలిపారు. ఈ కమిటీ నివేదిక ఆధారంగా బాధ్యులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరిం చారు. ప్రజల భద్రతే ప్రభుత్వానికి ప్రథమ ప్రాధా న్యత అని అన్నారు.

# మంత్రి కందుల దుర్గేష్ కి ఆల్ ది బెస్ట్ చెప్పిన సీఎం చంద్రబాబు



**నిడదవోలు, పెన్ పవర్, స్టాఫ్ రిపోర్టర్, ఏప్రియల్ 30:**వియత్నాంలో జరిగే బుద్ద భగవానుని అవశేషాల ప్రదర్శన కార్యక్రమ నిర్వహణ బాధ్యతను కేంద్ర మైనార్టీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజుజు, మంత్రి కందుల దుర్గేష్ కి అప్పగిస్తూ పీఎంవో ఆదేశాలు జారీ నేపథ్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని మర్యాద పూర్వకంగా కలిసిన మంత్రి కందుల దుర్గేష్. బుధవారం న్యూఢిల్లీకి బయలుదేరుతున్న క్రమంలో నిర్వహణ బాధ్యతను సమర్థవంతంగా నిర్వహించాలని సూచిస్తూ రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ ఆల్ ది బెస్ట్ తెలిపిన సీఎం చంద్రబాబు. మే 1 నుండి 6 వరకు వియత్నాం పర్యటనలో ఉండనున్న మంత్రి దుర్గేష్. అనంతరం న్యూఢిల్లీ మీదుగా విజయవాడకు మంత్రి కందుల దుర్గేష్ రావడం జరుగుతుందని సమాచారం.

# తూతూ మంత్రంగా విచారణలు





- మంత్రులు, అధికారులు,ఆలయాన్ని నడిపే బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి
- మృతుల కుటుంబాలకు కోటి చొప్పున పరిహా రం ఇవ్వాలి.
- సింహాచలం దుర్ఘటనకు ముమ్మాటికీ ప్రభుత్వా నిదే బాధ్యత
- ప్రభుత్వ నిర్లక్ష్యానికి ఏడుగురు భక్తుల దుర్మరణం
- 70 అడుగుల పొడవు. 10 అడుగుల ఎత్తుతో గోడ
- కేవలం ఆరు రోజుల క్రితమే పనులు మొదలు పెట్టారు
- నాలుగు రోజుల్లో అంటే.. రెండ్రోజుల క్రితమే పూర్తి చేశారు
- ఎలాంటి కాలమ్స్ లేకుండా అంత పెద్ద గోడ నిర్మాణం
- రీఇన్‌ఫోర్స్‌డ్ కాంక్రీట్‌తో ఆ పెద్ద గోడ నిర్మించాలి
- కానీ అలా కాకుండా ఫ్లైయాష్ ఇటుకలతో నిర్మించారు
- నాసిరకంగా నాలుగు రోజుల్లో అంత గోడ నిర్మించారు వైయస్ జగన్ ఆక్షేపణ
- చందనోత్సవం ఎప్పుడు అన్నది ప్రభుత్వానికి తెలియదా
- ఆరోజు లక్షల మంది భక్తులు వస్తారని కూడా తెలియదా
- అలాంటప్పుడు గోడ నిర్మాణంలో ఎందుకంత ఆలస్యం
- కనీసం టెండర్లు కూడా పిలవకుండా పనులెలా ఇచ్చారు?
- పచ్చిగా ఉన్న గోడ వద్ద ఎందుకు క్యూలైన్ ఏర్పాటు చేశారు?
- అక్కడ అంత మంది భక్తులను ఎలా నిలబెట్టారు?సూటిగా ప్రశ్నించిన వైయస్ జగన్
- మృతుల కుటుంబాలకు ప్రకటించిన పరిహారం సరిపోదు
- వారికి కోటి రూపాయల చొప్పున పరిహారం ఇవ్వాలి
- ఎల్జీ పాలిమర్స్ దుర్ఘటన జరిగితే మేము అలాగే ఇచ్చాం
- అందుకే ప్రభుత్వం రూ.25 లక్షలకు బదులు కోటి ఇవ్వాలి
- ఈ ప్రభుత్వం ఇవ్వకపోతే, మా ప్రభుత్వం వచ్చాక ఇస్తుంది
- మిగిలిన రూ.75 లక్షల పరిహారాన్ని మేము తప్పనిసరిగా ఇస్తాం వైయస్ జగన్ వెల్లడి
- చంద్రబాబు అధికారంలోకి వచ్చి దాదాపు 11 నెలలు
- అప్పటి నుంచి పలు చోట్ల అపశృతులు. దుర్ఘటనలు
- తిరుపతిలో వైకుంఠ ఏకాదశి టోకెన్ల జారీ కేంద్రం వద్ద దుర్ఘటన
- తొక్కిసలాట జరిగి ఏకంగా ఆరుగురి దుర్మరణం
- గతంలో ఏనాడూ అలాంటి ఘటనలు చోటు చేసుకోలేదు
- అక్కడా, ఇక్కడా ప్రభుత్వ నిర్లక్ష్యమే ప్రధాన కారణం తేల్చి చెప్పిన వైయస్ జగన్
- దుర్ఘటన జరిగిన తర్వాత చంద్రబాబు వస్తారు
- ఎంక్వైరీ కమిటీ వేస్తున్నట్లు ఆర్భాటంగా ప్రకటిస్తారు
- కానీ ఏ చర్యా తీసుకోరు. కారణం సీఎం చంద్రబాబు
- తిరుపతి ఘటన తర్వాత ఎస్పీని బదిలీ చేశారు
- ఆ తర్వాత ఇంకా మంచి పోస్టింగ్ ఇచ్చారు
- చంద్రబాబు మోచేతినీళ్లు తాగే వ్యక్తి సుబ్బారా యుడు
- సింహాచలంలో మంత్రుల కమిటీ ఏం పర్యవేక్షించింది?
- లక్షలాది భక్తులు వచ్చే చోట, తగిన ఏర్పాట్లు ఎందుకు లేవు?
- భక్తులంటే అంత నిర్లక్ష్యమా? వారి ప్రాణాలంటే లెక్క లేదా?
- గట్టిగా నిలదీసిన వైయస్ జగన్

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం, ఏప్రిల్ 30 :** సింహాచలంలోని శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వా మి వారి ఆలయంలో గోడ కూలి మరణించిన వారి కుటుంబ సభ్యులను మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్‌సీపీ అధ్యక్షుడు వైయస్ జగన్‌మోహా న్‌రెడ్డి పరామర్శించారు. చందనోత్సవం సంద ర్భంగా బుధవారం తెల్లవారుజామున స్వామి వారిని దర్శించుకునేందుకు రూ.300 టికెట్ కొనుక్కుని క్యూలో నిల్చున్న వారిపై గోడ కూల డంతో ఏడుగురు దుర్మరణం చెందారు. ఈ ఘటనలో దంపతులతో సహా, ఒకే కుటుంబా నికి చెందిన నలుగురు మృతి చెందారు.

తాడేపల్లి నుంచి విశాఖ వచ్చిన వైయస్ జగన్, నేరుగా చంద్రంపాలెం చేరుకుని, అక్కడ ఉమామహేష్, శైలజ భౌతికకాయాలకు నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు అనంతరం అక్కడే వైయస్ జగన్ మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన ఏమన్నారంటే.తెలిసి కూడా ఎందుకం త నిర్లక్ష్యం?: సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసిం హస్వామి చందనోత్సవం సందర్భంగా స్వామి వారి దర్శనం కోసం వచ్చినవారు ఇలా చనిపోవ డం దురదృష్టకరం. ఈ ఘటనలో చనిపోయిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియ జేస్తున్నాను. చనిపోయిన వారి ఆత్మలు శాంతిం చాలి. బుధవారం జరిగిన ఈ ఘటన. గతంలో తిరుపతిలో జరిగిన తొక్కిసలాట. ఏది చూసి నా. ఈ ప్రభుత్వాన్ని ఒక్కటే అడుగుతున్నాను. ఏరోజు చందనోత్సవం జరుగుతుంది?. ఏరోజు వైకుంఠ ఏకాదశి అనేది ప్రభుత్వానికి తెలియ దా? ఆయా రోజుల్లో లక్షల మంది భక్తులు వస్తారని కూడా తెలుసు. అయినా నిర్లక్ష్యంతో పలువురి ప్రాణాలు బలిగొన్నారు. తిరుపతిలో ఆరుగురిని పొట్టన పెట్టుకున్నారు. భద్రతా సిబ్బందిని చంద్రబాబు కుప్పం పర్యటనకు పంపారు. వైకుంఠ ఏకాదశి రోజున స్వామి వారి దర్శనం టోకెన్ల కోసం పెద్ద సంఖ్యలో తరలి వచ్చిన భక్తులందరినీ ఒక పార్కులో ఉంచి, ఒకేసారి వదలడంతో తిరుపతిలో తొక్కిసలాట జరిగింది. ఆ దుర్ఘటనలో ఆరుగురు మరణిం చారు.అడుగడుగునా నిర్లక్ష్యం. లేని ఏర్పాట్లు: ఇక్కడ చందనోత్సవం రోజు లక్షల మంది భక్తు లు వస్తారు. అప్పన్నస్వామి నిజరూప దర్శనం కోసం వస్తారని తెలిసినా, ఏర్పాట్లు దారుణంగా ఉన్నాయి. కనీసం తాత్కాలిక టాయిలెట్లు కూడా లేవు. చివరకు క్యూలైన్లలో మంచినీటి సదుపాయం కూడా కల్పించలేదు.నాసిరకంగా గోడ నిర్మాణం:ఇక ఘటన జరిగిన స్థలం చూస్తే.. ఆరు రోజుల క్రితం గోడ కట్టడం మొదలు పెట్టారు. రెండు రోజుల క్రితం పనులు పూర్తి చేశారు. 20 మీటర్ల పొడవు గోడ. అంటే దాదాపు 70 అడుగుల గోడ. ఎత్తు 10 అడుగులు. నాలుగు రోజుల్లో గోడ కట్టారు. ఎక్కడా కాలమ్స్ లేవు. రీఇన్‌ఫోర్స్‌డ్ కాంక్రీట్ గోడ కట్టాలి. దానికి టెండర్లు పిలవలేదు.

మంత్రుల పర్యవేక్షణ అంటారు. 5గురు సభ్యుల కమిటీ పర్యవేక్షణ అంటారు. కనీసం టెండర్లు కూడా పిలవకుండా పని ఎలా ఇచ్చారు? నాలుగు రోజుల్లోనే అంతపెద్ద గోడ ఎలా కట్టారు?.టెండర్లు పిలవకుండానే గోడ నిర్మాణం:

చంద్రబాబునాయుడు అధికారంలోకి వచ్చి దాదాపు ఏడాది అవుతోంది. చందనోత్సవం ఎప్పుడు జరిగేది మీకు తెలియదా? అది తెలిసినప్పుడు, ఈ గోడ నిర్మాణం ముందే ఎందుకు చేయలేదు?ఇదే చంద్రబాబునాయు డుని అడుగుతున్నాను. కేవలం ఆరు రోజుల క్రితం గోడ పనులు మొదలుపెట్టి, రెండు రోజుల క్రితం పూర్తి చేశారు. అంత ముఖ్యమైన పనిని ఎందుకంత ఆలస్యం చేశారు? కనీసం టెండర్లు కూడా పిలవకుండా, ఇష్టం వచ్చినవారికి అప్పగించడం ధర్మమేనా?.70 అడుగుల గోడ. 10 అడుగుల ఎత్తు. కనీసం కాలమ్స్ కూడా లేకుండా ఫ్లైయాష్ ఇటుకలతో కట్టడం ఎంత వరకు సబబు?. రీఇన్‌ఫోర్స్ కాంక్రీట్‌తో కట్టకపోతే, గోడ ఎలా నిలబడుతుంది?. రెండు రోజుల క్రితమే గోడ నిర్మాణం పూర్తైంది. అది తెలిసి కూడా, ఆ గోడ పక్కనే అంత మంది భక్తులను ఎలా నిలబెట్టారు?. కొత్త గోడ అని తెలుసు. అయినా ఎలా భక్తులను గోడ పక్కన నిలబెట్టారు?.తిరుపతిలో గతంలో ఎన్నడూ తొక్కిసలాట జరగలేదు. కానీ, గత జనవరిలో జరిగిన తొక్కిసలాటలో ఆరుగురు చనిపోయా రు. నిర్లక్ష్యానికి ప్రతీకగా ఇక్కడ ఏడుగురు చనిపోయారు. ఇటీవలే శ్రీకూర్మం గుడిలో తాబేళ్లు చనిపోవడం చూశాం. టీటీడీ గోశాలలో ఏ విధంగా గోవులు చనిపోయాయో చూశాం. కడప జిల్లాలో కాశినాయన ఆశ్రమంలో కలెక్టర్ స్వయంగా బుల్డోజర్లతో కూల్చారో చూశాం. కేవలం ఈ 11 నెలల కాలంలో చంద్రబాబు హయాంలో జరుగుతున్న ఘటనలు. వ్యవస్థ లపై ఆయన చూపుతున్న అశ్రద్ధకు ఇవన్నీ నిదర్శనం. చంద్రబాబునాయుడది ప్రతిదీ పబ్లిసిటీ. ఎప్పుడూ డైవర్షన్ పాలిటిక్స్. గతంలో కూడా గోదావరి పుష్కరాల్లో ఆయన పబ్లిసిటీ పిచ్చికి 29 మంది చనిపోయారు.ఏ ఘటన జరిగినా, ఆ తర్వాత వస్తాడు. ఎంక్వైరీ కమిషన్ అంటాడు, కానీ, ఎక్కడా ఏ చర్య ఉండదు. ఎందుకంటే వాటిలో ఆయనే దోషి కాబట్టి. తిరుపతి తొక్కిసలాట జరిగిన తర్వాత ఎంక్వైరీ అన్నాడు. ఏం చేశాడు? ఎస్పీని ట్రాన్స్‌ఫర్ చేసి, ఇంకా మంచి పోస్టింగ్ ఇచ్చాడు. సుబ్బారాయు డు అనే అధికారి చంద్రబాబు మోచేతి నీళ్లు తాగుతారు.ఎక్కడైనా తప్పు జరిగితే, కఠిన చర్యలు ఉండాలి. అధికారుల యూనిఫామ్ విప్పించాలి. కానీ, చంద్రబాబు ఏం చేసినా, ప్రతిదీ డైవర్షనే.మంత్రుల బాధ్యతా రాహిత్య మాటలు ఈ ఘటన జరిగిన వెంటనే మంత్రులు ఇచ్చిన స్టేట్‌మెంటు చూస్తే,ఈ గోడ ఎవరి హయాంలో కట్టారు? కాంట్రాక్టర్ ఎవరో తెలుసు కుని, కఠిన చర్య తీసుకుంటాం అన్నారు. కానీ, ఈ గోడ కట్టింది వారి హయాంలోనే అని తెలిశా క, ఆ గోడ ఎలా కట్టారో? ఏ మెటేరియల్‌తో కట్టారో తమకేం తెలుసని మాట మార్చారు.

అన్నీ తెలిసి కూడా కొత్త గోడ పక్కన భక్తులను ఎలా నిలబెట్టారు? అంటే ప్రతి చోటా నిర్లక్ష్యమే స్పష్టంగా కనిపిస్తోంది.కోటి చొప్పున ఇవ్వాలి:

ఇక్కడికి నేను వస్తున్నానని తెలిసి, ఇక్కడ చనిపోయిన వారి కుటుంబాలకు రూ.25 లక్షల పరిహారం ప్రకటించారు. గతంలో విశాఖలో ఎల్జీ పాలిమర్స్‌లో దుర్ఘటన జరిగితే, సీఎంగా ఉన్న నేను, చనిపోయిన వారి కుటుంబాలకు కోటి చొప్పున ఇచ్చాం. ఇప్పుడు ప్రభుత్వం తప్పిదం వల్ల ఈ ఘటన జరిగితే, ప్రభుత్వం ఏం చేస్తోంది? వారికి తగిన పరిహారం ఎందుకు ఇవ్వడం లేదు?.అందుకే వారు ఈ ప్రభుత్వం ఇచ్చినా, ఇవ్వకపోయినా, మా ప్రభుత్వం వచ్చిన తర్వాత, గుర్తు పెట్టుకుని, ఆ బ్యాలెన్స్ రూ.75 లక్షలు కచ్చితంగా ఇస్తాం. ఇదే నా మాట.గోడ కూలేటప్పుడు ఫ్లెక్సీ మాదిరిగా ఊగిందట. 70 అడుగుల పొడవు. 10 అడు గుల ఎత్తు గోడ. నాసిరకం పనులు. వీటిపై అందరూ ఆలోచించాలి. సీఎం చంద్రబాబు కూడా మానవతా దృక్పథంతో ఆలోచించాలి. మృతుల కుటుంబాలకు కోటి చొప్పున పరిహా రం ఇవ్వాలి.ఇంకా మంత్రులు, అధికారు లు, ఆలయాన్ని నడిపే బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. అప్పుడే ఇలాంటి ఘటనలు పునరావృతం కావని వైయస్ జగన్ స్పష్టం చేశారు.



# సింహాచలం దుర్ఘటనకు ముమ్మాటికీ ప్రభుత్వానిదే బాధ్యత





## ఘటనకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

## మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం ఏప్రిల్ 30:** ప్రభుత్వ నిర్లక్ష్యానికి ఏడుగురు భక్తుల దుర్మరణం.

70 అడుగుల పొడవు. 10 అడుగుల ఎత్తుతో గోడ కేవలం ఆరు రోజుల క్రితమే పనులు మొదలుపెట్టీ నాలుగు రోజుల్లో అంటే.. రెండ్రోజుల క్రితమే పూర్తి చేయడం,ఎలాంటి కాలమ్స్ లేకుండా అంత పెద్ద గోడ నిర్మాణం అధికారుల పర్యవేక్షణ నిర్లక్ష్యం కనిపిస్తున్నాయనీ,రీఇన్‌ఫోర్స్‌డ్ కాంక్రీట్‌తో ఆ పెద్ద గోడ నిర్మించాలి కానీ అలా కాకుండా ఫ్లైయాష్ ఇటుకలతో నిర్మించారని,నాసిరకంగా నాలుగు రోజుల్లో అంత గోడ నిర్మించారని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఆక్షేపించారు.

చందనోత్సవం ఎప్పుడు అన్నది ప్రభుత్వానికి తెలియదా?ఆరోజు లక్షల మంది భక్తులు వస్తారని కూడా తెలియదా?అలాంటప్పుడు గోడ నిర్మాణంలో ఎందుకంత ఆలస్యం? కనీసం టెండర్లు కూడా పిలవకుండా పనులెలా ఇచ్చారు?పచ్చిగా ఉన్న గోడ వద్ద ఎందుకు క్యూలైన్ ఏర్పాటు చేశారు?

అక్కడ అంత మంది భక్తులను ఎలా నిలబెట్టారు?అని ఆయన ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు మృతుల కుటుంబాలకు ప్రకటించిన పరిహారం సరిపోదని వారికి కోటి రూపాయల చొప్పున పరిహారం ఇవ్వాలి.

మా ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడుఎల్జీ పాలిమర్స్ దుర్ఘటన జరిగితే మేము అలాగే ఇచ్చామని,

అందుకే ప్రభుత్వం రూ.25 లక్షలకు బదులు కోటి ఇవ్వాలి కూటమి ప్రభుత్వం ఇవ్వకపోతే,మా ప్రభుత్వం వచ్చాక ఇస్తుందని,

మిగిలిన రూ.75 లక్షల పరిహారాన్ని మేము తప్పనిసరిగా ఇస్తామని వైయస్ జగన్ వెల్లదించారు.

చంద్రబాబు అధికారంలోకి వచ్చి దాదాపు 11 నెలలు

అప్పటి నుంచి పలు చోట్ల అపశృతులు. దుర్ఘటనలు

తిరుపతిలో వైకుంఠ ఏకాదశి టోకెన్ల జారీ కేంద్రం వద్ద దుర్ఘటన

తొక్కిసలాట జరిగి ఏకంగా ఆరుగురి దుర్మరణం

గతంలో ఏనాడూ అలాంటి ఘటనలు చోటుచేసుకోలేదు

అక్కడా, ఇక్కడా ప్రభుత్వ నిర్లక్ష్యమే ప్రధాన కారణం అని అన్నారు.

దుర్ఘటన జరిగిన తర్వాత చంద్రబాబు వస్తారు

ఎంక్వైరీ కమిటీ వేస్తున్నట్లు ఆర్భాటంగా ప్రకటిస్తారు

కానీ ఏ చర్యా తీసుకోరు. కారణం సీఎం చంద్రబాబు

తిరుపతి ఘటన తర్వాత ఎస్పీని బదిలీ చేశారు

ఆ తర్వాత ఇంకా మంచి పోస్టింగ్ ఇచ్చారు

చంద్రబాబు మోచేతినీళ్లు తాగే వ్యక్తి సుబ్బారాయుడు

సింహాచలంలో మంత్రుల కమిటీ ఏం పర్యవేక్షించింది?

లక్షలాది భక్తులు వచ్చే చోట, తగిన ఏర్పాట్లు ఎందుకు లేవు?భక్తులంటే అంత నిర్లక్ష్యమా? వారి ప్రాణాలంటే లెక్క లేదా?అని ఆయన గట్టిగా ప్రభుత్వనీ దుయ్యబట్టారు.

శ్రీ వరాహ లక్ష్మీ నరసింహస్వామి వారి ఆలయంలో గోడ కూలి మరణించిన వారి కుటుంబ సభ్యులను మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్‌సీపీ అధ్యక్షుడు శ్రీ వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి పరామర్శించారు. చందనోత్సవం సందర్భంగా బుధవారం తెల్లవారుజామున స్వామి వారిని దర్శించుకునేందుకు రూ.300 టికెట్ కొనుక్కుని క్యూలో నిల్చున్న వారిపై గోడ కూలడంతో ఏడుగురు దుర్మరణం చెందారు. ఈ ఘటనలో దంపతులతో సహా, ఒకే కుటుంబానికి చెందిన నలుగురు మృతి చెందారు.

తాడేపల్లి నుంచి విశాఖ వచ్చిన శ్రీ వైయస్ జగన్, నేరుగా చంద్రంపాలెం చేరుకుని, అక్కడ ఉమామహేష్, శైలజ భౌతికకాయాలకు నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు.

## మానవ సేవే-మాధవ సేవ బొప్పన రాధమ్మ



**లింగపాలెం, పెన్ పవర్, ఏప్రిల్:30:**యస్ సి సెల్నియోజకవర్గ అధ్యక్షులు పల్లి శ్రీను అధ్యర్యంలో ఆసన్నగూడెం గ్రామంలో యాక్సిడెంట్ వల్ల కాలు కోల్పోయిన యర్రా బ్రహ్మయ్యా అను వ్యక్తి కి బొప్పన రాదమ్మ ఆర్థిక సహాయంతో 182 వ ట్రై సైకిల్ ను అందించటం జరిగింది,ఈకార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు మామిడిపల్లి శ్రీను,ప్రధాన కార్యదర్శి మాజీ సర్పంచ్ యర్రా శ్రీను,సీనియర్ నాయకులు పొదిల జేమ్స్,యలమర్తి బలరాం,కుప్పాల నారాయణ,పొన్నూరు వెంకటేష్,యలమర్తి వెంకటేష్,యర్రా కిషోర్తదితరులు పాల్గొన్నారు.

## పల్లె నిద్ర కార్యక్రమంలో సిఐ రాజశేఖర్ యస్ ఐ ఎంకన్న బాబు







**లింగపాలెం, పెన్ పవర్, ఏప్రిల్:30:**యడవల్లి పంచాయతీ లో నిన్న రాత్రి పల్లె నిద్ర కార్యక్రమంలో పాల్గొన్న ధర్మాజీ గూడెం ఎస్సై ఎంకన్న బాబు, చింతలపూడి సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్, గ్రామస్తులతో మాట్లాడుతూ యువత అసాంఘిక కార్యక్రమాల్లో పాల్గొనకుండా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని గ్రామస్తులకు తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పంచాయితీ సర్పంచ్ కట్టుబోయిన రమేష్ పాల్గొన్నారు.

## పి యమ్ సూర్య ఘర్ సోలార్ ఎనర్జీ బ్రాంచ్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్



**చింతలపూడి, పెన్ పవర్, ఏప్రిల్:30:** పట్టణం, పాత బస్టాండ్ లో గల కేతుపల్లి కాంప్లెక్స్ లో నూతనంగా ఏర్పాటు చేసిన పి యమ్ సూర్య ఘర్ సోలార్ ఎనర్జీ ఆఫీస్ బ్రాంచ్ ను ప్రారంభించిన శాసన సభ్యులు సొంగా రోషన్ కుమార్, ఆయనతో పాటు మాజీ ఏఎంసి చైర్మన్ జగ్గవరపు ముత్తారెడ్డి, జనసేన పట్టణ అధ్యక్షులు చీదరాల మధుబాబు, బీజేపీ పట్టణ అధ్యక్షురాలు విజయకుమారి కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా లక్ష్మీనరసింహస్వామి చందనోత్సవం





**కాజులూరు,పెన్ పవర్,ఏప్రిల్ 30:** ఆర్యావటం శివారు చందాలవారిపేటలో బుధవారం శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి (సింహాద్రి అప్పన్న) చందన వార్షికోత్సవాని భక్తులు ఘనంగా నిర్వహించారు.వేదపండితుల ఆధ్వర్యంలో తెల్లవారుజామున ఐదు గంటల నుంచి స్వామి వారికి సంకల్పం, విష్వక్సేనారాధన,చందనం తొలగించుట, పంచామృతన్నపనం,అర్చన, బాలాభోగనివేదన,మంగళ హారతి తదితర ప్రతేక పుజా కార్యాక్రమాలు నిర్వహించారు .ఉదయం ఎనిమిది గంటల నుంచి సాయంత్రం నాలుగు గటంల వరకూ స్వామి వారి నిజరూప దర్శనం కల్పించారు. స్వామి నిజరూప దర్శనం చేసుకునేందుకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు.సాయంత్రం నాలుగు గంటల నుంచి చందన సమర్పణ చేసి స్వామి వారి తిరుకళ్యాణోత్సవం, పూర్ణాహూతి తదితర కార్యక్రమాలు నిర్వహించారు.నిర్వాహక కమిటీ సభ్యులు పరిశర గ్రామాల నుంచి స్వామి వారి దర్శనానికి వచ్చిన భక్తులకు త్రాగునీరు,అల్పాహారం తదితర వసతులతోపాటు ఆలయ ప్రాంగణంలో అన్న సమారాధన నిర్వహించారు.

# బెట్టింగ్ లపై ప్రజలకు అవగాహనా కార్యక్రమం






**చింతలపూడి, పెన్ పవర్, ఏప్రిల్:30:**ఇన్స్పెక్టర్ సిహెచ్ రాజశేఖర్ ఎస్ఐ కుటుంబరావు లు బెట్టింగ్ ల వలన కలిగే అనర్థాలను గురించి చింతలపూడి లో ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించినారు ఏలూరు జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్, ఐ పి యస్ ఆదేశాల పై జంగారెడ్డిగూడెం డీఎస్పీ శ్రీ యు. రవిచంద్ర పర్యవేక్షణలో పట్టణంలోని పలు ప్రాంతాల్లో మిత్రమా బెట్టింగ్ లు అంటే అప్పులు, అబద్ధాలు, అరెస్టులు అనే శీర్షికతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించిన ఇన్స్పెక్టర్,చింతలపూడి సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ సిహెచ్. రాజశేఖర్, చింతలపూడి ఎస్ఐ శ్రీ కుటుంబరావు, వారి పోలీస్ సిబ్బంది సంయుక్తంగా నిర్వహించారు,

ఈ కార్యక్రమంలో చింతలపూడి ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ బెట్టింగ్ వ్యసనం ఎలా వ్యక్తిగత, కుటుంబ, సమాజ జీవనంపై తీవ్ర ప్రభావం చూపుతోందో అనే విషయాలపై వివరంగా ప్రజలకు అవగాహన కల్పించారు,బెట్టింగ్ చేస్తే ఓడేది మన జీవితమే అనే సందేశంతో యువతలో చైతన్యం కల్పించే ప్రయత్నం చేశార,బెట్టింగ్ కు బానిసలవుతున్న వారిని గుర్తించి వారికి మానసిక మద్దతు, సలహాలు అందించేందుకు పోలీస్ శాఖ సన్నద్ధంగా ఉందని తెలియ చేసినారు,ప్రజలు గోప్యంగా సమాచారం అందించాలంటే డయల్ 112 కు లేదా జిల్లా ఎస్పీ వాట్సాప్ నెంబర్ 9550351100 ను ఉపయోగించ వచ్చని సూచించారు,

చట్ట విరుద్ధంగా బెట్టింగ్, గ్యాంబ్లింగ్ లలో పాల్గొన వద్దని, ఇలాంటి కార్యకలాపాల్లో పాల్గొనడం పట్ల చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఇన్స్పెక్టర్ గారు హెచ్చరించారు,

బెట్టింగ్ అనేది ఒక వ్యసనమే కాదు అది జీవితాల్ని నాశనం చేసే సామర్థ్యం కలిగిన శత్రువు,ఇది అప్పులకు, మోసాలకు, చివరికి అరెస్టులకు దారి తీస్తుంది. అందుకే ప్రతి ఒక్కరూ ఈ మానసిక వ్యాధిని సమాజం నుండి తరిమికొట్టేందుకు ముందడుగు వేయాలి అని,పోలీసు శాఖ ప్రజల భద్రతకే కాదు మార్గదర్శకత్వానికీ మరియు నిబంధనల ఆచరణ కు చింతలపూడి పోలీస్ అధికారులు ఎప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటారని ఇన్స్పెక్టర్ ప్రజలకు హామీ ఇచ్చినారు.


## ప్రజా సమస్యలు తీర్చడానికి అందరు అధికారులు కృషి చేయాలి



**వై రామవరం, పెన్ పవర్, ఏప్రిల్ 30 :** జిల్లా కలెక్టర్ ఆదేశానుసారము మండలంలోని ప్రజల యొక్క సమస్యలను తీర్చడానికి ప్రతి ఒక్క అధికారి కృషి చేయాలని ఎంపీడీవో కే బాపన్న దొర అన్నారు.

బుధవారం మండల అభివృద్ధి కార్యాలయం మీటింగ్ హాలులో మండల స్థాయి అధికారులు, సచివాలయ కార్యదర్శులతో ప్రత్యేక సమావేశం నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ సమావేశంలో వికలాంగ పింఛన్లు పొందుటకు అర్హత ఉన్నా సదరం సర్టిఫికెట్లు లేని కారణంగా పింఛన్లు పొందలేకపోతున్నారని అన్నారు. సంబంధిత అధికారులు సదరం సర్టిఫికెట్లు చేయించడం కోసం చర్యలు తీసుకోవాలన్నారు. పింఛన్ తీసుకుంటూ భర్త మరణిస్తే భార్యకు పింఛన్ వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఆలస్య జనన, మరణ ధ్రువపత్రాలు పొందడానికి చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన వనమిత్ర కార్యక్రమం పై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. 0 నుండి 6 సంవత్సరంల వరకు ఆధార్ కార్డు లేని బాలలకు ఆధార్ కార్డు చేయించడం కోసం చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక, ఐ వి ఆర్ ఎస్ పై అవగాహన కల్పించాలని సూచించారు. మండలంలో ఉన్న మూడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో మలేరియా మందు పిచికారి చేయించుటకు పంచాయితీ కార్యదర్శి, మహిళా పోలీస్, ఆరోగ్య కార్యకర్త తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. అందరూ సచివాలయం సిబ్బంది ఆన్లైన్ హాజరు వేసే విధంగా తగు చర్యలు తీసుకోవాలన్నారు. మండలంలో ఏ ఒక్క గ్రామానికి తాగునీటి సమస్య రాకూడదని సూచించారు. నేడు జరిగే పింఛని పంపిణీ కార్యక్రమం మొదటి రోజే ఎక్కువ శాతం అయ్యేలాగా చర్యలు తీసుకోవాలన్నారు. వీటన్నిటిపై సంబంధిత అధికారులు నిర్లక్ష్యం వహించిన ఎడల శాఖపరమైన చర్యలు తీసుకొనుటకు పై అధికారులకు రిపోర్ట్ చేయడం జరుగుతుందని ఎంపీడీవో హెచ్చరించారు.

## త్రాగునీరు గ్రామ ప్రజలకు అందించండి



**– కాంగ్రెస్ పార్టీ మండల జనరల్,సెక్రటరీ.కుంజా రమేష్.**

**వి.ఆర్.పురం పెన్.పవర్.ఏప్రిల్.30:** మండలంలోని రాజుపేట గ్రామపంచాయితీ పరిధిలోని మొద్దులగూడెం (తోటపల్లి)ఆర్డబ్ల్యూఎస్ త్రాగునీటి ట్యాంక్ ఈనెల18వ తేదీ నుండి వాటర్ ట్యాంక్,ద్వారా నీరు రావట్లేదు.త్రాగునీరు ఎక్కే పైపులు రంధ్రాలు పడి నీళ్లు వృదాగా పోతున్నాయి.సంబంధిత అధికారులకు ఎన్నో మార్లు మోటర్ ఆపరేటర్ చెప్పిన పట్టించుకోవడం లేదు.గత సంవత్సరం జె.ల్.జీవన్ మిషన్ కింద పది లక్షలు రూపాయలు ఖర్చుపెట్టి పైపులైను వేశారు.బోరు వేసి మోటారు వేసి వదిలేశారు.ఒక్కసారి కూడా త్రాగు నీరు రాలేదు.కానీ బోరు లో వాటర్ ఉన్నాయా అని జ్వులజిస్టు ని చూపించలేదు.వర్షాకాలంలో వచ్చి చూసి చూడనట్టుగా బోరు వేసి బిల్లులు మాత్రం దండుకున్నారు.ప్రజలకు త్రాగునీరు అందించకుండా వదిలేశారు.ఈ విషయాన్ని చాలా సార్లు అడగగా సమ్మర్ సీజన్ వచ్చాక చూద్దాంలే అని రాజుపేట గ్రామపంచాయతీ సెక్రెటరీ, ఆర్.డబ్ల్యు.ఎస్.ఎ.ఈ చెప్పారు.ఇకనైనా సంబందిత అధికారులు తగు చర్యలు చేపట్టి,ప్రజలకు త్రాగునీరు అందించ వలిసిందిగా కాంగ్రెస్,పార్టీ మండల జనరల్, సెక్రెటరీ,కుంజా రమేష్, కోరారు.

## మంగళవారం రాత్రి వేసిన ఈదురుగాలులకు నేలమట్టమైన విద్యుస్తంబాలు.





- **పలు గ్రామాలకు విద్యుత్ అంతరాయం.**
- **తుమ్మలపల్లి రమేష్ చొరవతో విద్యుత్ పునరుద్ధరణకు చర్యలు.**

**కిర్లంపూడి, పెన్ పవర్, ఏప్రియల్ 30:**మంగళవారం రాత్రి వీచిన ఈదురు గాలులకు, భారీ వర్షానికి కిర్లంపూడి మండలం రామచంద్రపురం గ్రామంలో సుమారు 20 విద్యుత్ స్తంభాలు నేలమట్టమయ్యాయి. రామచంద్రపురం గుండా కిర్లంపూడి మండలంలో సుమారు పది గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిచి పోయింది. దీంతో రామచంద్రపురం గ్రామ సర్పంచ్ తుమ్మలపల్లి సాయి గుణశేఖర్, జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ చొరవ తీసుకుని విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి బుధవారం ఉదయంకల్లా 20 కొత్త స్తంభాలు రప్పించి పునరుద్ధరణ పనులకు చర్యలు చేపట్టారు. బుధవారం ఉదయం నుండి సర్పంచ్ తుమ్మలపల్లి సాయి గుణశేఖర్ విద్యుత్ శాఖ అధికారులతో, విద్యుత్ శాఖ ఉద్యోగులుతో సమన్వయం చేస్తూ దగ్గరుండి స్తంభాలు వేయించి, తెగిపోయిన విద్యుత్ వైర్లను వేయించారు. ఈ సందర్భంగా తుమ్మలపల్లి రమేష్ మాట్లాడుతూ మంగళవారం రాత్రి వచ్చిన అకాల వర్షాలు, ఈదురు గాలులకు రామచంద్రపురం గ్రామంలో స్తంభాలు పడిపోవడంతో విషయాన్ని రాత్రి విద్యుత్ శాఖ అధికారులకు తెలియజేసామన్నారు. కూటమి ప్రభుత్వంలో ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తక్షణమే స్తంభాలు తెప్పించి విద్యుత్ పునరుద్ధరణకు చర్యలు చేపట్టడం జరిగిందన్నారు, వీలైనంత త్వరగా అన్ని గ్రామాలకు కరెంటు ఇచ్చేందుకు అన్ని చర్యలు చేపట్టడంజరిగిందన్నారు. సమస్య మీద తక్షణమే స్పందించిన విద్యుత్ శాఖ అధికారులకు ధన్యవాదాలు తెలిపారు.

## ఏ ఉద్యోగి అయిన అంకితభావంతో పనిచేస్తే ప్రజా మన్ననలు.

-జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్.



**కిర్లంపూడి,పెన్ పవర్, ఏప్రియల్ 30:** విధి నిర్వహణలో ఏ ఉద్యోగి అంకిత భావంతో పనిచేస్తే ప్రజా మన్ననలు అందుకుంటారని జగ్గంపేట నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్చార్జ్ తుమ్మలపల్లి రమేష్ అన్నారు.మండలంలోని తామరాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్లస్ లో మ్యాథ్స్ ఉపాధ్యాయుడిగా పనిచేసి పదవీ విరమణ చేస్తున్న ముమ్మడి రామ్మోహన్ రావుకు ఘన సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ సన్మాన కార్యక్రమానికి జగ్గంపేట నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామ్మోహన్ రావు, లక్ష్మీ దంపతులను తుమ్మలపల్లి రమేష్ గజమాలతో, ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా తుమ్మలపల్లి రమేష్ మాట్లాడుతూ రామ్మోహన్ రావు మాస్టారు గత 36 సంవత్సరాల నుంచి ప్రభుత్వ పాఠశాలలో తన సేవలు అందించడమే కాకుండా,వ్యక్తి గత జీవితం లో కూడా ఎంతోమందికి తన వంతు సాయం చేసి మంచి పేరు తెచ్చుకున్నారని అలాంటి మాస్టారు మా జిల్లా పరిషత్ పాఠశాలలో పనిచేయడం మాకు గర్వంగా ఉందని అన్నారు. తన పూర్వ విద్యార్థుల ద్వారా తామరాడ పాఠశాలకు 4 లక్షల రూపాయలు విరాళాలు తీసుకువచ్చి పాఠశాల అభివృద్ధికి దోహదపడ్డారని కొనియాడారు. పదవీ విరమణ తర్వాత కూడా రామ్మోహన్ రావు మాస్టారు సేవలు విద్యార్థినీ, విద్యార్థులు ఉపయోగించుకోవాలని తుమ్మలపల్లి రమేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ గోకేడ రాజా,కాయల మణికంఠ, గోకేడ ప్రసాద్, కాయల శ్రీను, గోకేడ రమణ, సత్యం శెట్టి గణేష్, సుంకర రాజు, మాదారపు వీరబాబు, రాము ఇతరులు పాల్గొన్నారు

## ఎంపీడీవోల జిల్లా అధ్యక్షులుగా బి కృష్ణమోహన్



**అల్లవరం, పెన్ పవర్, ఏప్రిల్ 30:**ఆంధ్ర ప్రదేశ్ మండల పరిషత్ అభివృద్ధి అధికారుల సంఘం డా.బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా యూనిట్ నూతన కార్యవర్గం ఎన్నికలు అమలాపురం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఎంపిడిఓ ల సంఘం డా. బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా యూనిట్ కార్యవర్గం ను ఈ రోజు అమలాపురం కలెక్టరేట్ వద్ద జరిగిన సంఘం సమావేశంలో ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు.కార్యవర్గం

అధ్యక్షులు గా అల్లవరం ఎంపిడోఓ బి.ఎస్ ఎస్ ఎస్ కృష్ణ మోహన్

ఉపాధ్యక్షులు కె సత్య నారాయణ మూర్తి,( మండపేట)

ప్రధాన కార్యదర్శి కె వి.ప్రసాద్,(పి.గన్నవరం) కోశాధికారిబీ బి కె ఎస్ ఎస్ వి రామన్,( ఆత్రేయపురం)

ఆర్గనైజింగ్ కార్యదర్శి కె.వెంకటేశ్వర రావు,( మామిడి కుదురు)

మహిళా కార్యదర్శి: కె పద్మజ్యోతి,( రామచంద్ర పురం)

జాయింట్ సెక్రెటరీ: ఎస్ వి చలం( కాట్రేని కోన) ఎన్నుకున్నారు

# ఆటోవాలాగా మారిన రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి సుభాష్.

## రామచంద్రపురంలో ఒకరోజు ముందుగానే మే డే ను తీసుకొచ్చిన కార్మిక మంత్రి సుభాష్ .

**కె గంగవరం పెన్ పవర్ ఏప్రిల్ 30 :** రామచంద్రపురం లో మే డే వేడుకలు ముందస్తుగా ఒకరోజు ముందే అంగరంగ వైభవంగా జరిగాయి. మే డే రోజున మంత్రి వాసంశెట్టి సుభాష్ అమరావతి లో జరిగే కార్యక్రమాల్లో పాల్గొనవలసి ఉన్నందున మంత్రి తన సొంత నియోజకవర్గమైన రామచంద్రపురంలో ముందుగానే మే డే ఘనంగా కార్మికుల సమక్షంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి వాసంశెట్టి సుభాష్ కార్మికుల యూనిఫామ్ (ఖాకీ డ్రస్, మెడలో ఎరుపు తవ్వాలు వేసుకుని కార్మికులతో కలిసి మే డే ర్యాలీ (ఆటో ర్యాలీ) లో పాల్గొని కార్మికులకు అండగా నేనుంటా అంటూ భరోసా ఇచ్చారు. ఖాకీ బట్టలతో మంత్రి సుభాష్ స్వయంగా ఆటో నడిపి కార్మికుల పట్ల తనకున్న చిత్తశుద్ధిని వెల్లడించారు. వెల్ల బ్రిడ్జి దగ్గర నుంచి ప్రారంభమైన కార్మికుల ర్యాలీ లలితా నగర్ లోని సభావేదిక వరకు సాగింది. అనంతరం జరిగిన సభలో మంత్రి సుభాష్ మాట్లాడుతూ కార్మికుల కష్టంతోనే ఈ దేశ ఆర్థిక అభివృద్ధి ఆధారపడి ఉందన్నారు. కార్మికుల సంక్షేమమే లక్ష్యంగా, వారి భవితకు భద్రత కల్పిస్తూ కేంద్ర ప్రభుత్వం ఈశ్రమ్ కార్డులు ద్వారా భీమా కల్పిస్తుంది అన్నారు. అలాగే చంద్రన్న బీమా ద్వారా కార్మికులకు 10 లక్షల ప్రమాద భీమా సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రిగా కాకుండా ఒక సాధారణ కార్మికుడిలా నిత్యం కార్మిక సంక్షేమానికి కట్టుబడి పని చేస్తానని హామీ ఇచ్చారు. ఆటో కార్మికులు వ్యక్తిగత ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని, ఎవరైనా పేదరికంతో ఇన్సూరెన్స్ కట్టుకోలేని పరిస్థితిలో ఉంటే, వాళ్లకి తన తరపున సగం ప్రీమియం చెల్లించేందుకు సిద్ధంగా ఉన్నా అన్నారు. కార్మికులు, నిరుద్యోగుల సంక్షేమానికి చిన్న, సూక్ష్మ,మధ్యతర పరిశ్రమలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం 2025 -26 సంవత్సరానికి గాను 1,28,000 కోట్లు ఎమ్మెస్ ఎంఈ లకు కేటాయించడం పట్ల సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సమావేశంలో పాల్గొన్న ఆటో యూనియన్ కార్మికులకు నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. పలువురు ఆటో కార్మికులను ఈ సందర్భంగా మంత్రి సన్మానించారు. అనంతరం జరిగిన విందులో కార్మికులతో కలిసి మంత్రి సుభాష్ పాల్గొని సహపంక్తి భోజనాలు చేశారు. ఒక మంత్రిగా కాకుండా సాధారణ కార్మికునిగా తమతో మమేకమవడం పట్ల కార్మిక సంఘాలు హర్షం వ్యక్తం చేశారు. కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం మాట్లాడతూ కార్మికులందరికీ మేడే శుభాకాంక్షలు తెలియజేశారు. కార్మికుల పక్షాన సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ఎప్పుడూ సేవలు అందిస్తుందని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అసిస్టెంట్ లేబర్ కమిషనర్ నాగలక్ష్మి, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ రామచంద్రపురం విజయ్ ప్రకాష్, పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, ఆటో యూనియన్ అధ్యక్షుడు కంచుమర్తి బాబురావు, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కడియాల రాఘవన్, కూటమి పార్టీ నాయకులు, పలువురు ఆటో యూనియన్ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## అమలాపురాన్ని అభివృద్ధిలో కొత్త పుంతలు తొక్కిస్తా....ఎమ్మెల్యే ఆనందరావు



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, అమలాపురం, ఏప్రిల్ 30 :** అమలాపురాన్ని అభివృద్ధి లో కొత్త పుంతలు తొక్కిస్తానని అమలాపురం ఎమ్మెల్యే అయితా బత్తుల ఆనందరావు అన్నారు.

అమలాపురం లో ఏడు బ్రిడ్జిలు నిర్మాణమే ప్రథమ లక్ష్యంగా పనిచేస్తున్నాను అన్నారు.

అమలాపురానికి విమానాశ్రయం తేవడానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. ఆనందం ఉంది

ఎర్రవంతెన నుంచి యానం వరకు12 కిలో మీటర్లు సిమెంట్ రోడ్డు...

కంపోస్ట్ యార్డ్ కు ఆరు ఎకరాల స్థలం కేటాయిస్తామన్నారు.

120 కోట్ల ఎనర్జీ ఎస్ నిధులతో డ్రైన్ల అభివృద్ధి చేస్తానని పేర్కొన్నారు.

అమలాపురం పట్టణ రోడ్ల అభివృద్ధికి 70 కోట్లు ఇచ్చేందుకు మంత్రి నారాయణ అంగీకారం తెలిపారన్నారు.

అమలాపురం నియోజవర్గ కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనంద రావు...

బుధవారం తన కార్యాలయం లో జరిగిన కార్యకర్తల సమావేశం లో ఆనందరావు అభివృద్ధి మంత్రం పఠించారు. ఈ సమావేశంలో అముడా చైర్మన్ అల్లాడ స్వామినాయుడు, పట్టణ అధ్యక్షులు నేతాజీ, నాయకురా లు పెచ్చెట్టి విజయలక్ష్మి, కర్రి దత్తుడు, బొర్రా ఈశ్వర రావు, మట్ట ప్రభాకర్, అధికారి జయలక్ష్మి, మాకేనేడి పూర్ణిమ, మాడా మాధవి, ఎరుబండి వెంకటేశ్వర రావు ఆశెట్టి ఆదిబాబు తో పాటు జనసేన నుంచి ఆర్ డి ఎస్ ప్రసాద్, బిజిపి నుంచి నల్లా పవన్ హాజరు అయ్యారు.

## ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలి

**జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా**





**పెద్దాపురం, పెన్ పవర్, ఏప్రిల్ 30 :** రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి లబ్ది పొందాలని జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా అన్నారు. మండల పరిధిలోని జి. రాగంపేట గ్రామంలో రైతు సేవ కేంద్రం పరిధిలోని ధాన్యం ఆరబెట్టిన కల్లాలను బుధవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యాన్ని దళారులు, మధ్యవర్తులకు అమ్ముకొని మోసపోకుండా నాణ్యత ప్రమాణాలకు లోబడి ఉన్న అన్ని రకాల ధాన్యానికి కనీస మద్దతు ధర పొందాలని అన్నారు. రైతు సేవా కేంద్రాలలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యం సేకరణకు అవసరమైన గోనె సంచులను, హమలీలను, రవాణా వాహనాలను ప్రభుత్వ%శీ% ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. ధాన్యం కొనుగోలు, తేమ పరిశీలన, ఆన్ లైన్ విధానంపై సిబ్బందికి పూర్తిస్థాయి శిక్షణ ఇవ్వడం జరిగిందని, రైతులు ధాన్యం అమ్మేటప్పుడు తేమ సమస్య వచ్చినట్లయితే ధాన్యం కొనుగోలు కేంద్రాలలో సంప్రదించినట్లయితే అట్టి సమస్యను సిబ్బంది పరిష్కరిస్తారని తెలిపారు. రైతులు పండించిన ధాన్యం వారి ఇష్టాపూర్వకంగా ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు కొనుగోలు చేయడం, సదరు చెల్లింపులు 24 గంటలు మించకుండా నేరుగా రైతుల ఖాతాలకు ఆన్ లైన్ పద్ధతి ద్వారా జమ చేయడం జరుగుతుందని చెప్పారు. ఈ సందర్భంగా బ్యాంక్ గ్యారంటీ, తేమ శాతం, మిల్లర్లు ఇబ్బంది పెడుతున్న విషయాలను రైతులు జెసీకి తెలియజేశారు. నాణ్యత గల కల్లాల్లో ఉన్న ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించాలని రెవెన్యూ, వ్యవసాయ శాఖ సిబ్బందిని ఆదేశించారు. అలాగే ధాన్యం అమ్మకంలో ఎదుర్కొంటున్న సమస్యలను రైతులను ఆయన అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లయి డిఎం, పెద్దాపురం ఆర్డీఓ కట్రెడ్డి శ్రీరమణి, ఏడీఏ నల్లి దైవ కుమార్, తహసీల్దార్ సిహెచ్ వెంకటలక్ష్మి, మండల వ్యవసాయాధికారి కొమ్మోజు సంజయ్ కుమార్, రైతులు మోదుకూరి ఆదినారాయణమూర్తి, దేవళ్ళ సతీష్, దేవళ్ళ బోసు, దూసర్లపూడి ఏసుబాబు, బిక్కిన వెంకటేశ్వర్లు, బుల్లి రాజు, శేషాద్రి, కాశీ, ఉపేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## చందన స్వరూపుడు వెంకన్నకు లక్ష రూపాయలు విరాళం



విశాఖపట్నం వారు 46 గ్రా బంగారంతో 2 మంగళ సూత్రాలు





**ఆత్రేయపురం పెన్ పవర్ ఏప్రియల్ 30:** డా.బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం వాడపల్లి గ్రామంలో వేంచేసియున్న చందన స్వరూపుడు శ్రీ వెంకటేశ్వర స్వామి అలివేలు మంగ పద్మావతి సమేతంగా క్షేత్రాలు తెలుగు రాష్ట్రాలను భక్తులు వేలాదిగా భక్తులు తరలిస్తున్నారు. బుధవారం ఆలయ సన్నిధి లో స్వామివారి విశిష్ట పూజా కార్యక్రమంలో ఆలయ అర్చకులు చెందువైపున నిర్వహించారు. సీతానగరం మండలం వెదుర్లపల్లి గ్రామానికి చెందిన కొత్తపల్లి దొరబాబు సుధారాణి దంపతులు చి. రమేష్ చంద్ర వారి కుటుంబ సభ్యులు ఆలయంలో నూతనంగా నిర్మిస్తున్న అన్నదాన భవన నిర్మాణానికి లక్ష 700 రూపాయలు విరాళంగా అందించారు. అలాగే విశాఖపట్నం కి చెందిన శ్రీ వెంకటా కృష్ణ అన్నమాచార్యుల సంస్థ 46 గ్రాముల తో రెండు మంగళ సూత్రాలు ఒక కేజీ న్నర వెండి పళ్లెం ఇరువురి అమ్మవారికి స్వామివారి సమర్పించారు. వీరిని ఆలయ అర్చకులు వేదమంత్రాలతో ఆశీర్వచనం అందించగా ఆలయ సూపరిండెంట్ పి. రాంబాబు స్వామి వారి చిత్రపటాన్ని అందించారు.

## సింహాచలం ఘటనకు ప్రభుత్వమే బాధ్యత వహించాలి.

- ప్రత్తిపాడు వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు.



**కిర్లంపూడి, పెన్ పవర్, ఏప్రియల్ 30:** విశాఖ జిల్లా సింహాచలం సింహాద్రి అప్పన్న స్వామి చందనోత్సవం కార్యక్రమంలో భక్తుల మృతి పట్ల ప్రత్తిపాడు నియోజకవర్గం వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. స్వామి వారి నిజరూప దర్శనానికి వచ్చిన భక్తులు ఇటువంటి దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమన్నారు. మరణించిన భక్తుల కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని,ఈ ఘటనకు ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనలో బాధితులకు న్యాయం జరిగే వరకూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. ఈ ఘటన తెలుసుకున్న వెంటనే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి బాధితులకు బాధితులకు న్యాయం చేయాలని, ఘటనా స్థలానికి వెళ్లి బాధిత కుటుంబాలను పరామర్శించి అండగా నిలవడంతో ప్రభుత్వం ముందుకు వచ్చిందన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక దేవాలయాల్లో భక్తులు చనిపోవడం బాధాకరమన్నారు. తిరుపతి, సింహాచలం ఘటనలో భక్తులు చనిపోవడం ప్రభుత్వ వైఫల్యం అన్నారు.

## పుస్తక పఠనం ద్వారా విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి



**పెద్దాపురం, పెన్ పవర్, ఏప్రిల్ 30 :** పుస్తక పఠనం ద్వారా విద్యార్థులు విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని ఉపాధ్యాయులు జి. లక్ష్మీనారాయణ అన్నారు. స్థానిక ప్రథమ శ్రేణి శాఖా గ్రంధాలయంలో నిర్వహిస్తున్న వేసవి శిక్షణ తరగతుల్లో భాగంగా బుధవారం విద్యార్థులతో పుస్తక పఠనం, కథలు చదివించడం నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ విద్యార్థులు వేసవి సెలవుల్లో గ్రంథాలయాలను వినియోగించుకుని పరిజ్ఞానం పెంచుకోవాలని, కథలు, పుస్తక పఠనం తరువాత వాటిని సమీక్షించుకుంటే మరింత ఉన్నతి చేకూరుతుందని అన్నారు. పుస్తక పఠనం విజ్ఞానదాయకమని, ప్రతీ ఒక్కరూ విజ్ఞాన సముపార్జనకు గ్రంథపఠనం చేయాలని ఆయన సూచించారు. అనంతరం విద్యార్థులకు విటమిన్లు ప్రాముఖ్యత గురించి ఆయన వివరించారు ఈ కార్యక్రమంలో గ్రంథాలయాధికారి పాలంకి నాగరాజు, సిబ్బంది సింగం బుల్లియ్య, విద్యార్థినీ, విద్యార్థులు, పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ నల్లా నరసింహమూర్తి, డాక్టర్ బి వి.వి సత్యనారాయణ లకు నగరం మాజీ ఎంఎల్ఏ నీతిపూడి గణపతి రావు ప్రతిభా సేవా పురస్కార ప్రధానం



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, అమలాపురం, ఏప్రిల్ 30 :** మమతా స్వచ్ఛంద సేవా సమితి ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని పి. గన్నవరంలో భీమాల వెంకటేశ్వరరావు కాంప్లెక్స్ లో బుధవారం ఉదయం జరిగిన సభలో అమలాపురం పట్టణంనకు చెందిన ప్రముఖ కవులు, కళాకారులు ,వాకర్స్ క్లబ్ ప్రతినిధులు డాక్టర్ నల్లా నరసింహమూర్తి, డాక్టర్ బి. వి.వి సత్యనారాయణ ,కడలి సత్యనారాయణ లు చేస్తున్న సేవలను గుర్తించి ఘనంగా సన్మా నిస్తూ మాజీ శాసనసభ్యులు దివంగత నేత నీతిపూడి గణపతి రావు ప్రతిభా సేవా పురష్కారాలు అందజేశారు. అవార్డు గ్రహీతలను పి. గన్నవరం శాసనసభ్యులు గిడ్డి సత్యనారాయణ ప్రత్యేకంగాఅభినందించారు. వీరి ముగ్గురికి ఎస్పి. కమాండ్ డెంట్ ఏపీఎస్పీఎఫ్ రాజమండ్రి ఐపీఎస్ ఆఫీసర్ డాక్టర్ కొండా నరసింహారావు, మాజీ శాసనసభ్యులు, రాష్ట్ర బిజెపి కార్యదర్శి మానే పల్లి అయ్యాజీ వేమా, మాజీ శాసనసభ్యురాలు పాముల రాజేశ్వరి దేవి, బిజెపి కిసాన్ మో ర్చా జాతీయ కార్యవర్గ సభ్యుడు, నల్లా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ నల్లా పవన్ కుమార్, మమతా స్వచ్ఛంద సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ కోరుకొండ జాన్, మాజీ జెడ్పి టిసి, గురజాడ సేవా సమితి అధ్యక్షులు అరిగెల బలరామ మూర్తి, గన్నవరం వాకర్స్ క్లబ్ అధ్యక్షులు తోలేటి సుబ్బారావు, నల్లా నారాయణమూర్తి పెద్ద కాపు అవార్డు గ్రహీతలు, సన్మానితులు డాక్టర్ నల్లా నరసింహమూర్తిని డాక్టర్ బి వి.వి సత్యనారాయణ , కడలిసత్యనారాయణలను మెమొంటో శాలువా ప్రశంసాపత్రాలతో ఘనంగా సన్మానించారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో నిందితులకు జరిమానా




**గోకవరం, పెన్ పవర్, ఏప్రియల్ 30 :** డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో నిందితులకు మేజిస్ట్రేట్ జరిమానా విధించినట్లు స్థానిక ఎస్సై వివిఎస్ పవన్ కుమార్ తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. మద్యం తాగి వాహనాలు నడుపుతున్న ఆరుగురు వ్యక్తులను రాజమహేంద్రవరం సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ ముందు హాజరుపరచగా వారికి ఒక్కొక్కరికి 10 వేలు రూపాయలు చొప్పున 60 వేలు రూపాయలు జరిమానా విధించారని అదేవిధంగా బహిరంగంగా మద్యం తాగే 20 మంది వ్యక్తులను,ప్రజా శాంతికి భంగం కలిగిస్తున్న మరో 13 మంది వ్యక్తులను మేజిస్ట్రేట్ ముందు హాజరుపరచగా నిందితులకు జరిమానా విధించినట్లు ఎస్సై తెలిపారు. మండల పరిధిలో బహిరంగంగా మద్యం తాగే వారిపైన అలాగే ప్రజాశాంతికి భంగం కలిగించే అసాంఘిక కార్యకలాపాలపైన కఠినచర్యలు తీసుకుంటామని ఎస్సై పవన్ కుమార్ తెలిపారు.

# సింహాచలం సంఘటనకు ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణం

- సనాతన ధర్మ పరిరక్షకులకు భక్తుల ప్రాణాలు విలువైనవి కాదా?
- జమ్మలమడక నాగమణి



**కాకినాడ.పెన్ పవర్ ఏప్రిల్ 30 :**అక్షయ తృతీయ వేడుకలలో భాగంగా సింహాచలం అప్పన్న చందనోత్సవం చూసేందుకు వెళ్లిన భక్తులు అక్కడ ప్రభుత్వం చే నిర్మింపబడిన నాసిరకం గోడ కూలి ప్రాణాలు కోల్పోవడం దురదృష్టకర మనీ ఇది కచ్చితంగా ప్రభుత్వ వైఫల్యమేనని వైయస్సార్సీపి రాష్ట్ర మహిళా కమిటీ ఉపాధ్యక్షురాలు జమ్మలమడక నాగమణి విమర్శించారు.అక్షయ తృతీయ రోజున స్వామివారిని దర్శించుకుంటే తమ కుటుంబాలకు మంచి జరుగుతుందని భావించి ఏటేటా భక్తులు సింహాచలం కొండపై ఉన్న అప్పన్నను దర్శించుకుంటారని దీనికి వచ్చే భక్తుల కోసం ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు సౌకర్యాలు కల్పించాల్సిన బాధ్యత ఉందని ఆమె అన్నారు. అయితే మూడు రోజుల క్రితమే నిర్మించిన నాసిరకం గోడ కూడా కూలిపోవడమే ఈ సంఘటనకు ప్రధాన కారణం అని ఇప్పటికే కొందరు ప్రాణాలు కోల్పోగా క్షతగాత్రులు కొన ప్రాణాలతో కొట్టుమిట్టాడుతున్నారని దీనికి ప్రభుత్వం యొక్క అసమర్థత పర్యవేక్షణా లోపమే కారణం అని ఆమె దుయ్యబట్టారు. భక్తుల పట్ల గతంలో ఎన్నడూ లేనివిధంగా ఇటువంటి సంఘటన ఎన్డీఏ ప్రభుత్వంలోనే జరగడం వల్ల ప్రభుత్వమే దీనికి పూర్తి బాధ్యత వహించాలని ఆమె డిమాండ్ చేశారు హోంమంత్రి అనిత స్వంత జిల్లాలోనే ఇటువంటి సంఘటనలు జరగడం హిందూ దేవాలయాలపట్ల భక్తులపట్ల వారి చిత్త శుద్ధి ఏమిటో ప్రజలకు అర్థం అయింది అన్నారు. సింహాచలం కొండపై జరిగే చందనోత్సవములో భక్తుల తాకిడి ఎక్కువగా ఉంటుందని తెలిసి ముందుగానే ఏర్పాట్లు చేయవలసిన ప్రభుత్వం మూడు రోజుల క్రితమే గోడను నిర్మించడం ఏమిటని దీనిని బట్టి కాంట్రాక్టర్ల నుండి ముడుపులు తీసుకుని అవినీతికి పాల్పడిందని చెప్పకనే చెబుతుందని ఆమె అన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యం విలువ భక్తుల ప్రాణం అని అన్నారు. దేవస్థానం అధికారులు ఏమైపోయారని అంత రద్దీగా ఉన్న పుణ్యక్షేత్రంలో పోలీసుల పహారా లేకపోవడం మెట్లపై కిక్కిరిసిన జనానికి తగిన సౌకర్యాలు కల్పించకపోవడం ప్రభుత్వ వైఫల్యం కాదా అని పరిశీలించారు.దీనికి సీఎం చంద్రబాబు సనాతన ధర్మ పరిరక్షకుడిగా చెప్పుకుంటున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ హోం మంత్రి అనిత దేవాలయానికి అనువంశిక ధర్మకర్తగా వ్యవహరిస్తున్న అశోక గజపతిరాజు ప్రజలకు ఏమి సమాధానం చెప్తారని ఆమె ప్రశ్నించారు. సనాతన ధర్మాన్ని పరిరక్షిస్తానన్న పవన్ కళ్యాణ్ దేవాలయాల వద్ద కనీస భద్రత కూడా కల్పించకుండా భక్తుల మరణానికి కారణమైన సంఘటనకు తన ప్రభుత్వం తరపున ఏం సమాధానం చెబుతారని ఆమె ప్రశ్నించారు. తిరుపతి సంఘటన ఇంకా మరువక ముందే సింహాచలంలో జరిగిన ఈ సంఘటన ప్రభుత్వం వైఫల్యం మరోసారి తేటతెలమైందని హిందువున్నా హిందూ దేవాలయాలన్నా హిందూ సంస్కృతి సాంప్రదాయాలన్నా ఈ ప్రభుత్వానికి అంత చులకన భావం, నిర్లక్ష్యం ఏమిటని ఆమె ప్రశ్నించారు.తక్షణం మృతుల కుటుంబాలను ఆదుకోవాలని క్షతగాత్రులకు తగిన వైద్య సదుపాయాలు కల్పించి ఆ కుటుంబాలకు భరోసా ఇవ్వాలని ఆమె డిమాండ్ చేశారు.

## అమరావతి పునర్నిర్మాణంతో భావితరాలకు బంగారు భవిష్యత్తు

- టీడీపీ జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్




**కాకినాడ,పెన్ పవర్ ఏప్రిల్ 30:**ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టి కలిగిన నాయకుడని,ఆయన నాయకత్వంలో అమరావతి రాజధాని పునర్నిర్మాణం ద్వారా భావితరాలకు బంగారు భవిష్యత్‌ను అందించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని కాకినాడ జిల్లా టీడీపీ అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్ అన్నారు.బుధవారం కాకినాడలోని జిల్లా టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ముందుగా పహల్గాం ఘటనలో మరణించిన వారికి నివాళులు అర్పించారు. సింహాచలంలో భక్తుల మృతి పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.వైసీపీ ప్రభుత్వ హయాంలో విధ్వంసానికి గురైన అమరావతి రాజధాని అభివృద్ధిని తిరిగి పట్టాలు ఎక్కించేందుకు కూటమి ప్రభుత్వం అమరావతి 2.0 కు శ్రీకారం చుట్టిందని అన్నారు.65 వేల కోట్లతో 217 స్క్వేర్ కిలోమీటర్లతో 8 వేల 3వందల 52 స్క్వేర్ కి.మీ విస్తీర్ణంలో రాజధాని అమరావతి రూపుదిద్దుకోబోతుందని పేర్కొన్నారు.అమరావతి రాజధాని ప్రపంచంలోనే తొలి సోలార్ నగరంగా చరిత్ర సృష్టించనుందని అన్నారు.అమరావతి నగర విద్యుత్ అవసరాల నిమిత్తం 2,700 మెగావాట్ల గ్రీన్ ఎనర్జీని వినియోగించుకునేలా ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని తెలిపారు.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాజధాని పనులు పరుగులు పెడుతున్నాయని అన్నారు.సీఎం చంద్రబాబు నాయుడు దూరదృష్టి గల నాయకుడని కొనియాడారు. గతంలో హైదరాబాద్‌లో హైటెక్ సిటీ, సైబరాబాద్ వంటి ప్రాజెక్టులతో అభివృద్ధికి బీజం వేసిన చంద్రబాబు,ఇప్పుడు అమరావతిని అంతర్జాతీయ ప్రమాణాలు గల రాజధానిగా తీర్చిదిద్దేందుకు లక్ష కోట్ల రూపాయలతో మాస్టర్ ప్లాన్ రూపొందించారని తెలిపారు.

అభివృద్ధితోపాటు సామాజిక న్యాయం, సంక్షేమాన్ని ముందుకు తీసుకెళ్లే దిశగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని నవీన్ తెలిపారు. "పేదలకు ఇళ్ల నిర్మాణం, యువతకు ఉపాధి,వృద్ధులకు పింఛన్లు, రైతులకు నష్ట పరిహారాలు వంటి సంక్షేమ పథకాల అమలుతో పాటు, రాజధాని నిర్మాణం వంటి బృహత్తర అభివృద్ధి ప్రాజెక్టులను సమపాళ్లలో నడిపించగల సామర్థ్యం కేవలం కూటమిప్రభుత్వానికే ఉందని ఆయన పేర్కొన్నారు.మాజీ సీఎం జగన్ హయాంలో అమరావతిని నిర్వీర్యం చేయాలని ప్రయత్నించారని ఆరోపించిన నవీన్,మూడు రాజధానుల పేరుతో రాష్ట్రాన్ని అయోమయానికి గురిచేశారని విమర్శించారు.ప్రధాని మోదీ మే 2న అమరావతి పునర్నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్న నేపథ్యంలో ఇది రాష్ట్ర అభివృద్ధికి తిరుగు లేని మలుపు అవుతుందని తెలిపారు.

## ఎంపీ సానా సతీష్ బాబు సిఫార్సు మేరకు డిఆర్ యూ సి సి మెంబెర్ గా ముత్యాల అనిల్ నియామకం




**కాకినాడ.పెన్ పవర్ ఏప్రిల్ 30 :**రాజ్యసభ సభ్యులు సానా సతీష్ ప్రతిపాదన మేరకు కాకినాడ రెల్లి పేటకు చెందిన ముత్యాల అనిల్ కుమార్ ను దక్షిణ మధ్య రైల్వే విజయవాడ డివిజనల్ రైల్వే వినియోగదారుల కన్సల్టేటివ్ కమిటీ మెంబెర్ గా నియమించారు. ఈ మేరకు రైల్వే శాఖ వారు అయన నియామకాన్ని ధ్రువీకరిస్తూ నియామక పత్రాన్ని అందించారు. ఈ సందర్బంగా అనిల్ మాట్లాడుతూ బలహీన వర్గాలకు చెందిన తనని మొట్టమొదటి సిఫారసు ద్వారా ఇంత గొప్ప అవకాశం కల్పించడం ఎంపీ సానా సతీష్ బాబు గొప్ప మనసుకు నిదర్శనం అని అన్నారు.ఇచ్చిన బాధ్యతను పూర్తి స్థాయిలో నిర్వహించి ప్రజలకు రైల్వే బోర్డు మధ్య వారధిగా ఉండి ప్రయాణికులకు మెరుగైన సేవలు అందిచడానికి ప్రయత్నిస్తాను అని అన్నారు.ఈ సందర్బంగా కొప్పవరం లో గల ఎంపీ క్యాంపు కార్యాలయం వద్ద అనిల్ ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో మాజీ డిప్యూటీ మేయర్ అరిగెల శ్రీనివాస్ (బున్ని), ఆఫీస్ ఇంచార్జి మేకా లక్ష్మణమూర్తి, బండి నరేంద్ర, సాయిబాబా,బర్ల శ్రీనివాస్ ,దుర్గాప్రసాద్,సతీష్,చోడిశెట్టి శ్రీమన్నారాయణ, సాయి, రెల్లి సంఘం నాయకులు సత్యం, జోగరాజు, ఆకుల గోపి,బంగారు సత్తిబాబు,సోమజుల గోవిందు, కస్తూరి నూకరాజు,బండి లక్ష్మీనారాయణ,రాళ్లపూడి జయ,శ్రీ వడ్డి పోలమాంబ రెల్లి కుల పంచాయతీ సంఘం పెద్దలు తదితరులు పాల్గొని హర్షం వ్యక్తం చేసారు.

## రేపు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**కాజులూరు,పెన్ పవర్,ఏప్రిల్ 30:** మండల పరిధిలోని గొల్లపాలెం 333/11 కేవీ విద్యుత్ స్టేషన్ పరిదిలో గల కాజులూరు,కరప మండలాల్లోని పలు గ్రామాలకు శుక్రవారం విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని ఏపి ఈపిడిసిఎల్ కాకినాడ ఈఈ ఎన్ ఉదయ్ భాస్కర్ తెలిపారు.బుధవారం గొల్లపాలెం మెయిన్ సబ్ స్టేషన్లో ఆయన మీడియాతో మాట్లాడుతూ సబ్ స్టేషన్, విద్యుత్ లైన్ల మరామత్తు పనులు, ట్రీ కటింగ్ పనుల్లో భాగంగా ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకూ విద్యుత్ సరఫరా నిలిచిపోతుందన్నారు. ఆర్యావటం ఎస్ఎస్ హెచ్ క్యూ ఫీడర్ పరిధిలోని కాజులూరు మండలంలోని గొల్లపాలెం,ఆర్యావటం,బందనపూడి, మతుకుమిల్లి,తర్లంపూడి,చీకట్లవారిపేట, చేదువాడ,దేగలపేట,కరప మండలంలోని కొంగోడు,గొర్రిపూడి తదితర గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిచిపోతుందన్నారు. కావున వినియోగదారలు గమనించి సహకరించాలని కోరారు.

## జిల్లా ఆర్యవైశ్య అధ్యక్షునిగా బత్తుల సత్తిబాబు ప్రమాణ స్వీకారం





- జిల్లా ఆర్యవైశ్య సంఘం,మహిళా సంఘ కార్యవర్గం ప్రమాణస్వీకారం
- ముఖ్య అతిథిలుగా ఎమ్మెల్యే, టిటిడి బోర్డు మెంబర్ జ్యోతుల నెహ్రూ, రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామ కృష్ణ

**గోకవరం, పెన్ పవర్, ఏప్రియల్ 30 :** ధార్మిక సేవలందించడంలోను, సామాజిక సేవలందించడంలోనూ ఆర్యవైశ్యులు ముందుంటారని అటువంటి సంఘానికి జిల్లా అధ్యక్షుడుగా బత్తుల సత్తిబాబును ఎన్నుకోవడం ఎంతో శుభ పరిణామమని జగ్గంపేట ఎమ్మెల్యే టిటిడి బోర్డు మెంబర్ జ్యోతుల నెహ్రూ అన్నారు. గోకవరం మండలం కృష్ణునిపాలెం గోపికృష్ణ ఫంక్షన్ హాల్ నందు బుధవారం తూర్పుగోదావరి జిల్లా ఆర్యవైశ్య సంఘ అధ్యక్షునిగా స్థానికుడైన బత్తుల సత్తిబాబు ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా జగ్గంపేట శాసనసభ్యులు టిటిడి బోర్డు మెంబర్ జ్యోతుల నెహ్రూ, రాజనగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ,గుడా మాజీ చైర్మన్ గన్ని కృష్ణ హాజరయ్యారు. వివిధ జిల్లాల నుండి ఆర్యవైశ్య ప్రముఖులు సమక్షంలో రాష్ట్ర ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు చిన్ని రామసత్యనారాయణ అధ్యక్షులు సత్తిబాబు , ప్రధాన కార్యదర్శి ఇన్నమూరి రాంబాబు, కోశాధికారి కంకటాల మూర్తి,కార్యనిర్వాహక కార్యదర్శి జివివి సూర్యనారాయణ, ఉపాధ్యక్షులు,అదనపు కార్యదర్శి, సంయుక్త కార్యదర్శులు , కార్యవర్గ సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించారు. అదేవిధంగా మహిళా విభాగం అధ్యక్షురాలుగా వంకాయల మంజుల, ప్రధాన కార్యదర్శిగా మాజేటి జ్యోతి, కోశాధికారిగా ఎం సుభద్ర,ఉపాధ్యక్షురాలు, సంయుక్త కార్యదర్శులు, కార్యవర్గ సభ్యురాళ్ళు ప్రమాణస్వీకారం చేశారు. యువజన విభాగం సేవాదళ్, పొలిటికల్ కమిటీ, సోషల్ మీడియా, న్యాయసహాయ కమిటీ వాణిజ్యవిభాగం, జోన్ కన్వీనర్లు సభ్యులు ప్రమాణ స్వీకారం చేయగా మెడికల్ కమిటీలో గోకవరం గ్రామానికి చెందిన గంగిశెట్టి బాల కోటేశ్వరరావు, చోడిశెట్టి త్రినాథ్ గుప్తా, పిరాట్ల సత్యనారాయణ కందుల సత్యనారాయణలు ప్రమాణస్వీకారం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ బత్తుల సత్తిబాబుని జిల్లా ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు ఎన్నుకోవడం ఎంతో శుభ పరిణామమని గతం నుంచి ఆయన ఆర్యవైశ్యులకు అనేక సేవలందించారన్నారు. ఆర్యవైశ్యులు సమైక్య భావంతో ముందుకు వెళుతుంటారని, పుణ్యక్షేత్రాలతో పాటు, హైదరాబాద్ లాంటి మహానగరంలో కూడా సంఘ సభ్యులకు వసతులు కల్పించడం వంటివి ఎంతో అభినందనీయమన్నారు. గోకవరంలో వృద్ధాశ్రమం నిర్మించి , సేవలందించడంపై సత్తిబాబు దంపతులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. తెలుగుదేశం పార్టీకి సంబంధించిన సమావేశాలు ఆయన ఇంటిలోనే నిర్వహిస్తున్నామని, తెలుగుదేశం పార్టీకి అనేక సేవలందించారని ఆయన హయంలో ఆర్యవైశ్య సంఘం అభివృద్ధికి ఎటువంటి కార్యక్రమాలు తలపెట్టిన ప్రభుత్వ నుండి తన వంతు పూర్తి సహకారాలు అందిస్తానని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా బత్తుల సత్తిబాబు మాట్లాడుతూ నా సేవలను గుర్తించి, జిల్లా ఆర్యవైశ్య అధ్యక్షుడుగా నియమించినందుకు సంఘ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నానని, బూరుగుపూడి నియోజకవర్గంలో గోకవరం ఉన్నప్పుడు ఎమ్మెల్యే టికెట్ కు చంద్రబాబు వద్దకు ఆర్య సంఘం మద్దతుతోనే వెళ్లడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే నెహ్రూ రావడం ఆయన సమక్షంలో ప్రమాణస్వీకారం చేయడం ఎంతో సంతోషమన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య రాష్ట్ర, జిల్లా నాయకులు ప్రముఖులతో పాటు గోకవరం ఆర్యవైశ్య సంఘ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కేంద్ర లా,జస్టిస్ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ ను కలిసిన ఎంపీ సానా



**కాకినాడ.పెన్ పవర్ ఏప్రిల్ 30 :** రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు బుధవారం కేంద్ర చట్ట,న్యాయ శాఖ (లా అండ్ జస్టిస్) మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ ను ఢిల్లీలో కఆయన నివాసంలో కలిశారు.ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చట్ట,న్యాయ వ్యవస్థకు సంబంధించి చాలాకాలంగా పెండింగ్‌లో ఉన్న అంశాలపై చర్చించారు.ముఖ్యంగా కర్నూలులో శాశ్వత హైకోర్టు బెంచ్ ఏర్పాటు,న్యాయస్థానాల మౌలిక సదుపాయాల బలోపేతం, ఫాస్ట్‌ట్రాక్ కోర్టుల సంఖ్య పెంపు, న్యాయమూర్తుల ఖాళీల భర్తీ, విపత్తు ప్రాంతాలు, గిరిజన ప్రాంతాల్లో నాయస్థానాలు నిర్మాణం వంటి అంశాలపై చర్చించారు.అదేవిధంగా,రాష్ట్ర పోలీస్ శాఖ, న్యాయ వ్యవస్థ మధ్య సమన్వయం, కేసుల పరిష్కారంలో ఉండే ఆలస్యాలు, కోర్టుల ఆధునికీకరణ అవసరం వంటి అంశాలను ఎంపీ సానా సతీష్ బాబు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు.

## బాలికలపై లైంగిక వేధింపులు అరికట్టేందుకు తీసుకోవాల్సిన చార్యలపై అవగాహనా సదస్సు



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, స్టాఫ్ రిపోర్టర్, ఏప్రియల్ 30:**

బాలికలపై లైంగిక వేధింపులను అరికట్టేందుకు చేపట్టాల్సిన చర్యలు అనే అంశంపై బుధవారం జిల్లా విద్యశాఖ వారికి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ వారికి, ఎన్జీవోలకు ఓరియంటేషన్(పునాచ్చారణ) కార్యక్రమాన్ని రాజమండ్రి ఆనం కళా కేంద్రంలో వైద్య ఆరోగ్య శాఖ వారు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్రం నుండి ట్రైనింగ్ పొందిన సైకాలజిస్ట్ దుర్గాప్రసాద్ హాజరయ్యి పిల్లలపై జరుగుతున్న లైంగిక దాడులు, వాటిని ఏ విధంగా అరికట్టాలి అనే అంశం మీద తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. పిల్లలపై లైంగిక దాడులు జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత తల్లిదండ్రులతో పాటు మన అందరి పైన ఉందని ఆర్ బి ఎస్ కే ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ హరిచంద్ర ఈ సందర్భంగా వివరించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఇమ్యూనైజషన్ అధికారి డాక్టర్ కోమల, జిల్లా విద్యాశాఖ అధికారి కే.వాసుదేవరావు, తాళ్ళపూడి ఎంఈఓ బాలామణి, చిన్న పిల్లల వైద్య నిపుణురాలు డాక్టర్ ఇంద్రజ, డైస్ మేనేజర్ సతీష్, డైస్ సిబ్బంది, వివిధ డిపార్ట్మెంట్ అధికారులు హాజరయ్యారు.

## ప్రభుత్వ పథకాలను పరిశీలించండి... నాయకులు కండి

- ఎమ్మెల్సీ సోము వీర్రాజు పిలుపు

**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, ఏప్రిల్ 30:**ప్రభుత్వ పథకాలను పరిశీలించి నాయకులు కావాలని ఎమ్మెల్సీ సోము వీర్రాజు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. బుధవారం కిరాణం మర్చంట్స్ భవనంలో తాడేపల్లిగూడెం నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి నియోజకవర్గ ఇన్చార్జి ఈతకోట తాతాజీ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న వీర్రాజు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ ఇచ్చిన పిలుపుమేరకు వికసిత భారత్ లో భాగంగా ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ లు, అంగన్వాడి కేంద్రాలు, పాఠశాలలను బిజెపి కార్యకర్తలు విధిగా సందర్శించాలనారు. పిల్లలకు ఇచ్చే పౌష్టికాహారం లో భాగంగా 50 నుంచి 60 గ్రాములు గుడ్డు, 100 గ్రాములు పాలు అలాగే గర్భిణీలకు, బాలింతలకు నెలనెలా ఇచ్చే పౌష్టికాహారం సరిగా అందుతుందో లేదో వారానికి ఒకసారి ఆయా కేంద్రాలను సందర్శించాల న్నారు. ఆ విధంగా చేస్తే ప్రతి కార్యకర్త ఒక ఎమ్మెల్యే, ఒక ఎంపీ, స్థానిక సంస్థల్లో పదవులు వాటంతట అవే వస్తాయన్నారు. రాష్ట్రంలో సుమారు పదివేల ఆయుష్ హాస్పిటల్స్ పనిచేస్తున్నా యని, ఉచితంగా నాలుగు రకాల షుగర్, బిపి టాబ్లెట్లు తదితర వ్యాధులకు సంబంధించిన మందులు ఇస్తున్నారని ఈ సేవలు ఉపయోగించుకోవాలని పిలుపునిచ్చారు. వాటి పనితీరును పరిశీలించి ఎప్పటికప్పుడు లోపాలపై అధికారులతో సమీక్షిం చాలని వీర్రాజు సూచిం చారు. బిజెపి అంటే ఒక విశిష్టమైన కార్యకర్తలను గొప్ప నాయకులను తీర్చిదిద్దే సంస్థని ఆయన అన్నారు. పశ్చిమగోదావరి జిల్లాలో ఒక సాధారణ కార్యకర్తగా ప్రారంభించిన శ్రీనివాస్ వర్మ కేంద్ర మంత్రిగా పదవిని అలంకరించారని, గతంలో పైడికొండల మాణిక్యాలరావు ఎమ్మెల్యేగా మంత్రిగా పదవులు చేపట్టడం, నిన్న మొన్న పాకా సత్యనారాయణ రాజ్యసభ బిజెపి అభ్యర్థిగా ఖరారు కావడం దీనికి నిదర్శనంగా ఆయన వివరించారు. అందువల్ల కార్యకర్తలంతా తమ విధులను నిర్వర్తిస్తే పార్టీ బలోపేతం అయితే అవకాశాలు హోదాలు వెతుక్కుంటూ వస్తాయని ఆయన వివరించారు. రాజ్యసభ సభ్యుడిగా ఎంపికైన పాక సత్యనారా యణ మాట్లాడుతూ తాను 45 సంవత్సరాలుగా సాధారణ కార్యకర్తగా ఉంటూ వివిధ పార్టీ పదవులు అలంకరించానని తెలిపారు. తనను రాజ్యసభకు పంపిస్తున్న పార్టీకి రుణపడి ఉంటానని చెప్పారు. పంపించినా . పార్టీకి రుణపడి ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షురాలు అయినంపూడి శ్రీదేవి, జిల్లా పూర్వ అధ్యక్షులు నార్ని తాతాజీ, పెద్దపోలు రాఘవులు, నరిసే సోమేశ్వరరావు, పసుపులేటి వెంకటరామారావు, చిక్కాల చిరంజీవి నియోజకవర్గంలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





## లొల్ల గ్రామం వద్ద త్రీ వెల్ సైఫాన్ పనులకు శంకుస్థాపన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు





**ఆత్రేయపురం పెన్ పవర్ ఏప్రియల్ 30:**ముంపు సమయాల్లో అన్నదాత వెతలు తీర్చేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోంది. మండలం లోని లొల్ల గ్రామం వద్ద సైఫాన్ అభివృద్ధి పనులకు బుధవారం కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు శంకుస్థాపన చేశారు. స్టేట్ డిజాస్టర్ మిటిగేషన్ నిధుల నుండి 2 కోట్ల 34 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేయనున్న ఈ పనులు లొల్ల,వాడపల్లి,ర్యాలి గ్రామాల మీదుగా జరగనున్నాయని ఎమ్మెల్యే బండారు తెలిపారు. ఈ సైఫాన్ అభివృద్ధి పరచడం వల్ల రైతులకు మేలు జరగనుండటంతో ఆ గ్రామాల రైతులు హర్షం వ్యక్తంచేస్తున్నారు. ఈ కార్యక్రమంలో నీటి ప్రాజెక్టుల వైస్ చైర్మన్ కరుటూరి నరసింహారావు, ఎమ్మెల్యేకు బండారు సత్యానందరావు ను రైతులు దుస్సాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు ముదునూరి వెంకటరాజు (గబ్బర్ సింగ్) లొల్ల గ్రామ సర్పంచ్ కాయల జగన్నాధరావు, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నన్ను చనిపోవాలని కోరుకుంటున్నారు

- ఎమ్మెల్యే బొలిశెట్టి సంచలన వ్యాఖ్యలు



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, ఏప్రిల్ 30:**నాతో ఉన్న కొంతమంది నాయకులు నేను చనిపోవాలని కోరుకుంటున్నారని స్థానిక ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ సంచలన వ్యాఖ్యలు చేశారు. బుధవారం కడకట్ల సమీపంలోని నిర్మాణంలో మధ్యంతరంగా ఆగిపోయిన స్విమ్మింగ్ పూల్ ప్రాంతాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీనివాస్ మాట్లాడుతూ నేను ఎన్డీఏ ఎమ్మెల్యే ని అని, నేను చనిపోతే బై ఎలక్షన్స్ వస్తే కొంతమంది ఎమ్మెల్యే అయిపోవాలని చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎవరు త్యాగాల వల్ల తనకు ఎమ్మెల్యే సీటు రాలేదని, మూడు పార్టీలు కలిపి తనకు మ్యాండేడ్ ఇచ్చారని స్పష్టం చేశారు. తాను గెలిచాక తాడేపల్లిగూడెం నియోజకవర్గ ప్రజల కోసం పనిచేస్తున్నానని చెప్పుకొచ్చారు. అధికారు లను ఇబ్బందులు పెట్టి, బెదిరిస్తే సహించేది లేదని, అధికారులను కాపాడుకుంటానని అన్నారు. నేను చనిపోయిన తర్వాత మీరు ఎమ్మెల్యే అవ్వాలని కోరుకుంటునానని చెప్పారు.
తనకు పవన్ కళ్యాణ్ మాండేట్ ఇస్తే , తాడేపల్లిగూడెం ప్రజలు ఓట్లు వేసి గెలిపించి ఎమ్మెల్యేగా చేశారని అన్నారు. ఎవరి దయా దక్షిణ్యాల వల్ల గెలవలేదని కరాకండిగా చెప్పారు. మరో పిఠాపురం చేసేస్తాను అంటున్నారని తానేమీ చేతికి గాజులు తొడుక్కో లేదని హెచ్చరించారు. తాను స్థలాలు, పొలాలు పూడ్చ లేదని, తనకు ఓట్లు వేసిన ప్రజల కోసం పని చేస్తానని తెలిపారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ఎవరిని ఇబ్బంది పెట్టలేదని, శాసన సభ్యుడిగా తనకు గౌరవం ఇవ్వాలని కోరారు. అత్యధిక మెజార్టీతో తాడేపల్లిగూడెం ప్రజలు గెలిపించారని తెలిపారు. ప్రజల కోసం పని చేస్తున్నానని తాను వ్యాపారాన్ని పూర్తిగా మానుకున్నానని చెప్పారు. ఎన్డీఏ ఎమ్మెల్యేనని వైసీపీ ఎమ్మెల్యేని కాదని తెలిపారు. తాను ఎప్పుడు చనిపోతానో తెలియదని కానీ ఎమ్మెల్యే గానే ఉండి చనిపోతానని చెప్పారు.

## జగన్ ను కలిసిన పాపా రాయుడు.



**మండపేట. పెన్ పవర్.ఏప్రిల్ 30:**మాజీ ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కర్రి పాపారాయుడు దళిత నేత మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పలివెల సుధాకర్ లు బుదవారం కలిశారు. తాడేపల్లి లో వీరు జగన్ ను కలిశారు. ఈ సందర్భంగా జగన్మోహన్ రెడ్డి మండపేట నియోజకవర్గ పార్టీ పరిస్థితులను పాపారాయుడును అడిగి తెలుసుకున్నారు. రాబోయే రోజుల్లో పార్టీ పటిష్టత కోసం ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు నాయకత్వంలో పనిచేయాలని సూచించారు.

# క్షతగాత్రులకు మెరుగైన వైద్య సౌకర్యం





**ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజాప్రతినిధులను, ఉన్నతాధికారులను అప్రమత్తం చేశారు**

**భీమిలి ఎమ్మెల్యే గంటా**

**బిమిలి, పెన్ పవర్, ఏప్రిల్ 30. :** సింహాచలం కొండపై గోడ కూలి మరణించిన కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. ఘటనా స్థలంలో అలాగే కేజీహెచ్ వద్ద బుధ వారం మీడియాతో మాట్లాడుతూ ఈ సంఘట న దురదృష్టకరమని పేర్కొన్నారు. బాధిత కుటుంబాలకు సానుభూతి తెలియ జేశారు. దుర్ఘటన జరిగిన వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజా ప్రతినిధులను, ఉన్నతాధికా రులను అప్రమత్తం చేశారన్నారు. సహాయ చర్యలు వేగవంతం చేశామని, క్షతగాత్రులకు మెరుగైన వైద్య సౌకర్యం అందిస్తున్నామని వెల్లడించారు. గోడ ఇటీవల కాలంలో నిర్మించినదిగా అర్థమవుతుందని, భారీవర్షం వల్ల పడిపోయినట్టుగా తెలుస్తుందన్నారు. నిర్దిష్ట కారణాలు తెలుసుకోవడానికి ప్రభుత్వం ఉన్నత స్థాయి కమిటీ నియమించిందని చెప్పారు. బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. మంత్రి కొండపల్లి శ్రీనివా స్, విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయు డులతో కలిసి సింహాచలం కొండపై జరుగుతున్న నిర్మాణపు పనుల నాణ్యతను గంటా పరిశీలిం చారు. గోడ కూలిన ప్రాంతాన్ని చూశారు. స్థానిక కార్పొరేటర్ పి.వి. నరసింహం తదితరులు వెంట ఉన్నారు. అనంతరం కేజీహెచ్ దగ్గర మృతుల కుటుంబీకులను పరామర్శించి ధైర్యం చెప్పారు. మృతుల్లో నలుగురు భీమిలి నియోజకవర్గంలోని చంద్రంపాలెం, మధురవాడ కు చెందిన వారన్న విషయం తెలిసిందే.

## షర్మిల హౌస్ అరెస్ట్ దుర్మార్గం

**-కాంగ్రెస్ పార్టీ జిల్లా ఓబిసి చైర్మన్ బొంతు రమణ**



**నర్సీపట్నం, పెన్ పవర్ (ఏప్రెల్ 30) :**కాంగ్రెస్ పార్టీ అమరావతి క్యాపిటల్ కమిటీ ప్రకటించిన రెండు రోజులకే ఎందుకు కూటమి ప్రభుత్వం భయపడుతుందని జిల్లా కాంగ్రెస్ ఒబిసి ఛైర్మన్ బొంతు రమణ ఎద్దేవా చేశారు. ఇంకా పార్టీ భవిష్యత్ కార్యాచరణ ప్రకటించకుండానే కూటమి ప్రభుత్వం భయపడుతుందని, ప్రధానమంత్రి మోడీ అమరావతి పర్యటన నేపథ్యంలో మన రాజధాని కోసం ఏం అడగాలి అనే విధివిధానాలు కోసం పార్టీ కార్యాలయానికి వెళ్తుంటే ఎందుకు మీ పోలీసులతో అడ్డుకుంటున్నారని ప్రశ్నించారు. రాజ్యాంగ ఇచ్చిన హక్కులను ఎందుకు ఉల్లంఘించాలని ప్రయత్నిస్తున్నారో అని ప్రజలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత మీపై ఉందని ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. అలాగే అమరావతికి ఏమి కావాలో కూటమి ప్రభుత్వం తరపున నరేంద్రమోడీని అడగాలని, అలాగే సంపూర్ణమైన హామీని పొందాలని కేంద్రంలో బిజెపి సర్కారు టిడిపి జనసేన కూటమిపై ఆధారపడి ఉండడాన్ని మరిచిపోవద్దన్నారు. అలాగే ఆంధ్రాకి రావాల్సిన అన్ని విషయాలపై ఈ సభా ప్రాంగణంలో సంపూర్ణమైన హామీని పొందాలని కూటమి ప్రభుత్వాన్ని ఓబీసీ జిల్లా చైర్మన్ బొంతు రమణ డిమాండ్ చేశారు.

## కొరియా చెందిన ఎంబిఏ 1St ఇయర్ విద్యార్థి అనుమానస్పద మృతి



**ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటన.**

**క్రైమ్ బ్యూరో, పెన్ పవర్, విశాఖపట్నం ఏప్రిల్ 30 :**ఆంధ్ర విశ్వవిద్యాలయం ఎన్ఆర్ఐ విద్యార్థి అనుమానస్పద మ ృతి. 3వ పట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న ఆంధ్ర విశ్వవిద్యాలయం ఎన్ఆర్ఐ విద్యార్థి అనుమానస్పద మ ృతి. కొరియా చెందిన ఎంబిఏ 1%ర్% ఇయర్ విద్యార్థి అనుమానస్పద మ ృతి. మ ృతు డు లార్తప్ ఇవన్నీ ఓబీంగ్ (29) గా గుర్తించిన పోలీసులు. లార్తప్ ఇవన్నీ ఓబీంగ్ వైఎంసీఏ హాస్టలో రూమ్ నెంబర్ 401 వద్ద ఉంటున్నాడు. వైఎంసీఏ హాస్టలో రూమ్ ఫిట్స్ రావడంతో అతని రూమ్ లో ఉన్న డేవిడ్ అసారో ఎంబీఏ 1%ర్% ఇయర్ చెందుతున్నాడు. ఫిట్స్ రావడంతో అతని రూమ్ లో ఉన్న తోటి విద్యార్థి రామ్ నగర్ అపోలో హాస్పిటల్ కి తీసుకెళ్లి జాయిన్ చేయగా. మరల అక్కడ నుండి కేజీహెచ్ హాస్పి టల్ కి తీసుకుని వెళుతుండగా మార్గమధ్యలో మ ృతి చెందాడు. మ ృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కేజిహెచ్ మార్చురీ తరలింపు. కేసు నమోదు చేసిన విచా రిస్తున్న 3వ పట్నం పోలీసులు.

## పెదపాడు శాఖ గ్రంధాలలో మూడవరోజు వేసవి విజ్ఞాన కార్యక్రమాలు



**ఏలూరు పెన్ పవర్ ఏప్రిల్ 30 :** పెదపాడు శాఖా గ్రంధాలయం నందు వేసవి సెలవులలో భాగంగా ఉచిత వేసవి విజ్ఞాన శిబిరంలో బుధవారం రిసోర్స్ పర్సన్ ధారా శివపార్వతి గారిచే వేమన రచించిన "వేమన శతకంలోని "వేమన పద్యములు చెప్పి వాటి భావమును విపులముగా విద్యార్థిని విద్యార్థులకు అర్థమయ్యే రీతిగా వివరించారు. అనంతరం సరిశేపల్లి లక్ష్మీనారాయణ రచించిన "మాటలు నేర్చిన చిలుక" అనే కథను బాలబాలికలచే చదివించడం జరిగినది. తదుపరి క్యారమ్స్ ఆట ఆడించి దానిలోని మెలుకువలను నేర్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో 29 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు ఈ కార్యక్రమం గ్రంథాలయ అధికారి దుగ్గిపోగు జాన్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించుట జరిగినది. పాల్గొనిన విద్యార్థిని విద్యార్థులకు స్నాక్స్ అందించారు.

## పదవీ విరమణ చేసిన పోలీస్ అధికారులను సత్కరించిన ఎస్పీ



**కాకినాడ. పెన్ పవర్ ఏప్రిల్ 30 :**పదవీ విరమణ చేసిన పోలీస్ అధికారులను జిల్లా ఎస్పీ బిందు మాధవ్ ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు. బుధవారం ఉదయం జిల్లా పోలీసు కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా పోలీస్ అధికారులు,వారి కుటుంబ సభ్యుల సమక్షంలో పదవి విరమణ పొందిన వన్ టౌన్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ (1989 బ్యాచ్) ఏఎస్ఐ ఆర్. రామ్మోహన్ సర్పవరం పోలీస్ స్టేషన్ ఏఎస్ఐ వై. వీరభద్రరావు(1989 బ్యాచ్), సిసిఎస్ పోలీస్ స్టేషన్ కాకినాడ హెచ్ సి -104 బి. సత్యనారాయణ రాజు(1990బ్యాచ్),ఓఎస్జిసి రాజమహేంద్రవరంలో పనిచేస్తూ ఉద్యోగ విరమణ పొందిన హెచ్సీ 193 పి. జాన్ (1986 బ్యాచ్) లను సత్కరించి, అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రభుత్వం నుండి రావాల్సిన ఉద్యోగ విరమణ ప్రయోజనాలను వెంటనే ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు .పదవీ విరమణ చేసిన అధికారుల భవిష్యత్తు జీవితం ఆనందోత్సాహాలతో, సుఖసంతోషాలతో, ఐశ్వర్య ఆయురారోగ్యాలతో, కుటుంబ సభ్యులతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు,పోలీస్ యూనియన్ సభ్యులు,పదవీ విరమణ చేసిన వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## న్యాయం కోసం. రిలే నిరాహారదీక్షలు.

- కనికరించని అధికారులు.
- స్కూల్ ప్రహరీ గోడ నిర్మాణం తక్షణం చేపట్టాలి.




**మండపేట.పెన్ పవర్.ఏప్రిల్ 30 :** వ్యక్తి గత స్వార్థం కోసం కాకుండా సమాజ హితమే లక్ష్యం గా న్యాయం కోసం ఓ మహిళ చేస్తున్న పోరాటాన్ని అపహస్యం చేస్తున్నారు. మండపేట మండలం కేశ వరం లో జడ్ పి పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టాలని గ్రామానికి చెందిన వల్లూరి శ్రీ వాణీ గత 13 రోజులుగా రిలే నిరాహారదీక్షలు చేస్తున్నారు. కనీసం శిబిరం వైపు అధికారులు,పోలీసులు కన్నెత్తి చూసిన పాపానికి పోలేదని ప్రజలు మండిపడ్డారు. అధికారులు వచ్చి చర్చలు జరిపి సమస్య కు పరిష్కారం చూపితే ప్రజా హితం అవుతుంది. ఇక గాంధీ చూపిన సత్యాగ్రహ దీక్ష కు విలువ లేకుండా చేశారని పలువురు పేర్కొన్నారు. ఇప్పటికైనా తన అవేదన ను అర్థం చేసుకొని స్కూల్ ప్రహరీ నిర్మాణం చేపట్టాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

## గిరిజన గ్రామాల్లో వాల్ ఆఫ్ కైండ్ నెస్ ఏలూరు సేవా కార్యక్రమాలు





**ఏలూరు పెన్ పవర్ ఏప్రిల్ 30 :** ఏలూరులోని స్వచ్ఛంద సేవా సంస్థ గిరిజన గ్రామాల్లో చేస్తున్న సేవా కార్యక్రమాలను గిరిజన ప్రాంతవాసులు కొనియాడుతున్నారు కార్యక్రమాల్లో భాగంగా ఈ నెల 27వ తేదీన రంపచోడవరం జిల్లా పరిషత్ హై స్కూల్లో 300 మంది పిల్లలకు ఉచితంగా బట్టలు పంపిణీ చేశారు. విజయవాడ కొండపల్లి లైన్స్ క్లబ్ నెంబర్ జోనీ కుమారి సౌజన్యంతో, రాజమండ్రి లైన్స్ క్లబ్ అధ్యక్షురాలు అల్లాడి కవిత, ఫేస్ బుక్ గుడ్ ఫ్రెండ్స్ చారిటీ గ్రూప్ అడ్మిన్ పి నాగ చక్రం, వారి గ్రూప్ టీ మెంబర్లు సహకారంతో గిరిజన గ్రామాల్లో పేదలకు ఉచితంగా బట్టల పంపిణీ కార్యక్రమం నిర్వహించినట్లు వాల్ ఆఫ్ కైండ్ నెస్ వ్యవస్థాపక నిర్వాహకులు పొనుగుపాటి వెంకటరమణ తెలిపారు. ఈ కార్యక్రమంలో రంపచోడవరం హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు పద్మావతి, వాల్ ఆఫ్ కైండ్ నెస్ స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

# కలకలం రేపుతున్న సర్వే


**విజయవాడ, ఏప్రిల్ 30, పెన్ పవర్:** ఏపీలో కూటమి అధికారంలోకి వచ్చి దాదాపు 11 నెలలు అవుతోంది. ప్రభుత్వం పాలనతో పాటు సంక్షేమ పథకాలపై ఫుల్ ఫోకస్ పెట్టింది. అయితే క్షేత్రస్థాయిలో కొంతమంది ఎమ్మెల్యేల పనితీరుపై తీవ్ర విమర్శలు ఉన్నాయి. దీనిపై ఇప్పటికే సీఎం చంద్రబాబు పలుమార్లు నేరుగా ఎమ్మెల్యేలకు హెచ్చరించారు. పనితీరు మార్చుకోవాలని సూచించారు. అయినా కొంతమంది ఎమ్మెల్యేల పనితీరులో మార్పు రావడం లేదు. తాజాగా విలువడిన ఓ సర్వే ఈ విషయాన్ని చెబుతోంది. గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఈసారి కూటమి కచ్చితంగా ఘనవిజయం సాధిస్తుందని చెప్పిన సర్వే నిపుణుల్లో ప్రవీణ్ పుల్లట ఒకరు. ఆయన చెప్పిన అంచనాలు ఎన్నికల్లో దాదాపు నిజమయ్యాయి. దీంతో కూటమి ఘనవిజయం సాధించింది. అయితే ఇప్పుడు అదే ప్రవీణ్ పుల్లట కూటమి ప్రభుత్వంలో ఎమ్మెల్యేల పనితీరుపై సంచలన ట్వీట్ చేశారుకూటమి అధికారంలోకి వచ్చిన తరువాత చాలామంది పనితీరు ఆశాజనకంగా లేదని ఇప్పటికే పలుమార్లు ట్వీట్ల రూపంలో తన సర్వే అంశాలను వెల్లడించారు ప్రవీణ్ పుల్లట. అయితే తాజా గణాంకాల ప్రకారం ఈసారి 41 మంది కూటమి ఎమ్మెల్యేలకు మళ్లీ టిక్కెట్ రాదని.. వచ్చినా ఓడిపోతారని సోషల్ మీడియాలో సంచలన ట్వీట్ చేశారు. దీంతో ఇది రాజకీయ వర్గాల్లో చర్చకు దారి తీస్తోంది. కూటమి ప్రభుత్వం ఏడాది పూర్తి చేసుకోనున్న తరుణంలో మరిన్ని సంచలన విషయాలు బయటపెడతానంటూ

ప్రవీణ్ పుల్లట మరో ట్వీట్ చేశారు. 92 శాతం వన్ టైం ఎమ్మెల్యేలు మొదటిసారి.. చివరిసారి అంటూ మరో కామెంట్ కూడా పెట్టారు. అయితే ఇది ఎవరి గురించి అన్న విషయం మాత్రం చెప్పలేదు. అయితే ప్రవీణ్ పుల్లట త్వరలో మరిన్ని అంశాలు బయట పెడతారా? లేకుంటే హింట్స్ తో సరి పెడతారా? అన్న దానిపై ఉత్కంఠ కొనసాగుతోంది.ఏపీలో కూటమిఅంతులేని మెజారిటీతో గెలిచింది. 164 అసెంబ్లీ

సీట్లతో ఏకపక్ష విజయం సాధించింది. అయితే ప్రభుత్వం ప్రజల అంచనాలకు చేరుకోలేకపోతోందన్న కామెంట్స్ వినిపిస్తున్నాయి. ఇంకా సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో అమలుకు నోచుకోకపోవడం, అటు పాలన సైతం సజావుగా సాగకపోవడం వంటి కారణాలతో ప్రభుత్వం పై అసంతృప్తి ఉంది. కానీ ఏడాది పాలన కూడా పూర్తి కాకపోవడంతో అది వ్యతిరేకత కు టర్న్ కాలేదు. అయితే ఎన్నికలకు ముందు కూటమికి అనుకూలంగా ఉండే ప్రవీణ్ పుల్లట సర్వే.. ఇప్పుడు వ్యతిరేకంగా మారడం మాత్రం మూడు పార్టీల్లో ఒక రకమైన ఆందోళన కనిపిస్తోంది. ముఖ్యంగా ఎమ్మెల్యేల పనితీరు బాగా లేదన్న విమర్శలు వస్తున్న తరుణంలో సీఎం చంద్రబాబు కఠిన చర్యలకు ఉపక్రమించాలన్న డిమాండ్ వినిపిస్తోంది2024 ఎన్నికల్లో చాలామంది కొత్తవారికి అవకాశం ఇచ్చారు. దాదాపు 80 నుంచి 100 మంది కొత్తగా ఎన్నికైన వారే. ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత ఎన్డీఏ శాసనసభ పక్ష సమావేశం నిర్వహించారు చంద్రబాబు. ప్రజలు బాధ్యతతో ఈ విజయాన్ని కట్టబెట్టారని.. దీనిని నిలుపుకోవాల్సిన అవసరం ఉందని కూడా చెప్పుకొచ్చారు. ప్రజల నుంచి వ్యతిరేకత రాకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్క ఎమ్మెల్యే పై ఉందని తేల్చి చెప్పారు. అటు తర్వాత కూడా వర్క్ షాపులు నిర్వహించి మరి చాలా అంశాలపై గట్టిగానే హెచ్చరికలు పంపారు. అయినా సరే కొంతమంది ఎమ్మెల్యేల వ్యవహార శైలిలో మార్పు రావడం లేదు. మరి ఈ సర్వే తోనైనా జాగ్రత్త పడతారా? లేదా? అన్నది తెలియాలి.

# అంతు చిక్కని కమల వ్యూహం


**ఏలూరు, ఏప్రిల్ 30, పెన్ పవర్:** ఇతర రాష్ట్రాలతో పోలిస్తే భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్ లో కొత్త పంథాను ఎంచుకుంది. మిగిలిన రాష్ట్రాల్లో ఇతర పార్టీల నుంచి వచ్చిన నేతలకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తూ వస్తున్నారు. అంతే కాదు వారికి పదవులను కేటాయించడంలోనూ ముందుంటున్నారు. కానీ ఆంధ్రప్రదేశ్ లోమాత్రం పూర్తి భిన్నంగా నిర్ణయాలు తీసుకుంటుంది. గత కొన్నేళ్ల నుంచి బీజేపీ ఆంధ్రప్రదేశ్ లో తీసుకున్న నిర్ణయాలను పరిశీలిస్తే పట్టు బిగించుకోవడానికి, పార్టీ బలోపేతానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, అంతే కాకుండా పార్టీని నమ్ముకున్న వారికి అన్యాయం జరగదని బలమైన సంకేతాలను కూడా పార్టీ కేంద్ర నాయకత్వం క్యాడర్ లోకి పంపే ప్రయత్నం చేస్తుంది. సీనియర్ నేతలను కూడా పక్కన పెట్టి పార్టీ కోసం పనిచేసిన వారికి పదవులను కట్టబెడుతుండటం చర్చనీయాంశమైంది. పొరుగు రాష్ట్రమైన తెలంగాణను తీసుకుంటే అక్కడ ఇతర పార్టీల నుంచి వచ్చిన వారికి పదవులు ఇచ్చారు. డీకే అరుణ కాంగ్రెస్ పార్టీలో సుదీర్ఘకాలం పనిచేసి వచ్చినప్పటికీ ఆమెకు పార్టీ ఉపాధ్యక్షురాలిగా నియమించడమే కాకుండా తర్వాత పార్లమెంటు టిక్కెట్ కూడా ఇచ్చారు. అలాగే కొండా విశ్వేశ్వర్ రెడ్డికి కూడా ఎంపీ సీటును కేటాయించారు. అదే మాదిరిగా టీఆర్ఎస్ లో సుదీర్ఘకాలం ఉండి వచ్చిన ఈటల రాజేందర్ కు కూడా ప్రాధాన్యత ఇస్తూ పార్లమెంటుకు ఎన్నికయ్యేలా చర్యలు తీసుకుంది. కాకపోతే తెలంగాణలోనూ కేంద్ర మంత్రి పదవులు మాత్రం పార్టీని నమ్ముకున్న వారికే ఇచ్చింది. కిషన్ రెడ్డి, బండి సంజయ్ లు తొలి నుంచి బీజేపీలో కిందిస్థాయి నుంచి పనిచేసి వచ్చిన వారికి అవకాశం కల్పించింది. రాజ్యసభ స్థానం కూడా సుదీర్ఘకాలం పార్టీ కోసం పనిచేసిన లక్ష్మణ్ కు ఇచ్చింది. తమిళనాడులో కూడా అన్నాడీఎంకే నుంచి వచ్చిన నేతకు పార్టీ పగ్గాలు అప్పగించింది. అదే తరహాలో ఆంధ్రప్రదేశ్ లోనూ కాంగ్రెస్ పార్టీ నుంచి వచ్చిన పురంధ్రీశ్వరికి, కన్నా లక్ష్మీనారాయణకు పార్టీ అధ్యక్ష బాధ్యతలను అప్పగించారు. ఇక మంత్రి పదవుల విషయానికి వచ్చే సరికి పార్టీలో కొత్తగా చేరిన




వారికి కాకుండా బీజేపీ సిద్ధాంతాలను నమ్మిన వారికి అందలం ఎక్కించారు. రాష్ట్ర మంత్రిగా సత్యకుమార్ యాదవ్ ను ఎంపిక చేశారు. అలాగే కేంద్ర మంత్రి పదవి కూడా నరసాపురం నుంచి తొలి సారి ఎన్నికైన భూపతి రాజు శ్రీనివాసవర్మను ఎంపిక చేశారు. ఈ నిర్ణయాలన్నీ పార్టీ క్యాడర్ లో ఉత్సాహం నింపగా కూటమి లోని మిత్ర పక్షాలే ఒకింత ఆశ్చర్యపోవాల్సిన పరిస్థితి. సుదీర్ఘకాలంగా పనిచేస్తున్న... తాజాగా విజయసాయిరెడ్డి రాజీనామాతో ఖాళీ అయిన రాజ్యసభ స్థానంలో జరుగుతున్న ఉప ఎన్నికకు సంబంధించి కూడా ఎవరికీ తెలియని పేరున్న నేతను ఎంపిక చేశారు. ఆంధ్రప్రదేశ్ రాజ్యసభ సభ్యుడిగా నేడు బీజేపీకి చెందిన పాక వెంకట సత్యనారాయణ నామినేషన్ దాఖలు చేశారు. భీమవరానికి చెందిన పాక వెంకట సత్యనారాయణను అనూహ్యంగా బీజేపీ ఎంపిక చేసింది. పాక వెంకట సత్యనారాయణ బీజేపీ క్రమశిక్షణ సంఘం కమిటీ ఛైర్మన్ గా వ్యవహరిస్తున్నారు. ఆయనను ఎంపిక చేయడంతో బీజేపీలో సుదీర్ఘకాలంగా పనిచేసిన వారికి పదవులు ఇస్తున్నట్లయింది. పాక వెంకట సత్యానారాయణ ఎంపిక తో బీజేపీ స్ట్రాటజీఏందో అర్థమవుతుంది. బీజేపీ చాలా ముందు చూపుతో ఇలా వ్యవహరిస్తుందన్న కామెంట్స్ బలంగా వినిపిస్తున్నాయి.

# గ్రాండ్ గా గ్రౌండ్ ప్లానింగ్...

**విజయవాడ, ఏప్రిల్ 30, పెన్ పవర్:**
ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఏ పనిచేసినా చాలా పకడ్బందీగా చేస్తారు. ఆయన డ్రీమ్ ప్రాజెక్టును లాంచ్ చేయడానికి ఎప్పుడైనా గ్రాండ్ గానే ప్లాన్ చేస్తారు. దానివల్ల ప్రచారంతో పాటు హైప్ క్రియేట్ అవుతుందని, దాని వల్ల రాష్ట్రానికి ఎంతో ఉపయోగముంటుందని చంద్రబాబు భావిస్తారు. ఇప్పటి వరకూ పదిహేనేళ్ల పాటు ముఖ్యమంత్రిగా పనిచేసిన కాలంలోనూ ప్రతి పనికీ రాజకీయాన్ని జోడించి తనకు కీర్తి ప్రతిష్టల స్థాయిని మరింత పెంచేలా చంద్రబాబు డిజైన్ చేస్తారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోనూ ఇప్పటికీ హైదరాబాద్ ఐటీ రంగంలో అభివృద్ధి చెందిందని అన్నా, నేటికీ హైదరాబాద్ అత్యధికంగా ఆదాయాన్ని ఆర్జించి పెట్టే ప్రాంతంగా తీర్చిదిద్దింది ఎవరన్నా ప్రత్యర్థులు సయితం చంద్రబాబు వైపు వేళ్లు చూపించాల్సిందే.సంపద పెరుగుతుందని... అదే చంద్రబాబు నాయుడు కోరుకునేది. కావాల్సింది. అందుకే తాజాగా అమరావతి రాజధాని పునర్మిరాణ పనుల ప్రారంభం పేరిట చంద్రబాబు చేస్తున్న హడావిడి వెనక కూడా అంతే బలీయమైన ఆకాంక్ష ఉందంటున్నారు. ప్రధాని నరేంద్ర మోదీ రాజధాని పనులకు శంకు స్థాపనలు చేసి వెళ్లిన తర్వాత ఈ ప్రాంతంలో రియల్ ఎస్టేట్ ధరలు మరింత పెరుగుతాయని ఆయనకు తెలుసు. నిర్మాణ పనులు ప్రారంభమయిన తర్వాత ఇక్కడ ఒక్కసారిగా భూముల ధరలకు రెక్కలు వచ్చి రియల్ వ్యాపారం ఊపందుకుని



ప్రభుత్వానికి అదనంగా సంపదను సమకూర్చుకోవాలంటే ఆ మాత్రం రిస్క్ తీసుకోక తప్పదు. వాస్తవానికి అయితే మరో ఏ ముఖ్యమంత్రి అయినా రాజధాని పునర్నిర్మాణ పనులు పేరిట ఇంత పెద్ద స్థాయిలో సభను ఏర్పాటుచేయరు. కానీ చంద్రబాబు ఆలోచన మాత్రం వేరుగా ఉంటుంది. అమరావతి కల సాకారమయితే తన పేరు చిరస్థాయిగా మిగిలిపోతుందన్న భావనతో ఆయన ఒక్కొక్క అడుగూ ముందుకు వేస్తున్నారు.. ప్రధాని నరేంద్ర మోదీ రావడంతో కొంత హైప్ రావడమే కాకుండా ఈ కార్యక్రమంతో చంద్రబాబుకు తన ఇమేజ్ కూడా మరింత పెరుగుతుందని తెలుసు.

పరోక్షంగా ప్రభుత్వానికి కూడా సంపద చేకూరుతుందని చంద్రబాబు అంచనా వేస్తున్నారు. అదే సమయంలో అనేక సంస్థలు కూడా అమరావతిలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తాయని చంద్రబాబు ఆశిస్తున్నారు. . అమరావతి పునర్నిర్మాణం పేరుతో ఖర్చు పెట్టే ప్రతి పైసా రాష్ట్రానికి అంతే వేగంగా తిరిగి వస్తాయని చంద్రబాబు భావిస్తున్నారు. అందుకోసమే కొంత ఆర్భాటమైనా తాను అనుకున్నది చేసి తీరాలన్న పట్టుదలతో చంద్రబాబు ఉన్నారు. ఒకటి కాదు..రెండు కాదు.. లక్షల కోట్ల రూపాయలు ఒకవైపు అభివృద్ధి మరొకవైపు సంక్షేమాన్ని కలగలుపుతూ తీసుకెళ్లేది చంద్రబాబు మాత్రమేనని ఇప్పటికే ప్రజలు నమ్ముతారు. ఆ నమ్మకం చెక్కు చెదరకుండా ఉండేందుకే చంద్రబాబు నాయుడు అమరావతి రాజధాని నిర్మాణ పనుల కు శంకుస్థాపన కార్యక్రమానికి భారీగా ప్లాన్ చేసినట్లు స్పష్టంగా అర్థమవుతుంది. మరొక వైపు దేశంలోనే అమరావతి బ్రాండ్ ఇమేజ్ పెరగడం ఖాయమని చంద్రబాబు అంచనా వేస్తున్నారు. మొత్తం మీద చంద్రబాబు నాయుడు ఆలోచనలు గ్రౌండ్ అయితే మాత్రం గ్రాండ్ సక్సెస్ అయినట్లేనని అనుకోవాల్సి ఉంటుంది.

## సామాజిక పెన్షన్లలో భారీగా అక్రమాలు

**వియవాడ, ఏప్రిల్ 30, పెన్ పవర్:** ఏపీ ప్రభుత్వం అమలు చేస్తోన్న సామాజిక పెన్షన్లలో భారీగా అక్రమాలు వెలుగు చూస్తున్నాయి. వేల సంఖ్యలో అనర్హులను గుర్తిస్తున్నారు. వికలాంగుల పెన్షన్లలో ఇప్పటి వరకు 65వేల మంది అనర్హులను గుర్తించారు. పెన్షన్ల తనిఖీ పూర్తయ్యేనాటికి ఈ సంఖ్య మరింత పెరుగనుంది.ఏపీలో సామాజిక పెన్షన్ల తనిఖీలో తవ్వే కొద్ది అక్రమాలు వెలుగు చూస్తున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున అనర్హులకు పెన్షన్లు చెల్లిస్తున్నారని ప్రజా ప్రతినిధులు ఫిర్యాదు చేయడంతో ఏపీ ప్రభుత్వం వికలాంగుల పెన్షన్ల తనిఖీ చేపట్టింది. వికలాంగులకు రూ.6 వేల నుంచి రూ.15వేల వరకు పెన్షన్లు చెల్లిస్తుండటంతో పెద్ద ఎత్తున అనర్హులు వాటిని దక్కించుకుంటున్నారు.ఏపీప్రభుత్వం అందిస్తోన్న సామాజిక పెన్షన్లను తప్పుడు ధృవీకరణ పత్రాలతో పొందుతున్నవారి డొంక కదులుతోంది. గత మూడు నెలలుగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం సామాజిక పెన్షన్లను వైద్య బృందాలతో తనిఖీ చేయిస్తోంది. ఈ క్రమంలో బోగస్ సర్టిఫికెట్లతో పెన్షన్లు పొందుతున్న వారిని పెద్ద సంఖ్యలో గుర్తించారు.ఏపీలో నెలకు రూ.6 వేలు నుంచి రూ.15వేల వరకు సామాజిక పెన్షన్లను చెల్లిస్తున్నారు. ఈ క్రమంలో తొలిదశలో రూ.15వేల పెన్షన్లు పొందుతున్న వారిలో అనర్హులను గుర్తించి వాటిని తొలగించారు.రెండో దశలో మార్చి నుంచి రూ.6 వేల పెన్షన్ పొందుతున్న వారికి క్షేత్ర స్థాయి పరీక్షలు నిర్వహించిన అనర్హులను తొలగిస్తున్నారు. శారరీక వైకల్యంలో భాగంగా అయిదు విభ్నాగాల్లో ప్రతి నెల 8లక్షల మందికి రూ.6 వేల పెన్షన్ చెల్లిస్తున్నారు.ఈ ఏడాది ఫిబ్ర వరి నుంచి ఆరోగ్య శాఖ, సెర్ప్ అధికారుల బృందాలు వైకల్య నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తున్నాయి. లబ్దిదారులను ఎంపిక చేసిన ఆసుపత్రులలో వైద్య పరీక్షలు చేయించుకోవాలని ప్రభుత్వం సూచించింది.మొత్తం పెన్షనర్లలో 4లక్షల మంది ఆర్థోపెడిక్ సమస్యలు ఉన్న వారున్నారు. మిగిలిన వారిలో ఈఎన్టీ, కంటి చూపు లోపం, మానసిక వైకల్యం ఇతర సమస్యలున్న వారున్నారు.ఇప్పటి వరకు 3 లక్షల మందికి వైద్య పరీక్షలు పూర్తి చేయగా వారిలో సుమారు 65 వేల మంది అనర్హులను గుర్తించారు. పది వేల మందికి వైకల్యం ఉన్నా.. పెన్షన్ పొందే స్థాయిలో శారీరక వైకల్యం లేదు.శ్రీకాకుళం, విజయనగరం, తూర్పుగోదావరి, కృష్ణా జిల్లాలో అనర్హులుఅధికంగా ఉన్నట్లు గుర్తించారు. నెల్లూరు, అనంత పురం, కర్నూలు, తిరు పతి జిల్లాల్లో అనర్హులు పట్టుబడుతున్నారు.అంగవైకల్యం, మానసిక, ఈఎన్టీ సమస్యలున్న వారికి నవంబర్ వరకు పరీక్షలు నిర్వహిస్తారు. నెలకు రూ.15 వేల పెన్షన్ పొందే 24,091 మందిలో 7,256 మంది అనర్హులలను గతంలోనే గుర్తించారు. మిగిలిన 70% లో 31.29% మంది రూ.6వేల పెన్షన్‌కు మాత్రమే అర్హత ఉంది.తక్కువ వైకల్యం ఉన్న వారికి 40శాతానికి పైగా వైకల్యంగా నమోదు చేయడంతో వారికి రూ.6వేల పెన్షన్ లభిస్తోంది.

## అనంతపురంలో 'అమ్మ రాజీనామా' కథ.. 'పాపకు ఏమీ కాని ఓ తల్లి' లేఖ

**అనంతపురం , ఏప్రిల్ 30, పెన్ పవర్:** అమ్మ రాజీనామా.. ఇది ఒక సినిమా పేరు.. కానీ రియల్ లైఫ్‌లోనూ ఓ తల్లి అమ్మ పదవికి రాజీనామా చేసింది. కొన్ని అనివార్య కారణాలతోనే అమ్మ పదవికి న్యాయం చేయలేకపోతున్నానని.. పొత్తిళ్లలో ఉండాల్సిన తన పసిపాపను తీసుకెళ్లి రోడ్డు పక్కన వదిలేసింది. శిశువుకు చక్కగా స్నానం చేయించి ఓ బేబీ బెడ్‌లో పడుకోబెట్టి రోడ్డు పక్కన ఉంచింది. తాను అమ్మ పదవికి రాజీనామా చేస్తున్నట్లుగా ఓ లేఖను రాసి.. అందులో తన పాపను రోడ్డుపై ఎందుకు అలా అనాథగా వదిలి వెళ్లాల్సి వచ్చిందో వివరించింది. ఆ లేఖలో చివరిగా రాసిన ఐదు పదాలు ఎమోషనల్‌గా ఉన్నాయి.అనంతపురంలోని విజయనగరం కాలనీ అది.. అప్పుడే పుట్టిన ఆడ శిశువును రోడ్డు పక్కన వదిలేసి వెళ్లారు. పసికందు ఏడుపు విని అక్కడికి వెళ్లిన స్థానికులు చిన్నారిని అక్కున చేర్చుకున్నారు. వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వగా.. వారు పాపను తీసుకెళ్లి ఆస్పత్రిలో చేర్చారు.. ఆ తర్వాత ఐసీడీఎస్ అధికారులు అక్కడికి వచ్చారు. చిన్నారిని తమ సంరక్షణలో ఉంచేందుకు తీసుకెళ్లారు. అయితే శిశువు దగ్గర తల్లిదండ్రులు రాసిన లేఖను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై పోలీసులు విచారణ చేపట్టారు.ఆ లేఖలో.. 'ప్రియమైన మేడం, సార్ గారికి నా నమస్కారాలు.. నా కూతుర్ని నేను పోషించలేను.. మీరే నా కూతురికి ఒక మంచి జీవితం ఇవ్వాలని కోరుకుంటూ.. మీ దగ్గర వదిలి వెళ్లిపోతున్నాను. తన జీవితం బాగుండాలి.. తనని మీరే బాగా చూసుకోవాలని వేడుకుంటున్నాను. నేను చనిపోతున్నాను. నా కూతుర్ని బాగా చూసుకోండి సార్ ప్లీజ్.. ఒక తల్లిగా నా ఆవేదన.. పాపకి ఏమీ కాని ఓ తల్లి' అంటూ ఓ నోట్‌ను ఆ చిన్నారి పాప పక్కనే వదిలేసి వెళ్లారు. పాపను రోడ్డు పక్కన వదిలేసి ఈ లేఖ ఉంచింది ఎవరు అన్న కోణంలో పోలీసులు ఆరా తీస్తున్నారు.. దగ్గరలోని సీసీ ఫుటేజ్‌ను పరిశీలించే పనిలో ఉన్నారు. అలాగే అనంతపురం పోలీసులు పాప గురించి ఆ చుట్టుపక్కల ప్రాంతాల్లో ఉన్న స్థానికుల్ని అడిగి తెలుసుకుంటున్నారు.

## నేను చావాలని కొంతమంది కోరుకుంటున్నారు: జనసేన ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్

- మొదటి పేజి తరువాయి

ఆవేదన వ్యక్తం చేశారు బొలిశెట్టి. ఎవరి దయాదాక్షిణ్యాలతో తాను గెలవలేదని.. ప్రజామోదంతో నియోజకవర్గ చరిత్రలోనే అత్యధిక మెజారిటీతో గెలుపొందానని అన్నారు. బొలిశెట్టి వ్యాఖ్యలు ఏపీ పొలిటికల్ సర్కిల్స్ లో చర్చనీయాంశం అయ్యాయి.ఒకరి త్యాగం వల్ల తనకు ఎమ్మెల్యే టికెట్ దక్కలేదని.. మూడు పార్టీలు కలిసి తనకు అధికారాన్ని కట్టబెట్టాయని అన్నారు. నియోజకవర్గ ప్రజల కోసం పనిచేస్తున్నానని.. కొంతమంది అధికారులను భయపెట్టి బెదిరిస్తున్నారని అన్నారు బొలిశెట్టి. అధికారులను కాపాడుకోవడం ఎమ్మెల్యేగా తన బాధ్యత అని అన్నారు. తాడేపల్లి నియోజకవర్గాన్ని మరో పిఠాపురం చేస్తామని కొంతమంది అంటున్నారని.. తానేమీ చేతికి గాజులు తొడుక్కొని కూర్చోలేదంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు బొలిశెట్టి శ్రీనివాస్.తాను స్థలాలు, పొలాలు పూడ్చలేదని.. తనకు ఓట్లు వేసి గెలిపించిన ప్రజల కోసం పనిచేస్తున్నానని చెప్పారు. ఏ ఒక్క తెలుగుదేశం పార్టీ కార్యకర్తను కూడా తాను ఇబ్బంది పెట్టడం లేదని అన్నారు. ఎమ్మెల్యేగా తనకు గౌరవం ఇవ్వాలని కోరారు బొలిశెట్టి శ్రీనివాస్. బొలిశెట్టి వ్యాఖ్యలతో కూటమి నాయకుల మధ్య విభేదాలు, సమన్వయ లోపం మరోసారి బయటపడ్డాయి. బొలిశెట్టి వ్యాఖ్యలు సోషల్ మీడియాలో హాట్ టాపిక్ గా మారాయి.

## హైదరాబాద్ లో మిస్ వరల్డ్ పోటీలు... స్త్రీ జన్మను అపవిత్రం చేయొద్దన్న సీపీఐ నారాయణ

- మొదటి పేజి తరువాయి

రేవంత్ రెడ్డిపై ఘాటు వ్యాఖ్యలు చేశారు.కోట్లాది రూపాయలు ఖర్చు చేసి అందాల పోటీలు నిర్వహించడం ద్వారా పవిత్రమైన స్త్రీ జాతిని అవమానిస్తున్నారని నారాయణ ఆరోపించారు. "అందాల పోటీ అంటే స్త్రీలను నడిరోడ్డు మీద వేలం వేయడం కాదా? ఇది సరైన పద్ధతి కాదు. ఇలాంటి పోటీలు నిర్వహించే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బుద్ధి లేదు" అని ఆయన తీవ్రంగా విమర్శించారు. మిస్ వరల్డ్ పోటీలకు రూ.25 కోట్లు ఖర్చు చేస్తున్నారని చెప్పడం సిగ్గుచేటన్నారు.ప్రభుత్వాలు మహిళలను స్వయం శక్తితో జీవించేలా ప్రోత్సహించాలని, వారికి ఉపాధి అవకాశాలు కల్పించాలని నారాయణ సూచించారు. అందాల పోటీల పేరుతో స్త్రీల గౌరవాన్ని కించపరచడం సరికాదని, ఈ పోటీలను ప్రతి ఒక్కరూ వ్యతిరేకించాలని ఆయన పిలుపునిచ్చారు. తన మేనకోడలు సాఫ్ట్‌వేర్ ఉద్యోగం వదిలి, పది మందికి ఉపాధి కల్పించేందుకు సొంత వ్యాపారం ప్రారంభించడాన్ని ఆయన అభినందించారు. మహిళలు ఇలా స్వయం ఉపాధి వైపు రావడాన్ని ప్రోత్సహించాలే తప్ప, అందాల పోటీలతో వారిని అపవిత్రం చేయకూడదని నారాయణ హితవు పలికారు. తన మేనకోడలు అందాల పోటీలో పాల్గొంటే ఫస్ట్ వస్తుందని... కానీ, అది తప్పు అని అన్నారు.

## చంద్రబాబు ఎప్పుడు అధికారంలోకి వచ్చిన ప్రజలకి మరణాలు తప్పవు

- మొదటి పేజి తరువాయి

నాస్తికుడిగా గతంలోనే చెప్పారని తెలిపారు. 2014లో చంద్రబాబు హయాంలోనే 40 ఆలయాలను కూల్చివేశారని, అయినా బీజేపీ ఆయనను సమర్థించడం విడ్డూరంగా ఉందని ఆమె విమర్శించారు. గతంలో జరిగిన గోదావరి పుష్కరాల తొక్కిసలాట, తిరుపతిలో జరిగిన తొక్కిసలాట, గోవుల మృతి వంటి ఘటనలు చంద్రబాబు ప్రభుత్వ హయాంలోనే జరిగాయని లక్ష్మీపార్వతి అన్నారు. ఎవరు ఎలా పోయినా ఫర్వాలేదు, తమ దోపిడీ తమకు ముఖ్యం అన్నట్లుగా ప్రస్తుత ప్రభుత్వ వైఖరి ఉంది అని ఆమె విమర్శించారు. సింహాచలం ఘటనకు సంబంధించి గోడ నిర్మాణంపై ప్రశ్నిస్తూ, "మూడు రోజుల క్రితం గోడ కట్టడమేంటి? ముందే ఎందుకు నిర్మించలేదు? అవినీతిపరులకు పనులు అప్పగించడం వల్లే ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయి" అని ఆమె ఆరోపించారు.అర్హత లేని వ్యక్తులు అధికారంలోకి వస్తే ఇలాంటి పరిణామాలే చోటుచేసుకుంటాయని లక్ష్మీపార్వతి అన్నారు. సింహాచలం ఘటనలో ప్రాణాలు కోల్పోయిన బాధిత కుటుంబాలకు తక్షణమే కోటి రూపాయల నష్టపరిహారం అందించాలని ఆమె డిమాండ్ చేశారు. తిరుమలలో గతంలో జరిగిన తొక్కిసలాట ఘటనపై చేపట్టిన విచారణ ఏమైందని ఆమె ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

# రింకూను రెండు సార్లు చెంపపై కొట్టిన కుల్దీప్.. ఢిల్లీ స్పిన్నర్‌పై ఫ్యాన్స్ ఫైర్



**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ మ్యాచ్ ముగిసిన తర్వాత ఇరు జట్ల ప్లేయర్లు సరదాగా మాట్లాడుకోవడం సహజం. కొంతమంది స్నేహితులు, సహచరులు వేరు వేరు జట్లకు ఆడినప్పుడు మ్యాచ్ తర్వాత తమ అనుభవాలను పంచుకుంటూ సంతోషంగా కనిపిస్తారు. ఆ క్షణం మ్యాచ్ గురించి మర్చిపోయి ఒకరికొకరు ఎంతో సాన్నిహిత్యంగా ఉంటారు. ఇక యువ ప్లేయర్లు అయితే సీనియర్ ఆటగాళ్ల దగ్గర విలువైన సలహాలు తీసుకుంటూ ఉంటారు. అయితే కొని సార్లు అత్యుత్సాహం వలన కొన్ని అనర్ధాలు తప్పవు. అలాంటి సంఘటన ఒకటి ఐపీఎల్ 2025లో చోటు చేసుకుంది. ఐపీఎల్ 2025 లో భాగంగా మంళవారం (ఏప్రిల్ 29) ఢిల్లీ క్యాపిటల్స్, కోల్‌కతా నైట్ రైడర్స్ మధ్య జరిగిన మ్యాచ్ లో కుల్దీప్ యాదవ్ రింకూ సింగ్‌ను చెంపదెబ్బ కొట్టిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ మ్యాచ్ లో కోల్‌కతా నైట్ రైడర్స్, ఢిల్లీ క్యాపిటల్స్ ను 14 పరుగుల తేడాతో ఓడించి ప్లేఆఫ్ ఆశలను సజీవంగా ఉంచుకుంది. మ్యాచ్ తర్వాత ప్లేయర్లందరూ సరదాగా మాట్లాడుకుంటున్నారు. ఈ క్రమంలో ఉత్తర ప్రదేశ్ కు చెందిన ఆటగాళ్లు కుల్దీప్, రింకూ మాట్లాడుకుంటూ కనిపించారు. మధ్యలో కుల్దీప్ యాదవ్ రింకూ సింగ్ ను చెంపకు పెట్టి గట్టిగా బాదాడు. అప్పటి వరకూ నవ్వుతూ కనిపించిన రింకూ.. కుల్దీప్ చెంప దెబ్బ ధాటికి ఒక్కసారిగా ఫేస్ మార్చేశాడు. కొంచెం కోపం.. కొంచెం బాధగా ముఖం పెట్టాడు. వెంటనే మరోసారి కుల్దీప్ చెంపకు పెట్టి కొట్టడంతో ఈ విషయాన్ని ఫ్యాన్స్ జీర్ణించుకోలేకపోతున్నారు. ఒక అభిమాని రింకును కుల్దీప్ అగౌరవపరిచాడని ఆరోపించగా.. మరొక అభిమాని " చైల్డిష్ బిహేవియర్" చేయొద్దని హెచ్చరించాడు. "ఇది సరదాగా సాగిన సంఘటనలా కనిపించడం లేదు. రింకు నవ్వినట్లు కనిపించకపోగా షాక్ అయ్యాడు. కుల్దీప్ యాదవ్ తనను నిరాశపరిచింది" అని మరొక అభిమాని అన్నాడు. ఈ మ్యాచ్ విషయానికి వస్తే వరుస ఓటముల తర్వాత తీవ్ర ఒత్తిడిలో ఉన్న కేకేఆర్.. ఎట్టకేలకు మంగళవారం (ఏప్రిల్ 29) ఢిల్లీ క్యాపిటల్స్ పై 14 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్ లో బ్యాటింగ్ లో సమిష్టిగా రాణించడంతో పాటు బౌలింగ్ లో సునీల్ నరైన్ కీలక దశలో మూడు వికెట్లతో మ్యాచ్ స్వరూపాన్నే మార్చేశాడు. మొదట బ్యాటింగ్ చేసిన కోల్‌కతా నైట్ రైడర్స్ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 204 పరుగుల భారీ స్కోర్ చేసింది. లక్ష్య ఛేదనలో ఢిల్లీ క్యాపిటల్స్ 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 190 పరుగులకు పరిమితమైంది.

# టీమిండియాను దెబ్బ కొట్టడానికి దిగ్గజ బౌలర్‌ను సంప్రదించిన ఇంగ్లాండ్ క్రికెట్



**హైదరాబాద్ పెన్ పవర్:** టీమిండియాతో జరగనున్న 5 మ్యాచ్ ల టెస్ట్ సిరీస్ ఇంగ్లాండ్ చాలా సీరియస్ గా తీసుకుంది. ఓ వైపు భారత జట్టు ఐపీఎల్ ఆడుతూ బిజీగా ఉంటే.. మరోవైపు ఇంగ్లాండ్ ఇప్పటి నుంచే సేరీడ్స్ ఎలా గెలవాలనే వ్యహాలు రచిస్తోంది. ఇందులో భాగంగా ఒక దిగ్గజ బౌలర్ ను రంగంలోకి ధింపనున్నట్టు సమాచారం. సొంత గడ్డపై ఇంగ్లాండ్ తమ దేశంలో భారత్ పై ఆధిపత్యం చెలాయించడానికి న్యూజిలాండ్ మాజీ ఫాస్ట్ బౌలర్ టిమ్ సౌతీని బౌలింగ్ కన్సల్టెంట్‌గా పరిశీలిస్తోంది. ఆండర్సన్ స్థానంలో ఈ కివీస్ పేసర్ కు బాధ్యతలు అప్పగించాలని చూస్తుంది. 2024 లో ఇంగ్లాండ్ దిగ్గజ ఫాస్ట్ బౌలర్ జేమ్స్ అండర్సన్ క్రికెట్ కు రిటైర్మెంట్ ప్రకటించాడు. అయితే వీడ్కోలు పలికిన వెంటనే ఇంగ్లాండ్ జట్టు జేమ్స్ ఆండర్సన్‌ను కన్సల్టెంట్ రోల్ కోసం సంప్రదించగా అండర్సన్ అంగీకరించాడు. ఇదిలా ఉంటే ప్రస్తుతం అండర్సన్.. ఇంగ్లాండ్ డొమెస్టిక్ టోర్నీ లంకాషైర్ తరపున అన్ని ఫార్మాట్లలో ఆడతానని ఒప్పందం కుదుర్చుకున్నాడు. ఈ కారణంగానే అండర్సన్ భారత్ తో జరగబోయే టెస్ట్ సిరీస్ కు ఇంగ్లాండ్ కన్సల్టెంట్‌గా ఉండట్లేదు. సౌథీ గత ఏడాది నవంబర్ 15 న తన రిటైర్మెంట్ విషయాన్ని అధికారికంగా ప్రకటించాడు. 2008 లో న్యూజిలాండ్ తరపున అరంగేట్రం చేసిన సౌథీ 16 ఏళ్ళ పాటు కివీస్ ఫాస్ట్ బౌలింగ్ దళానికి నాయకత్వం వహించాడు. కివీస్ తరపున ఈ కివీస్ పేసర్ 107 టెస్టుల్లో ఆడాడు. 201 ఇన్నింగ్స్ లో 391 వికెట్లు పడగొట్టాడు. 5 వికెట్ల ఘనతను 15 సార్లు తీసుకున్నాడు. న్యూజిలాండ్ తరపున టెస్టుల్లో అత్యధిక వికెట్లు తీసుకున్న రెండో బౌలర్ గా నిలిచాడు. భారత్ తో జరగబోయే 5 మ్యాచ్ ల టెస్ట్ సిరీస్ తో ఇంగ్లాండ్ తమ ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ 2025-2027 సైకిల్‌ను ప్రారంభించనుంది.లీడ్స్‌లోని హెడ్డింగ్లేలో జూన్ 20 న తొలి టెస్ట్ మ్యాచ్ జరగనుంది. సిరీస్‌లోని మిగతా నాలుగు టెస్టులకు ఎడ్జ్‌బాస్టన్, లార్డ్స్, ఓల్డ్ ట్రాఫోర్డ్ ఓవల్ వేదికలు కానున్నాయి. 2021-22 చివరిసారిగా భారత్ ఇంగ్లాండ్ లో పర్యటించింది. ఈ సిరీస్ 2-2 తో సమంగా ముగిసింది. గత ఏడాది ప్రారంభంలో ఇంగ్లాండ్, భారత్ చివరిసారిగా టెస్ట్ సిరీస్ ఆడాయి.

# కుర్రాళ్లను పంపనున్న బీసీసీఐ: 2026 ఆసియా క్రీడలకు క్రికెట్.. వేదిక ఎక్కడంటే..?



**హైదరాబాద్ పెన్ పవర్:** జపాన్‌లో వచ్చే ఏడాది జరిగే ఆసియా క్రీడల్లో క్రికెట్ కొనసాగనుంది. త్వరలోనే అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉంది. సోమవారం (ఏప్రిల్ 28) ఒలింపిక్ కౌన్సిల్ ఆఫ్ ఆసియా , ఐచి-నగోయా క్రీడల నిర్వాహక కమిటీ మధ్య జరిగిన సమావేశంలో క్రికెట్ ఆసియా గేమ్స్ లో కొనసాగనున్నట్టు అధికారులు నిర్ణయం తీసుకున్నట్టు సమాచారం. 2026 ఆసియా క్రీడలు సెప్టెంబర్ 19 నుండి అక్టోబర్ 4 వరకు జరుగుతాయి.టీ20 ఫార్మాట్ లో ఆసియా క్రీడల్లో క్రికెట్ జరగనుంది. గత ఏడాది మాదిరిగానే ఈ సారి సీనియర్లు ఆసియా గేమ్స్ లో ఆడే అవకాశాలు కనిపించడం లేదు. బీసీసీఐ యంగ్ ఇండియాను ఈ టోర్నీ కోసం పంపనుంది. ప్రస్తుతం భారత క్రికెట్ లో ఎంతో మంది టాలెంటెడ్ ఆటగాళ్లున్నారు. భారత బి జట్టును పంపినా గోల్డ్ మెడల్ సాధించడం పక్కాగా కనిపిస్తుంది. 2023 ఆసియా క్రీడల్లో భారత జట్టు రుతురాజ్ గైక్వాడ్ కెప్టెన్సీలో భారత్ కు గోల్డ్ మెడల్ తీసుకొచ్చింది. 2028 లో జరగబోయే ఒలింపిక్స్ కు మాత్రం అన్ని జట్లు పాల్గొంటాయి కాబట్టి ప్రధాన జట్టు బరిలోకి దిగనుంది. 2010లో తొలిసారిగా ఆసియా క్రీడల్లో క్రికెట్ ఆడారు. ఆ తర్వాత, 2014లో కూడా క్రికెట్ కొనసాగింది కానీ 2018లో తొలగించబడింది. 2022లో హువాంగ్‌జౌలో జరిగిన ఆసియా క్రీడల సమయంలో క్రికెట్ మళ్లీ కంబ్యాక్ ఇచ్చింది. 2023 ఆసియా క్రీడల్లో సైతం క్రికెట్ ను జరిపారు. నిన్నటివరకు క్రికెట్ ను ఉంచాలా లేదా అనే విషయంలో అనిశ్చితి ఉన్నపటికీ.. తాజాగా ఈ విషయంపై ఒలింపిక్ కౌన్సిల్ ఆఫ్ ఆసియా శుభవార్త చెప్పింది. మహిళా విభాగంలో పాకిస్థాన్ క్రికెట్ జట్టు రెండు గోల్డ్ మెడల్స్ గెలుచుకొని అత్యంత విజయవంతమైన జట్టుగా నిలిచింది. 2023 ఆసియా క్రీడల్లో ఇండియా ఫైనల్లో శ్రీలంకను ఓడించి డిఫెండింగ్ ఛాంపియన్‌గా నిలిచింది. మెన్స్ క్రికెట్ లో బంగ్లాదేశ్, శ్రీలంక, ఇండియా ఒక్కోసారి గోల్డ్ మెడల్ గెలుచుకున్నాయి. జపాన్ మూడు క్రికెట్ వేదికలను సిద్ధం చేస్తోంది. ఒసాకాలోని కైజుకా క్రికెట్ గ్రౌండ్, సానో ఇంటర్నేషనల్ క్రికెట్ గ్రౌండ్, సానో ఇంటర్నేషనల్ క్రికెట్ గ్రౌండ్ 2 స్టేడియాల్లో మ్యాచ్ లు జరనున్నాయి.





అనన్య నాగల్లా తన అద్భుతమైన హెవీ లుక్‌ను పంచు కుంది

# కుంభమేళాలో పూసలమ్మే అమ్మాయేనా?

ప్రయాగ్‌రాజ్ కుంభమేళా చాలా మెరుపుల్ని పరిచయం చేసింది. అలాంటి ఒక మెరుపు ఈ పూసలమ్మే అమ్మాయి. ఈ భామ పరిచయం అవసరం లేదు. మోనాలిసా తన పేరు.. పేరుకు తగ్గట్టే సమ్మోహన రూపంతో కట్టి పడేసిన ఈ పూసలమ్మాయికి దేశవ్యాప్తంగా గొప్ప ఫాలోయింగ్ ఏర్పడింది. కుర్రాళ్లు వెంటపడి విసిగించేంతగా తన అందంతో కవ్వించింది మోనాలిసా. పూసలు, దండలు అమ్మే ఈ అమ్మాయి వెంట బోయ్స్ పిచ్చెక్కి తిరిగారు. పలువురు దర్శకనిర్మాతలు మోనాలిసాకు తమ సినిమాల్లో అవకాశాలు కల్పించేందుకు ముందుకు వచ్చారు. మోనాలిసా యూట్యూబ్ ఇంటర్వ్యూలు సంచలనంగా మారాయి. ఎట్టకేలకు మోనాలిసా తన తొలి సినిమాలో నటిస్తోందని వార్తలు వచ్చాయి. తాజా వీడియోలలో మోనాలిసా రూపు రేఖలు గుర్తు పట్టలేనంతగా మారిపోవడంతో ఇప్పుడు అందరూ ఆశ్చర్యపోతున్నారు. కట్టిపడేసేంతగా మేకోవర్‌తో ఆశ్చర్యపరుస్తోంది. అంతేకాదు ఈ మేకోవర్ తర్వాత మోనాలిసా గుర్తించలేనిదిగా కనిపిస్తోంది. అయితే ఈ మార్పునకు కారణం.. మేకప్ ఆర్టిస్ట్ మొహ్సినా అన్సారీ. మోనాలిసా రూపురేఖల్ని మార్చే విధంగా తనను అద్భుతంగా డిజైన్ చేసిన ఫోటోలు వీడియోలను షేర్ చేయగా అవి అంతర్జాలంలో వైరల్ గా మారుతున్నాయి. మోనాలిసా చీరల్లో పూర్తిగా గ్లామరస్‌గా కనిపించింది. ఒక క్లిప్‌లో మోనాలిసా వధువుగా దుస్తులు ధరించి, ఆకుపచ్చ పచ్చలతో అలంకరించుకుని, భారీ ఆభరణాలతో, సాంప్రదాయ ఎరుపు పెళ్లి లెహంగాను ధరించి కనిపించింది. ఈ రూపం చూడగానే ఆమె ఈమేనా? అని ఆశ్చర్యపోయేంత సర్ ప్రైజ్ ని ఇచ్చింది. మరోసారి మోనాలిసా కొత్త రూపం వెబ్ లో హాట్ టాపిగ్గా మారింది. వైరల్ గర్ల్ మోనాలిసా మోడలింగ్ సహా సినిమాల్లో అవకాశాలు అందుకుని పెద్ద స్థాయికి ఎదిగేస్తుందని అభిమానులు ఆశిస్తున్నారు.



మీనాక్షి చౌదరి పింక్ చీర మరియు అధునాతన ఆభరణాలలో స్టన్స్

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com